సూర్య 18వ వసంతంలోకి...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 153

మంగళవారం | 25 మార్చి 2025 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం బహుళ. ఏకాదశి రా.11.48, శ్రవణం రా.12.19, వర్జ్యం తె.4.13 నుంచి 5.47 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.41 నుంచి 9.28 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.47 వరకు

## కేబినెట్ విస్తరణపై అధిష్టానం
# కీలక నిర్ణయం?

- ఢిల్లీలో సీఎం రేవంత్, ఏఐసీసీ నేతల మధ్య కీలక చర్చ
- తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు కొత్త సమీకరణాలు



2లో

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తినకు బయలు దేరారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఈ ప్రయాణంలో ఉన్నారు. ఇవాళ మధ్యాహ్నం శంషాబాద్ ఎయిర్పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరిన వీరు, సాయంత్రం 6 గంటలకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తో సమావేశం కానున్నారు. ఈ హఠాత్ పర్యటన వెనుక ప్రధాన కారణం కేబినెట్ విస్తరణ కావొచ్చని అంచనా వేయబడుతోంది. గత కొన్ని రోజులుగా కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ అధిష్టానం పలు దఫాలుగా చర్చలు జరిపింది. రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ ఆలస్యం కావడం, ఏయే నేతలకు మంత్రి పదవులు కట్టబెట్టాలి అనే అంశాలపై తీవ్ర చర్చ నడుస్తోంది.

## నాగపూర్ అల్లర్ల నిందితుడి
# ఇళ్లు కూల్చివేత

- సోషల్ మీడియాలో వదంతులు వ్యాప్తి చేయడంతో ఉద్రిక్తత
- ఫహీమ్‌ఖాన్ సహా ఆరుగురిపై దేశద్రోహం కేసు నమోదు
- కీలక నిందితుడు ఫహీమ్‌ఖాన్ అక్రమ కట్టడాలపై బుల్డోజర్ చర్య

నాగపూర్‌లో ఇటీవల చెలరేగిన హింసకు కారణమైన కీలక నిందితుడు ఫహీమ్ ఖాన్ కు చెందిన అక్రమ నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వం బుల్డోజర్ ఆపరేషన్ చేపట్టింది. సోమవారం ఉదయం అతడి రెండతస్థుల నివాసంతో పాటు మరికొన్ని అక్రమ నిర్మాణాలను నాగపూర్ మున్సిపల్శాఖ అధికారులు కూల్చివేశారు.



6లో

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5లో

- 1,078 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 307 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 4.61 శాతం లాభపడ్డ ఎన్టీపీసీ షేరు విలువ

## విద్యార్థి వీసాలకు అమెరికా కత్తెర



6లో

- 41 శాతం దరఖాస్తుల తిరస్కరణ

విదేశాల్లో పైచదువులు చదవాలన్నది చాలామంది కల. అందులోనూ అమెరికాలోఉన్నతవిద్య అభ్యసించేందుకు మరింత ఎక్కువ ఇష్టపడుతుంటారు. అలా చాలా దేశాలనుంచి ఏటా ఎంతోమంది విద్యార్థులుఅగ్రరాజ్యానికి వెళ్తుంటారు.

## శ్రవణ్‌ను అరెస్ట్ చేయొద్దు.. సుప్రీం ఆదేశం

- తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసు
- శ్రవణ్ రావుకు సుప్రీం కోర్టులో బిగ్ రిలీఫ్
- అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించిన ధర్మాసనం



2లో

## పౌరసరఫరాల సంస్కరణలు దేశానికే ఆదర్శం



2లో

- 15 నెలలో అద్భుత ప్రగతి
- అక్రమార్కులపై ఉక్కుపాదం
- రూ. 409 కోట్ల విలువైన బియ్యం స్వాధీనం
- ఐఏఎం సదస్సులో పౌరసరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. చౌహాన్

## సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందే
# బీఆర్ఎస్

- పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయింది
- కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో.. లేదంటే తీవ్ర పరిణామాలు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ జిల్లాలో పర్యటించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎన్టీవీతో మాట్లాడుతూ.. కేటీఆర్ సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు.. పార్లమెంట్ స్థానాల్లో డిపాజిట్ లు కోల్పోయారు అని మండిపడ్డారు. కేటీఆర్ కు ఎస్ఎల్బీసీ ఎక్కడుందో కూడా తెలియదు అన్నారు. ప్రభాకర్ రావును విదేశాల్లో దాచిపెట్టింది బీఆర్ఎస్ అని ఆయన ఆరోపించారు.



2లో

## ఆశా వర్కర్లు చేసిన నేరం ఏమిటి..?

- ఆశా వర్కర్ల అరెస్టులపై బీఆర్ఎస్ తీవ్ర వ్యతిరేకత
- కేసీఆర్ పాలనలో గౌరవం కాంగ్రెస్ పాలనలో అణచివేత
- హామీల అమలుకు ఇంకా ఎంతకాలం?
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పశ్నించిన హరీష్ రావు



2లో

మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విరుచుకుపడ్డారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ, తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అభయహస్తం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలని అడగడమే ఆశాలు చేసిన నేరమా? అని ప్రశ్నించారు.

## రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదు

- బస్సులలో, ట్రైన్ లలో కూడా మహిళలకు భద్రత కరువైంది
- రాష్ట్రంలో షీ టీమ్స్ ఏం చేస్తున్నాయి
- మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి

మేడ్చల్ లో ఎంఎంటీఎస్ ట్రైన్‌లో మహిళపై అత్యాచారయత్న ఘటనపై మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదన్నారు. మహిళ కోచ్ లోకి నిందితుడు ప్రవేశించి అత్యాచారం యత్నం చేశాడు..



2లో

## ఎస్ఎల్బీసీ సహాయక చర్యలపై
# సీఎం కీలక ఆదేశాలు



2లో

- సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగించాలి
- సీనియర్ ఐఏఎస్ అధికారి నియామకం చేపట్టాలి
- కేంద్ర అనుమతులపై దృష్టి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎల్బీసీ సహాయక చర్యలను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సహాయక చర్యలను వేగంగా అమలు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రత్యేకించి, సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణ కోసం సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని సీఎస్ను (చీఫ్ సెక్రటరీ) ఆదేశించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## బంగ్లాదేశ్‌లో ఏం జరుగుతుంది



6లో

- ఢాకాలో భారీగా ఆర్మీ..
- కీలక ఆదేశాలు జారీ చేసిన బంగ్లా ఆర్మీ చీఫ్..
- మహ్మద్ యూనస్పై తిరుగుబాటు..?

బంగ్లాదేశ్లో పరిస్థితులు వేగంగా మారుతున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల కాలంలో తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్, బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ వకార్ ఉజ్ జమాన్ మధ్య తీవ్ర విభేదాలు తలెత్తినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకై
# బీసీ ఐక్య కూటమి ఆవిర్భావం

- కన్వీనర్‌గా దాసు సురేశ్
- అవసరమైతే ఢిల్లీ గల్లీల్లో కూడా పోరాటాలకు దిగుతాం
- బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు
- హాజరైన రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్
- సీనియర్ కాంగ్రెస్ నేత విహెచ్, రాష్ట్ర బీజేపీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు నేత ఆనంద్ గౌడ్
- ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, మధుసూదనాచారి

విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ ఐక్య కూటమి ఆవిర్భవించింది. బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ను ఐక్య కూటమి కన్వీనర్ గా ఎన్నుకున్నారు. త్వరలో పౌర సమాజంలో కీలకమైన వ్యక్తులతో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసి ఐక్య కార్యాచరణతో ముందుకు వెళ్లాలని కూటమి నిర్ణయించింది.



3లో

## మరో 3 రోజులు తెలుగు
# రాష్ట్రాల్లో వర్షాలు

- క్యుములోనింబస్ మేఘాల కారణంగా పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ
- ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్న అధికారులు
- విదర్భ నుంచి తమిళనాడు వరకు ఉపరితల ఆవర్తనం

గత కొద్దిరోజుల నుంచి వాతావావరణంలో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వారం రోజుల ముందు వరకు ఎండలు దంచికొట్టాయి. 40 డిగ్రీలకుపైనే ఎండలు పెట్టాయి. కానీ, ఇప్పుడు మాత్రం ఎండలు బాగా తగ్గాయి.



2లో



# మరో 3రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

తెలంగాణ బ్యూరో౹ప్రతినిధిః గత కొద్దిరోజుల నుంచి వాతావరణంలో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వారం రోజుల ముందు వరకు ఎండలు దంచికొట్టాయి. 40 డిగ్రీలకుపైనే ఎండలు పెట్టాయి. కానీ, ఇప్పుడు మాత్రం ఎండలు బాగా తగ్గాయి. అప్పుడప్పుడు వర్షాలు కూడా పడుతున్నాయి. అకాల వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు. పంటనష్టం సంభవిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే మూడు రోజులు తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. అంతేకాదు.. తెలంగాణ వ్యాప్తంగా ఈ రోజు వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది. అసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, వరంగల్, జనగామ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్తో పాటు మిగిలిన జిల్లాలకు కూడా ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాలు తగ్గిన తర్వాత మళ్లీ ఎండలు దంచికొడతాయని, 2-3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని అంది. ఉత్తర కోస్తా , యానాంలలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని తెలిపింది. రేపు, ఎల్లుండి పొడి వాతావరణం ఉంటుందని వెల్లడించింది. ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. తర్వాతినుంచి ఎండలు పెరుగుతాయి. ఈదురుగాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. రేపటి నుంచి ఎండలు రెండు, మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది. కాగా, అకాల వర్షాలు, వడగండ్ల వాన కారణంగా వివిధ జిల్లాల్లో జరిగిన పంటనష్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. వడగళ్ల వాన కారణంగా కడప, అనంతపురం, సత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోని 10 మండలాల్లో.. దాదావు 40 గ్రామాల్లో పంటనష్టం జరిగిందని అధికారులు వివరించారు. తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలోని 13 గ్రామాల్లో 336 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు

## ఎస్ఎల్బీసీ సహాయక చర్యలపై
# సీఎం కీలక ఆదేశాలు

- సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగించాలి
- సీనియర్ ఐఏఎస్ అధికారి నియామకం చేపట్టాలి
- కేంద్ర అనుమతులపై దృష్టి



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎల్బీసీ సహాయక చర్యలను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సహాయక చర్యలను వేగంగా అమలు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రత్యేకించి, సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణ కోసం సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని సీఎస్ను (చీఫ్ సెక్రటరీ) ఆదేశించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించి, సహాయక చర్యలపై తాజా సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు చేపట్టిన సహాయక చర్యల పురోగతిని అధికారులు సీఎం ముందు వివరించారు. రాష్ట్రంలో సహాయ చర్యలు నిరంతరంగా కొనసాగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సీఎం స్పష్టం చేశారు. సహాయక చర్యలను సమర్థంగా సమన్వయం చేయడం, ప్రణాళికాబద్ధంగా అమలు చేయడం కోసం సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేకంగా నియమించాలని చీఫ్ సెక్రటరీ ను సీఎం రేవంత్ ఆదేశించారు. దీనివల్ల సహాయ చర్యలు మరింత సత్వరంగా జరిగేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు.

# కేబినెట్ విస్తరణపై అధిష్టానం కీలక నిర్ణయం?

- ఢిల్లీలో సీఎం రేవంత్, ఏఐసీసీ నేతల మధ్య కీలక చర్చ
- తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు కొత్త సమీకరణాలు



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తినకు బయలు దేరారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఈ ప్రయాణంలో ఉన్నారు. ఇవాళ మధ్యాహ్నం శంషాబాద్ ఎయిర్పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరిన వీరు, సాయంత్రం 6 గంటలకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తో సమావేశం కానున్నారు. ఈ హఠాత్ పర్యటన వెనుక ప్రధాన కారణం కేబినెట్ విస్తరణ కావొచ్చని అంచనా వేయబడుతోంది. గత కొన్ని రోజులుగా కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ అధిష్టానం పలు దఫాలుగా చర్చలు జరిపింది. రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ ఆలస్యం కావడం, ఏయే నేతలకు మంత్రి పదవులు కట్టబెట్టాలి అనే అంశాలపై తీవ్ర చర్చ నడుస్తోంది. ఇదే నేపథ్యంలో అధిష్టానం కీలక నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావొస్తున్నప్పటికీ, పూర్తిస్థాయి కేబినెట్ ఏర్పడకపోవడం అధికార వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే పలువురు నేతలు మంత్రి పదవుల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పలు కీలక గిరిజన, దళిత, వెనుకబడిన వర్గాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. రేవంత్ రెడ్డి అధిష్టానం ముందుకు రాష్ట్ర రాజకీయ పరిణామాలను, భవిష్యత్తు కార్యాచరణను వివరించనున్నారు. ఈ భేటీ అనంతరం, రేపట్లోనే మంత్రివర్గ విస్తరణపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. దీంతో తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

# మంత్రి పొన్నం విజ్ఞప్తి కి స్పందించిన కేంద్ర మంత్రులు




తెలంగాణ బ్యూరో౹ప్రతినిధిః తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి మేరకు తిరుపతి కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలు ని ప్రతి రోజు నడిపే ప్రతిపాదన ను పరిశించాల్సిందిగా సంబంధిత డైరెక్టరేట్ ను ఆదేశించిన రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్. తెలంగాణ లో 7 కొత్త నవోదయ విద్యాలయాలు ప్రారంభించే ప్రతిపాదనలు ఉన్న విషయాన్ని పేర్కొంటూ, మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞాపన మేరకు హన్మకొండ జిల్లా వంగర లో నవోదయ విద్యాలయం ప్రారంభించే ప్రతిపాదనను పరిశీలిస్తామని కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌధురి తెలిపారు.

## సాగునీటి ప్రాజెక్టులను
# నిర్లక్ష్యం చేసిందే బీఆర్ఎస్

- పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయింది
- కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో.. లేదంటే తీవ్ర పరిణామాలు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధి: నల్లగొండ జిల్లాలో పర్యటించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎన్టీవీతో మాట్లాడుతూ.. కేటీఆర్ సిగ్గులేకుండా మాట్లాడుతున్నాడు.. పార్లమెంట్ స్థానాల్లో డిపాజిట్ లు కోల్పోయారు అని మండిపడ్డారు. కేటీఆర్ కు ఎస్ఎల్బీసీ ఎక్కడుందో కూడా తెలియదు అన్నారు. ప్రభాకర్ రావును విదేశాల్లో దాచిపెట్టింది బీఆర్ఎస్ అని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఫోన్ ట్యాపింగ్ చేయరు.. అమెరికాకు పారిపోవాల్సిన అవసరం కాంగ్రెస్ నేతలకు రాదని చెప్పుకొచ్చారు. ఇక, బీఆర్ఎస్ నేతలు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు అని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో.. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోమన్నారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందే బీఆర్ఎస్ పార్టీ అని పేర్కొన్నారు ఎస్ఎల్బీసీ లో ప్రమాదం బాధాకరం..10 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ తమ ఉనికి కోల్పోతుందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లు పూర్తైన రెండు, మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు పడతాయి.. రైతులను ఇబ్బంది పెట్టే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం.. బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే సాగునీటి కష్టాలు తప్పేవి అని మంత్రి వెంకట్ రెడ్డి అన్నారు.

# శ్రవణ్ను అరెస్ట్ చేయొద్దు.. సుప్రీం ఆదేశం

- తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసు
- శ్రవణ్ రావుకు సుప్రీం కోర్టులో బిగ్ రిలీఫ్
- అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించిన ధర్మాసనం

తెలంగాణ బ్యూరో౹ప్రతినిధి: ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్ రావుకు ఊరట లభించింది. విదేశాల నుంచి భారత్ వచ్చేందుకు ఆయనను అరెస్ట్ చేయకుండా సుప్రీం కోర్టు మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సుప్రీం నుంచి ఊరట లభించడంతో ఈవారం చివర్లో శ్రవణ్ రావు హైదరాబాద్ రానున్నారు. పోలీసుల విచారణకు హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. ఈరోజు ఏమైనా అరెస్ట్ చేస్తారా అని ధర్మాసనం ప్రశ్నించగా.. లేదంటూ తెలంగాణ ప్రభుత్వం తరువు న్యాయవాది సమాధానం ఇచ్చారు. 48 గంటల్లో శ్రవణ్ రావు ఇండియాకు వస్తారని సీనియర్ న్యాయవాది దామ శేషాద్రి నాయుడు కోర్టుకు తెలిపారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్పై సోమవారం సుప్రీంలో విచారణకు వచ్చింది. శ్రవణ్ రావు దాఖలు చేసిన పిటిషన్పై ఈరోజు విచారణ జరిగింది. ఈ క్రమంలో శ్రవణ్కు సుప్రీంలో స్వల్ప ఊరట లభించింది. శ్రవణ్పై కఠిన చర్యలు తీసుకోవద్దంటూ సుప్రీం ఆదేశాలు ఇచ్చింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని శ్రవణ్కు సుప్రీం ఆదేశించారు. కచ్చితంగా విచారణకు హాజరుకావాల్సిందే అని స్పష్టం చేసింది. విచారణ నిమిత్తం అమెరికా నుంచి భారత్కు వచ్చేందుకు శ్రవణ్ను అరెస్ట్ చేయకుండా సుప్రీం మధ్యంతర రక్షణ కల్పించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్యూరోకాట్లో హైకోర్టు న్యాయమూర్తుల అక్రమ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో శ్రవణ్ రావు నిందితుడిగా ఉన్నారు. తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ వేయగా.. అందుకు ధర్మాసనం నిరాకరించింది. ఈ క్రమంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీం కోర్టును శ్రవణ్ రావు ఆశ్రయించారు. దీంతో జస్టిస్ బి.వి నాగరత్నతో కూడిన ధర్మాసనం ముందు పిటిషన్ విచారణకు వచ్చింది. శ్రవణ్ రావు తరవున సీనియర్ న్యాయవాది దామ శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. శ్రవణ్ను అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పించాలని న్యాయస్థానాన్ని కోరారు. ఇక



48 గంటల్లోనూ శ్రవణ్ అమెరికా నుంచి భారత్కు చేరుకుంటారనే విషయాన్ని కూడా కోర్టుకు తెలియజేశారు సీనియర్ న్యాయవాది. అలాగే పోలీసులు ఏమైనా చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారాని కోర్టు ప్రశ్నించగా.. అలాంటి ఏమీ లేదని తెలంగాణ ప్రభుత్వం తరవు న్యాయవాది తెలిపారు. ఈ క్రమంలో ఈవారంలో హైదరాబాద్కు రానున్న శ్రవణ్ రావుకు పోలీసులు నోటీసులు ఇస్తారా లేక.. విచారణకు పిలిపి అనేక విషయాలు తెలుసుకున్న తర్వాత అరెస్ట్ చేస్తారా అనేది తెలియాల్సి ఉంది

# గ్రూప్-1 పేపర్లు రీవాల్యుయేషన్ జరిపించాలి

## తెలంగాణ హైకోర్టులో అభ్యర్థుల పిటిషన్




తెలంగాణ బ్యూరో౹ప్రతినిధి: తెలంగాణలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్ష పేపర్లను రీవా ల్యుయేషన్ జరిపించాలని గ్రూప్-1 అభ్యర్థులు హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. గ్రూప్-1 మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 18 రకాల సబ్జెక్టులుంటే 12 సబ్జెక్టుల నిపుణులతోనే పేపర్లను దిద్దించారు. 3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదు. ఒకే మాధ్య మంలో నిపుణు లైన వారితో తెలుగు, ఇంగ్లీష్ మీడియం పేపర్లు మూల్యాంకనం చేయిం చారు. అలా చేయడం వల్ల మూల్యాంకనంలో నాణ్యత లోపించింది. తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగింది అని పిటిషనర్లు పేర్కొన్నారు. పిటిషనర్ల వాదనలు విన్న ధర్మాసనం.. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ)కి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని టీజీపీఎస్సీ ని ఆదేశం చింది. పిటిషన్పై తదుపరి విచారణను న్యాయస్థానం నాలుగు వారాలకు వాయిదా వేసింది.



# ఆశా వర్కర్లు చేసిన నేరం ఏమిటి..?

- ఆశా వర్కర్ల అరెస్టులపై బీఆర్ఎస్ తీవ్ర వ్యతిరేకత
- కేసీఆర్ పాలనలో గౌరవం కాంగ్రెస్ పాలనలో అణచివేత
- హామీల అమలుకు ఇంకా ఎంతకాలం?
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హరీష్ రావు

తెలంగాణ బ్యూరో౹ప్రతినిధి: మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విరుచుకుపడ్డారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ, తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అభయహస్తం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలని అడగడమే ఆశాలు చేసిన నేరమా? అని ప్రశ్నించారు. వందల సంఖ్యలో పోలీసులను మోహరించి, బలవంతంగా వాహనాల్లో ఎక్కించి పోలీస్ స్టేషన్లకు తరలించడం దుర్మార్గమన్నారు. హరీష్ రావు మాట్లాడుతూ, కేసీఆర్ ఆశా వర్కర్లకు గౌరవం పెంచారని, మూడు సార్లు వారి పారితోషికాలను పెంచారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు వేతనం రూ.1500 మాత్రమే ఉండగా, కేసీఆర్ పాలనలో అది రూ.9750కు పెరిగిందని గుర్తుచేశారు. వారి పనితీరును మెరుగుపరిచేందుకు ఉచిత మొబైల్ ఫోన్లు అందించారని, ఫోన్ బిల్లులు కూడా ప్రభుత్వం చెల్లించిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆశా వర్కర్లపై అణచివేత పాలన కొనసాగిస్తున్నదని, వారి హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపినందుకు అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవం ఇదేనా? అంటూ హరీష్ రావు ప్రశ్నించారు. 15 నెలల పాలన పూర్తయిందని, రెండు పూర్తి స్థాయి బడ్జెట్లు ప్రవేశపెట్టారని, అయినా హామీలు అమలు చేయకపోవడంపై హరీష్ రావు విమర్శలు గుప్పించారు. హామీల అమలుకు ఇంకా ఎంతకాలం పట్టనుందని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఇచ్చిన హామీ నెరవేర్చేదాకా ఆశా వర్కర్ల పోరాటానికి బిఆర్ఎస్ అండగా ఉంటుంది అని హరీష్ రావు స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదు

- బస్సులలో, ట్రైన్ లలో కూడా మహిళలకు భద్రత కరువైంది
- రాష్ట్రంలో షీ టీమ్స్ ఏం చేస్తున్నాయి
- మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధి: మేడ్చల్ లో ఎంఎంటీఎస్ ట్రైన్ లో మహిళపై అత్యాచారయత్న ఘటనపై మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదన్నారు. మహిళ కోచ్ లోకి నిందితుడు ప్రవేశించి అత్యాచారం యత్నం చేశాడు.. ఆగంతుకుడు నుంచి తప్పించుకునేందుకు బాధితురాలు ట్రైన్ లోపలి నుంచి కిందకు దూకింది అని పేర్కొంది. అమ్మాయికి గాయాలు పాలై చికిత్స కొనసాగుతుంది.. బస్సులో, ట్రైన్స్ లో కూడా మహిళలు భద్రత కరువైంది అని ఆరోపించింది. మహిళలపై అత్యాచారం కేసులు, క్రైమ్ రేట్ 22 శాతం పెరిగినట్లు పలు నివేదికలు చెవుతున్నాయని సబితా ఇంద్రారెడ్డి తెలిపింది. అయితే, మహిళల భద్రతపై రాష్ట్ర పోలీసులు చర్యలు తీసుకోవాలి అని సబితా ఇంద్రా రెడ్డి డిమాండ్ చేసింది. తక్షణమే బాధితురాలని ప్రభుత్వం ఆదుకోవాలి అన్నారు. ఇక, రాష్ట్రంలో షీ టీమ్స్ ఏమి చేస్తున్నాయి.. కమాండ్ కంట్రోల్ సెంటర్ ను రాజకీయ వేదిక చేశారు.. వెంటనే, కమాండ్ కంట్రోల్ సెంటర్ పోలీసులకు వదిలేయాలి అన్నారు. లక్ష కెమెరాలు కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షణ చేయవచ్చు.. కానీ, సెక్రటేరియట్ లో జరగాల్సిన కార్యకలాపాలు కమాండ్ కంట్రోల్ లో చేస్తున్నారు.. కంట్రోల్ ను పోలీసులకి అప్పగించి, శాంతి భద్రతలు కాపాడాలని మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించింది.

# పాత జ్ఞాపకాలు... కొత్త అనుభూతులు

## జ్ఞాపకం ఎప్పుడూ మధురమైనదే : మంత్రి కొండా సురేఖ



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధి: 2009 జూన్ 12వ తేదీన నాడు నేను వైఎస్ఆర్ కేబినెట్ లో మంత్రిగా ప్రమాణం చేసిన తర్వాత మహిళా రిజర్వేషన్లపై ప్రముఖ దినపత్రిక ఆంధ్రప్రభకి ఇచ్చిన ఇంటర్వ్యూ సోమవారం రోజు నా పాత ఫైల్స్ తీస్తుండగా దొరికింది. అన్ని రంగాల్లో మహిళల ప్రాతినిధ్యం ఉండాలని నాడే గళమెత్తిన జ్ఞాపకాలు మళ్ళీ యాదికి తెచ్చుకోవడం ఎంతో సంతోషంగా ఉన్నది. నేడు ఆడబిడ్డలకు ఆలంబనగా పాలన చేస్తున్న రేవంతన్న కేబినెట్ లో మంత్రిగా ఉండి సేవలు అందించే అవకాశం రావడం నిజంగా ఆనందకరమైన విషయం!

# మహిళల భద్రతపై ప్రభుత్వం విఫలమైంది

- దాడి ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఎంఎంటీఎస్ రైలు ఘటనపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధి: హైదరాబాద్ ఎంఎంటీఎస్ రైలులో యువతిపై జరిగిన అత్యాచారయత్న ఘటనపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత యువతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, మహిళల భద్రతపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై తీవ్ర స్పందన తెలియజేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, రైల్వే ఎస్పీ చందన దీప్తితో ఫోన్లో మాట్లాడారు. యువతిపై జరిగిన దాడి ఘటన గురించి పూర్తిగా వివరాలు తెలుసుకున్నారు. తనను రక్షించుకునేందుకు రన్నింగ్ ట్రైన్లో నుంచి దూకిన యువతి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై స్పందిస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నాయి. మహిళలకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది, అని మండిపడ్డారు. మేము ఎన్నిసార్లు మహిళల భద్రతపై ప్రభుత్వాన్ని హెచ్చరించినా, ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇది అదే నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం. ఇప్పుడు మరో యువతి దాడికి గురైంది, అని ఆందోళన వ్యక్తం చేశారు.

# పౌరసరపరాల సంస్కరణలు దేశానికే ఆదర్శం

- 15 నెలల్లో అద్భుత ప్రగతి
- అక్రమార్కులపై ఉక్కుపాదం
- రూ. 409 కోట్ల విలువైన బియ్యం స్వాధీనం
- ఐఐఎం సదస్సులో పౌరసరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. చౌహాన్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఏడాదిన్నర కాలంగా పౌరసరఫరాల శాఖలో చేపట్టిన సంస్కరణలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని పౌరసరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డి.ఎస్. చౌహాన్ అన్నారు. పౌరసరఫరాల విభాగాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి ప్రజలకు చేరువ చేశామని , ప్రజా పంపిణీ ద్వారా పేదలకు నాణ్యమైన సరుకులను సకాలంలో అందించడమే కాకుండా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు జరువుతున్నామని వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో చెల్లింపులు జరువుతున్నామని తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా మరియు సిఎంఆర్ ఎగవేసిన మిల్లర్లపై ఉక్కు పాదం మోవుతున్నామని, గత 15 నెలల్లో రూ. 409 కోట్ల విలువచేసే బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఛత్తీస్గఢ్ రాజధాని రాయవూర్లోని ఐఐఎంలో జరిగిన అంతర్జాతీయ నాయకత్వ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా చౌహాన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన 15 నెలల కాలంలో తెలంగాణ ప్రభుత్వం పౌరసరఫరాల శాఖలో చేపట్టిన సంస్కరణలు, వాటి ఫలితాలను వివరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతమేరకు వినియోగించుకొని అక్రమాలకు అడ్డుకట్ట వేశామని, వంద శాతం రూట్ ఆప్టిమైజేషన్ మైలురాయిని సాధించి తెలంగాణ భారతదేశంలో మొదటి రాష్ట్రంగా నిలిచిందని, ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వానికి సంవత్సరానికి రూ. 12 నుంచి 15 కోట్లు ఆదా అవుతుందన్నారు. పేదప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడానికి వీలుగా రేషన్ పంపిణీ కోసం ఆధునిక చౌక ధరల దుకాణాల (జన్ పోషణ్ కేంద్ర) అమలు ఈ-పాస్ టెక్నాలజీని ఉపయోగించడం జరుగుతుందన్నారు. వరి ధాన్యం సేకరణలో వాతావరణ అంచనా సాంకేతికతను దేశంలోనే తెలంగాణ తొలిసారిగా ప్రవేశపెట్టడం జరిగిందని, దీనివలన రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వ బియ్యాన్ని (సిఎంఆర్) మిల్లర్ల నుంచి గడువులోగా సేకరిస్తున్నామని , గతంలో బియ్యాన్ని ఎగవేసిన సిఎంఆర్ డిఫాల్టర్లు మరియు బియ్యం అక్రమ రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకోవడం వలన రూ. 409 కోట్ల విలువైన బియ్యం రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. పిడిఎస్ బియ్యం జప్తు కేసులు 9 రెట్లు పెరిగాయని అన్నారు. నాణ్యమైన తెలంగాణ బియ్యం ఎగుమతి కోసం ఫిలిప్పీన్స్ తో ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా బియ్యం ఎగుమతుల్లో తెలంగాణ స్థానాన్ని బలోపేతం చేయడం జరిగిందన్నారు. ప్రతినెలా తెలంగాణ ప్రభుత్వం 17వేల రేషన్ షావుల ద్వారా 89. 52 లక్షల కుటుంబాలకు 1లక్షా 81 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తుందని ఈ బియ్యం నాణ్యత సరిగా లేకపోవడం వల్ల పేదలు బియ్యం తీసుకోవడానికి ఇష్టపడేవారు కాదని ఏడాది కాలంగా బియ్యం నాణ్యతను పూర్తి స్థాయిలో మెరుగపరచడం జరిగిందని క్షేత్రస్థాయిలో సిబ్బంది రాజీ పడకుండా నాణ్యమైన బియ్యాన్ని మిల్లర్లనుంచి తీసుకునేలా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చే నెల నుంచి రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యాన్ని సరఫరా చేయబోతున్నామని ప్రకటించారు.

# ముగిసిన యాంకర్ శ్యామల విచారణ

## రెండున్నర గంటలకు పైగా విచారించిన పోలీసులు

తెలంగాణ బ్యూరో౹ప్రతినిధి: పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరైన యాంకర్ శ్యామల.. రెండున్నర గంటలకు పైగా శ్యామలను పోలీసులు విచారణ చేశారు. ఇక, విచారణ అనంతరం శ్యామల మాట్లాడుతూ.. విచారణ సమయంలో మాట్లాడటం సమంజసం కాదు అని పేర్కొన్నారు. పోలీసుల విచారణకు తాను పూర్తిస్థాయిలో సహకరిస్తున్నాను.. బెట్టింగ్ యాప్స్ ద్వారా చనిపోయిన వారిని ఎవరు భర్తీ చేయలేరు.. బెట్టింగ్ యాప్స్, బెట్టింగ్లకు పాల్పడటం తప్పు అని ఆమె తెలిపారు. యాంకర్ శ్యామలతో పాటు విచారణకు బయ్యా సన్నీ యాదవ్, అజయ్, సుధీర్ లు కూడా హాజరయ్యే అవకాశం ఉంది. అలాగే, హర్ష సాయి, ఇమ్రాన్ ఖాన్ ల ఆచూకీ ఇంకా పోలీసులకు అందుబాటులోకి రాలేదని తెలుస్తుంది. వీరి ఇరువురి కోసం గాలిస్తున్నట్టు తెలిపారు. దీంతో పాటు మియావూర్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో హీరో విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మీతో పాటు పలువురు నటీమణులు సైతం ఉన్నారు. కాగా, ఇప్పటికే ఆదివారం నాడు టేస్టీ తేజ, విష్ణుప్రియ, రీతూ చౌదరిని పంజాగుట్ట పోలీసులు విచారణ చేశారు.

# రాష్ట్రంలో శాంతి భద్రతలు దారుణం



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధి: నిన్న ఎంఎంటీఎస్ రైలులో ఓ యువతిపై అత్యాచారయత్నం జరిగిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. అత్యాచాయత్నం నుంచి తనను తాను రక్షించుకునేందుకు ఓ యువతి ఎంఎంటీఎస్ రైలు నుంచి కిందకు దూకాల్సి వచ్చిందన్నారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ఘటనపై త్వరగా విచారణను పూర్తి చేయాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణమ్కు కేటీఆర్ అభ్యర్థించారు. తెలంగాణ పోలీసులు, మహిళా శిశు సంక్షేమ మంత్రిత్వ శాఖ కూడా బాధితురాలికి అన్ని విధాలా అండగా ఉండాలన్నారు. ఈ ఘటన రైల్వే పోలీసుల పరిధిలో ఉన్నప్పటికీ.. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి ఒక మేల్కొలుపు లాంటిది అని చెప్పారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు దారుణంగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

# రైతులను ఆదుకోవాలి

## టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్



తెలంగాణ బ్యూరో౹ప్రతినిధిః తెలంగాణలోని పలు జిల్లాల్లో గత రెండు రోజులుగా పెద్ద యెత్తున్న అకాల వర్షాలు వడగండ్ల వాన రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని వెంటనే ఆదుకోవాలని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి జె దశరథ్ డిమాండ్ చేశారు. సోమవారం టీడీపీ నేత ఎస్ .కృఎష్ణ కుమార్ ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల తో కలిసి ఆయన మాట్లాడారు. తీవ్ర వడగళ్ల వర్షాలతో వందల ఎకరాల్లో కోతకు వచ్చిన పంటలు నష్టపోయాయని తెలిపారు. ముఖ్యంగా వరీ, పత్తి పసువు, గోధుమ, సజ్జలు, జొన్న, మొక్కజొన్న, మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం రైతులను జాగృతం చేయడం లో విఫలం చెందిందన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి గాని ఆ శాఖకు చెందిన అధికారులు నేటికీ ఒక అంచనా అధికారిని కూడా పంపకుండా కాలయాపన చేయడం ద్వారా రైతులకు నష్టం జరిగిందన్నారు. అలాగే గతంలో ఇదే రీతిలో గత ప్రభుత్వం రైతులకు రైతు భరోసాతో గత ప్రభుత్వం ఎకరాకు రూ8. వేలు ఇస్తే..కాంగ్రెస్ అధికారంలోకి వస్తే..రూ. 15.వేలు ఇస్తా అని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చిపోయారని ఈసంద ర్భంగా దశరథ్ పేర్కొన్నారు. ప్రభుత్వం 6.గ్యారంటీ లను ప్రకటించిన విధంగా వాటిని అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని దశరథ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో తెలుగు యువత అధికార ప్రతినిధి కె.కిరణ్ . ఎల్ల బాను ప్రకాశ్చా, చారి. తోపాటు కార్య కర్తలు పాల్గొన్నారు.



## బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కి మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మూసి పునరాభివృద్ధికి మీరు నిధులు కేటాయిస్తారా లేదా ..? మీరు మేనిఫెస్టో లో పెట్టిన విధంగా నిధులు ఎందుకు కేటాయించడం లేదు. ముఖ్యమంత్రి ఈసా మూసి ఎక్కడైతే ప్రారంభమైందో అక్కడ బావు ఘాట్ దగ్గర గాంధీ స్మృతి వనం కట్టి దేశంలోనే బావు ఘాట్ అభివృద్ధి చేసుకోవాలని సిఎం ఆలోచన అని మంత్రి పొన్నం ప్రభాకర్ బదులిచ్చారు. అలా చేయడం వల్ల అక్కడ అభివృద్ధి చేసుకోవచ్చు..
ఒక నగరంలో రెండు ప్రాంతాలను కలువుతూ నదులు పోయే ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతుంది. అంతర్జాతీయ స్థాయిలో బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది.
ఏదో దుర్బుద్ధి ఉందని ప్రభుత్వం ను బదనం చేస్తున్నారు. మీ మేనిఫెస్టో లో మూసి ప్రక్షాళన ఉంది దానికి నిధులు ఎందుకు కేటాయించలేదు. మూసి కి సంబంధించి నిధులు ఇస్తారా లేదా...? హైదరాబాద్ నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి చెప్పాలన్నారు.
మీరు మేనిఫెస్టో లో పెట్టిన మూసికి నిధులు ఇస్తారా లేదా..? మూసి అభివృద్ధి తెలంగాణ లో అంతర్భాగం కాదా ?
అనేక రాష్ట్రాల్లో కాలువల అభివృద్ధికి నిధులు ఇస్తున్నారన్నారు.గాంధీ ని వ్యతిరేకించే మీరు గాంధీ గారి స్మృతి వనం కి నిధులు ఇస్తారా లేదా...? తెలంగాణ ప్రజలకు చెప్పాలి.హైదరాబాద్ కి సంబంధించి అంశాల్లో మీరు మేనిఫెస్టో లో పెట్టారు.గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను ముందుకు తీసుకుపోతున్నమ్ అని అన్నారు. మూసి నిర్వాసితులను బలవంతంగా ఎక్కడ తొలగించడం లేదు వాటిని పునరావాసం కల్పిస్తూ అన్ని రకాల సహకారం ఇస్తున్నాం. హైదారాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తామని మేనిఫెస్టో లో చెప్పారు మరి నిధులు ఎందుకు కేటాయించడం లేదు, ఏం లేకుండానే ప్రభుత్వం మీద బట్ట కాల్చి మీద వేస్తున్నారు.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా
# ప్రోత్సహించండి...

● యూఎస్ - ఇండియానా ● రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను కోరిన మంత్రి శ్రీధర్ బాబు ● దావోస్ పర్యటనలో 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడి ● గూగుల్ మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజాలు హైదరాబాదులో వ్యాపారం చేస్తున్నాయి ● మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి; తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలను వివరించి ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా యూఎస్ – ఇండియానాకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. సోమవారం అసెంబ్లీ కమిటీ హాల్లో ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్ డియెగో మోరాలెస్ నేతృత్వంలో ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు... తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం తరపున తీసుకుంటున్న చర్యలు, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సహకాలను వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేర్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందన్నారు. ఈ లక్ష్య సాధనలో పారిశ్రామిక రంగం కీలక పాత్ర పోషించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది దావోస్ పర్యటనలో తెలంగాణలో రూ.1.78 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన పారిశ్రామికవేత్తలతో చేసుకున్న ఒప్పందాల గురించి తెలిపారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు హబ్ గా మారుతున్న తెలంగాణ వైపు యావత్తు ప్రపంచం చూస్తుందన్నారు. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే సంస్థలు, వ్యక్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అనేక ప్రపంచ ఐటీ దిగ్గజ సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నాయన్నారు. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య నెలకొన్న అంతరాన్ని తగ్గించి నాణ్యమైన మానవ వనరులను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ప్రారంభించామన్నారు. నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో ప్రస్తుత మార్కెట్ అవసరాలకు కోర్సులను అందిస్తున్నామన్నారు. ఐటీ రంగంలోనే కాకుండా బయోటెక్, ఫార్మా తదితర రంగాల్లోనూ తెలంగాణ గ్లోబల్ మార్కెట్ లో అత్యుత్తమ స్థానం లో ఉందన్నారు. ఎలీ లిల్లీ హైదరాబాద్లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ను ప్రారంభించిందన్నారు. మెడికల్ డివైజెస్, ఔషధ పరిశ్రమ, జీవ విజ్ఞానం, వ్యవసాయం, తయారీ తదితర రంగాల్లో ఇండియానా రాష్ట్రంతో కలిసి పని చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తమ రాష్ట్రంలో పర్యటించాలని మంత్రి శ్రీధర్ బాబును డియెగో మోరాలెస్ ఆహ్వానించారు. కార్యక్రమంలో ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్ డియెగో మోరాలెస్ సతీమణి సిడోనియా నికోల్, సోజోస్ క్యాపిటల్ సీఈఓ ఫాబియో పెరేజ్ పెరేయ్రా, ఇండియానా– ఇండియా బిజినెస్ కౌన్సిల్ అధ్యక్షుడు రాజు చింతల, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, టీజీఐఐసీ సీఈఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్టానికి సమగ్రమైన పారిశ్రామిక విధానాన్ని రూపొందించాలి

### అసెంబ్లీలో పద్దులపై చర్చలో సిపిఐ శాసనసభా పక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్టానికి సమగ్రమైన పారిశ్రామిక విధానాన్ని రూపొందించాలని సిపిఐ శాసనసభా పక్ష నాయకులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభలో సోమవారం పరిశ్రమలు, వాణిజ్యం, పురపాలన, పట్టణాభివృద్ధి, సాంఘిక, గిరిజన, బిసి, మైనార్టీల సంక్షేమం, సమాచార సాంకేతిక, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం పద్దులపై జరిగిన చర్చలో కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు దృష్టి అంతా హైదరాబాద్ కేంద్రకరిస్తున్నారని, ఈ నేపథ్యంలో ఇతర జిల్లాల్లో స్థానికంగా ఉన్న విస్తారమైన వనరులు, ఖనిజాలు, పంటలు ఆధార పరిశమలు ఏర్పాటు చేయడంలేదన్నారు. వివిధ జిల్లాల్లో ఉన్న వనరులను ప్రభుత్వంఅధ్యయనం చేసి పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగూడెం జిల్లాలో పాత బొగ్గు గనుల్లో నిల్వలు తగ్గిపోతున్న క్రమంలో కొత్తవాటిపై దృష్టి సారించాలన్నారు. అక్కడ ఎన్ పరిధిలో 500 ఎకరాల్లో స్పాంజ్ ఐరన్ ఉన్నప్పటికీ నిర్లక్షానికి గురువుతుందని చెప్పారు. బయ్యారంలో విస్తృతంగా ఐరన్ ఓర్ ఉందని, అక్కడ ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని ఉమ్మడి రాష్ట్రంలోనే పెద్దఎత్తున చర్చ జరగడం, ఏర్పాటుకు కేంద్రం సైతం సుముఖత వ్యక్తం చేయడం, రాష్ట్ర విభజన సమయంలో ఈ అంశాన్ని సైతం పొందపర్చినప్పటికీ ఇప్పటివరకు ఏలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇక్కడ ఉక్కు పరిశ్రమ స్థాపించాడమా, లేకపోతే ఎన్ కేటాయిస్తారా ఏదో ఒక్క నిర్ణయం తీసుకోవాలని, లేనట్లయితే కోట్లాది రూపాయాల విలువైన ఖనిజాలు వనరులు వృధాగా ఉండిపోతాయన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో ఎర్త్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు.ఐటి రంగంలో శ్రమ దోపిడి శ్రమ దోపిడి ఎక్కడో లేదని, సాప్ట్ రంగంలో మన కళ్ల ముందే అది జరుగుతుందని కూనంనేని సాంబశివరావు అన్నారు. ఐటి రంగంలో పనిచేస్తున్న పిల్లలు తల్లిదండ్రులు, కుటుంబాలతో సంబంధాలు లేకుండా తమ యవ్వనంతో పాటు వారి మేధస్సును ఉపయోగించి తమ శక్తిసామర్థాలను ధారపోస్తూ 50 ఏళ్లకే వృద్దులుగా మారుతున్నారన్నారు. నైట్, డే డ్యూటీలు కూడా తెలియని మాయా లోకం ఇదని, ఇక్కడ పూర్తిగా మేధో దోపిడీ జరుగుతోందని, దీనిని కట్టడి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అసలు ఈ రంగంలో ఎంతమంది ఉద్యోగులు ఉన్నారు? వారు రోజుకు ఎన్ని గంటలు పనిచేస్తున్నారు? వారికి కార్మిక చట్టాలు అమలు అవుతున్నాయా, రిటైర్ ఉందా, ఎంటే వయో పరిమితి ఎంత? రిటైర్ తర్వాత ప్రయోజనాలు ఉంటాయా? వారికి చట్టబద్ధంగా ఏమైనా సౌకర్యాలు ఉన్నాయా లేవా అనే తదితర అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని, వీటన్నింటికి ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు చెప్పాలని సాంబశివరావు కోరారు. గీత కార్మికులకు సంబంధించి ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గౌడ్ వృత్తిదారులకు చెట్టుపై హక్కులు లేకపోగా, వారికి ఏలాంటి ప్రయోజనాలు లేవని, ప్రమాదాలు జరిగినా నష్ట పరిహారం అందడంలేదని, వారికి సంక్షేమ చర్యలను కల్పించాలని కోరారు. మురికివాడల అభివృద్ధికి స్పష్టమైన విధానం ఉండాలి. హైదరాబాద్ సహా రాష్ట్ర వ్యాప్తంగా మురికివాడల అభివృద్ధికి ప్రభుత్వం స్పష్టమైన విధానం తీసుకువచ్చి, ఇందు కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కూనంనేని సాంబశివరావు సూచించారు. గ్రామీణ, పట్టణాభివృద్ధికి సంబంధించి ఎల్ బిఆర్ ప్రభుత్వం సీరియస్ తీసుకోవాలని లేకపోతే ప్రజలకు ఇబ్బందులు కలగడంతో పాటు ప్రభుత్వం ఆదాయం కోల్పోతుందన్నారు. మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులకు నెలకు రూ.12 వేలు మాత్రమే ఇస్తున్నారని, వారు చనిపోతే అంత్యక్రియలకు గతంలో కొంత డబ్బులు ఇచ్చేవారని, కాంట్రాక్టు కార్మికుల పేరుతో ఇప్పుడు అవి కూడా ఇవ్వడంలేదని చెప్పారు. పట్టణ ప్రాంత పేదలకు ఉపాధి కల్పించి వారిని అదుకునేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకై
# బీసీ ఐక్య కూటమి ఆవిర్భావం

● కన్వీనర్‌గా దాసు సురేశ్ ● అవసరమైతే ఢిల్లీ గల్లీల్లో కూడా పోరాటాలకు దిగుతాం ● ముక్తకంఠంతో నినదించిన బీసీ సమాజం ● బీసీ కులాల రౌండ్ టేబుల్ సమావేశం ● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు ● హాజరైన రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్ ● సీనియర్ కాంగ్రెస్ నేత విహెచ్, రాష్ట్ర బీజేపీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు నేత ఆనంద్ గౌడ్ ● ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, మధుసూదనాచారి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ ఐక్య కూటమి ఆవిర్భవించింది. బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ను ఐక్య కూటమి కన్వీనర్ గా ఎన్నుకున్నారు. త్వరలో పౌర సమాజంలో కీలకమైన వ్యక్తులతో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసి ఐక్య కార్యాచరణతో ముందుకు వెళ్లాలని కూటమి నిర్ణయించింది. బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ అధ్యక్షతన హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి పౌర సమాజంలో కీలకమైన ప్రొఫెసర్లు, విద్యావంతులు, విద్యార్థులు, లాయర్లు, బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ప్రధాన పార్టీల లోని బీసీ నేతలు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అవసరమైతే ఢిల్లీ గల్లీలో పోరాటం చేస్తామని బీసీ సమాజం ముక్తకంఠంతో నినదించింది. 42 శాతం రిజర్వేషన్ల సాధన ఐక్య కూటమి కన్వీనర్ దాసు సురేష్ మాట్లాడుతూ బీసీ సమాజం ఒకే వేదికపైకి రావాలసిన అవసరముందన్నారు. రిజర్వేషన్లను సంపూర్ణంగా అమలు చేయడానికి న్యాయ కోవిదులు, రాజకీయ నాయకులతో నిరంతర విస్తృత సమావేశాలు నిర్వహిస్తామన్నారు. రిజర్వేషన్లు అమలయ్యే వరకు రాష్ట్రంలో, కేంద్రంలో పోరాటాలను తీవ్రతరం చేస్తామని చెప్పారు. క్షేత్రస్థాయిలో బీసీల సాధికారత కోసం శ్రమిస్తున్న విద్యార్థి నాయకుల, మహిళా నాయకురాళ్ల, సామాజిక కార్యకర్తల, మేధావుల, న్యాయవాదుల, జర్నలిస్టుల శక్తిని ఏకీకరణ చేసి బలమైన ఉద్యమాన్ని నిర్మింస్తామన్నారు. బీసీలలో అంతర్గత సమన్వయాన్ని పెంచడంతో పాటు దళితులు, మైనారిటీలు, గిరిజనుల సహకారాన్ని సైతం కూడగట్టి బీసీల 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ముందుకు కొనసాగుతామని చెప్పారు. రాజకీయ పార్టీలకు బీసీ ఓట్లపై అనివార్యతను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రధాని మోడీకి బీసీలపై ప్రేమ ఉంటే దేశంలో కులగనణ నిర్వహించి బీసీల లెక్కలు తేల్చాలని దాసు సురేష్ డిమాండ్ చేశారు. సంపదను సృష్టించడంలో ముందున్న బీసీలకు సంపదలో సమాన వాటాను కల్పించాలన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు బిల్లు రాష్ట్ర అసెంబ్లీలో పాస్ అయి చట్టబద్ధత దిశగా తొలి అడుగు పడిందని, కామారెడ్డి డిక్లరేషన్ ను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. ఇక బీసీ రిజర్వేషన్ల పెంపు అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధి నుంచి కేంద్ర కోర్టులోకి వెళ్ళిందని, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చడానికి కేంద్రం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. బీసీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎంపీలు విహెచ్ హనుమంతరావు, రాపోలు ఆనంద భాస్కర్, ఎమ్మెల్సీ లు మధుసూదనా చారి, అద్దంకి దయాకర్, బిజెపి బీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, మాజీ ఐఏఎస్ చిరంజీవులు, బహుజన ముక్తి పార్టీ జాతీయ దాసు రామ్ నాయక్, ప్రముఖ జర్నలిస్టు తెలంగాణ విఠల్, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు విశారదన్ మహరాజ్ తదితరులు హాజరయ్యారు.

## మైనార్టీల సంక్షేమ నిధులు తక్షణమే ఆపాలి

### బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.వి సుభాష్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి మైనార్టీ సంక్షేమ నిధుల దుర్వినియోగాన్ని తక్షణమే ఆపాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జ్ ఎన్ సుభాష్ ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్వీ సుభాష్ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ నిధులను దుర్వినియోగం చేస్తోందని పౌర సమాజం వ్యక్తం చేసిన ఆందోళనకు బిజెపి మద్దతు తెలిపింది. రంజాన్ పండుగను పురస్కరించుకొని ఇఫ్తార్ విందుల నిర్వహణ కోసం ఈ నిధులను వినియోగించడం బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ ఎన్వీ సుభాష్ కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పౌర సమాజం అభిప్రాయాలను గౌరవించాలని, సంక్షేమ నిధులను లక్ష్యబద్ధంగా ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని వ్యతిరేకిస్తున్న వారిలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, సామాజిక కార్యకర్త డాక్టర్ లుబ్నా సర్వత్, కాంగ్రెస్ పార్టీ సభ్యుడు సలీం అల్విందీ, మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ జనరల్ సెక్రటరీ సయ్యద్ రఫీ వంటి వివిధ రంగాల ప్రముఖులు ఉన్నారు. భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ సంక్షేమ నిధుల సరైన వినియోగానికి అనుకూలమని, అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్న వేళ రూ.70 కోట్ల నిధులను ఇఫ్తార్ కోసం ఖర్చు చేయడం అన్యాయమని సుభాష్ పేర్కొన్నారు. తెలంగాణ ఆర్థికంగా బలంగా ఉంటే అభివృద్ధికి అనేక ప్రాజెక్టులు చేపట్టొచ్చు. కానీ, ముఖ్యమంత్రి స్వయంగా ఆర్థిక సంక్షోభాన్ని అంగీకరించిన సమయంలో ఈ విధమైన ఖర్చులు సమంజసం కావు అని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మైనారిటీ కాంగ్రెస్ చైర్మన్ హర్షద్ షేక్ చేసిన వ్యాఖ్యలను బిజెపి తప్పుబట్టింది. గత 10 ఏళ్లుగా ఇలాంటి ఖర్చు జరుగుతోందని సమర్థించడం సరికాదని సుభాష్ పేర్కొన్నారు. ఇంతకాలంగా ఒక తప్పు జరిగిందని అర్థం, అది ఎప్పటికీ కొనసాగాలి అనే కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమ నిధులు పారదర్శకంగా, లక్ష్యబద్ధంగా వినియోగించాల్సిన అవసరాన్ని మరొక్కసారి నొక్కిచెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక వ్యవహారాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించి, అసలైన సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్వీ సుభాష్ డిమాండ్ చేశారు.

## ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్ భద్రత అవార్డులను అందజేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ : అరుణ్ కుమార్ జైన్



హైదరాబాద్ : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మార్చి24, 2025 న సికింద్రాబాద్లోని రైలు నిలయంలో జరిగిన భద్రతా సమీక్ష సమావేశంలో ఫిబ్రవరి, 2025 నెలకు గాను 14 మంది ఉద్యోగులకు ఎంప్లాయ్ ఆఫ్ ది మంత్ భద్రతా అవార్డులను అందజేశారు. సిబ్బంది అసురక్షిత పరిస్థితులను నివారిస్తూ తమ విధి నిర్వహణలో అసాధారణ చురుకుదనం, అంకితభావాన్ని ప్రదర్శించినందుకుగాను ఎంప్లాయి ఆఫ్ ది మంత్ అవార్డులు ఇవ్వబడతాయి. ఈ సమీక్షా సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ నీరజ్ అగ్రవాల్ తోపాటు దక్షిణ మధ్య రైల్వేకు చెందిన వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులు, ఆరు డివిజన్లు అనగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు నాందేడ్ కు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్లు (డీఆర్ఎంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.



శ్రీ అరుణ్ కుమార్ జైన్ జోన్ పరిధిలోని వివిధ డివిజన్ లకు చెందిన 14 మంది ఉద్యోగులకు విధి నిర్వహణలో అప్రమత్తతను ప్రదర్శించినందుకు, అసురక్షిత పరిస్థితులను నివారించి సకాలంలో చర్యలు చేపట్టినందుకు: సికింద్రాబాద్ డివిజన్ 03, హైదరాబాద్ డివిజన్-02 విజయవాడ డివిజన్-03 , గుంతకల్లు డివిజన్- 04 , నాందేడ్ డివిజన్-02 ఎంప్లాయ్ ఆఫ్ ద మంత్ భద్రతా అవార్డులను అందజేశారు. ఈ అవార్డు గ్రహీతలలో లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్, స్టేషన్ సూపరింటెండెంట్, పాయింట్స్ మ్యాన్, ట్రాక్ మెయింటెయినర్లు, టెక్నీషియన్లు, గేట్ మ్యాన్ వంటి వివిధ వర్గాలకు చెందినవారు ఉన్నారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ అవార్డు గ్రహీతలను అభినందించారు. వారి విధులను అత్యంత అంకితభావంతో నిర్వర్తించడంలో వారి నిబద్ధతను అభినందించారు.తరువాత, జనరల్ మేనేజర్ రైలు కార్యకలాపాల భద్రతపై వివరణాత్మక సమీక్ష నిర్వహించారు. సిగ్నల్ టెలికమ్యూనికేషన్స్, ఇంజనీరింగ్, మెకానికల్ వంటి వివిధ విభాగాలకు సంబంధించి జోన్లో కొనసాగుతున్న వివిధ భద్రతా డ్రైవ్ల పురోగతిని ఆయన పరిశీలించారు. రైలు కార్యకలాపాలలో మెరుగైన భద్రత కోసం క్షేత్ర స్థాయి సిబ్బందికి కౌన్సెలింగ్ సెషన్లను కొనసాగించాలని ఆయన అధికారులను ఆదేశించారు.
ఏ.ఏం.టి.ఎస్ , సబ్-అర్బన్ రైళ్లలో ప్రయాణీకుల భద్రతపై జనరల్ మేనేజర్ వివరణాత్మక చర్చ నిర్వహించారు. మహిళా ప్రయాణీకులకు మెరుగైన భద్రత కల్పించడానికి ప్రభుత్వ రైల్వే పోలీసులతో సమన్వయం చేసుకోవాలని ఆయన ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్కు సూచించారు.రైలు పట్టాలపై పశువులు రాకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడారు. డివిజన్లు అమలు చేస్తున్న ముందు జాగ్రత్త చర్యలను ఆయన సమీక్షించారు. పశువుల పెంపకందారుల కోసం మరిన్ని భద్రతా డ్రైవ్లు, కౌన్సెలింగ్ సెషన్లను మరింత నిర్వహించాలని సూచించారు.

## హిందూ సమాజానికి కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

### బీజేపీ అధికార ప్రతినిధి రాణీ రుద్రమ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హిందూ సమాజానికి మాజీ మంత్రి కేటీఆర్ క్షమాపణ చెప్పాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాని రుద్రమ డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయిన కేటీఆర్ గారు ఆ బాధలో బీజేపీ నాయకులపై అనవసర విమర్శలు చేస్తున్నారు. ఉరుము ఉరిమి మంగళం మీద పడినట్లు బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తర్వాత భారతీయ జనతా పార్టీపై ఆరోపణలు చేస్తోంది. మాజీ మంత్రి కేటీఆర్ రాములవారి అక్షింతలపై రాజకీయ వ్యాఖ్యలు చేస్తూ, చివరకు దేవుడిని కూడా రాజకీయాల్లోకి తీసుకురావడం సిగ్గుచేటు అని అన్నారు. కరీంనగర్ సభలో కేటీఆర్ అహంకారంతో మాట్లాడారు. అయోధ్యనుంచి అక్షింతలు రాలేదని, తెలంగాణలో రేషన్ బియ్యాన్ని ఇంటింటికి పంచి బీజేపీ అధికారంలోకి వచ్చిందని తప్పుడు ఆరోపణలు చేశారు. అయోధ్యలో ఉన్నది బాలరాముడి గుడి లేదా సీతారాముల గుడి అన్న విషయం కేటీఆర్ కి తెలియదు. అక్కడి నుంచి అక్షింతలు వస్తే, వాటిని తలంబ్రాలు అంటూ హేళన చేశారు. తెలంగాణలోని రేషన్ బియ్యాన్ని అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలుగా ప్రజలకు పంచారంటూ హిందూ సమాజాన్ని కించపరిచేలా మాట్లాడారు.రంజాన్ సందర్భంగా ముస్లింలను శాంతిపరిచే ఉద్దేశంతో, హిందూ దేవుళ్లను కించపరిచేలా కేటీఆర్ గారు చేసిన వ్యాఖ్యలకు ఆయన సమాధానం చెప్పాలి. కేసీఆర్, కేటీఆర్ వంటి నాయకులతో పాటు, కాంగ్రెస్ నాయకులు కూడా హిందుత్వాన్ని హేళన చేస్తూ బీజేపీపైన విమర్శలు గుప్పిస్తున్నారు.ఎన్నికల సమయంలో ముస్లింల ఓటుబ్యాంకు కోసం హిందూ దేవుళ్లను, హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడటం దారుణం అని అన్నారు. కేటీఆర్, బియ్యం తింటే ఆహారం అవుతుంది. అదే బియ్యాన్ని పసుపు కలిపి, భగవంతుడి ఆశీర్వాదంగా స్వీకరించితే అక్షింతలవుతాయి. అయోధ్యలో రాములవారి గుడి నిర్మాణానికి కోట్లాది మంది విరాళాలు ఇచ్చి, 500 ఏళ్ల తర్వాత హిందువులు పండుగ చేసుకున్నారు. అలాంటి పవిత్రమైన సందర్భాన్ని కేటీఆర్ గారు హేళనగా మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. కేటీఆర్, ఊరూరా అక్షింతలు పంచి బీజేపీ ఎంపీ ఎన్నికల్లో 8 సీట్లు గెలుచుకుందని విమర్శించారు. అయితే, ఇటీవల ముగిసిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ 2 స్థానాలు గెలుచుకుంది. బీఆర్ఎస్ పార్టీకి అయితే పోటీ చేసేందుకు కూడా మోహం రాలేదు.తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ 2 నుంచి 8 ఎంపీ స్థానాలకు పెరిగింది. ఒక ఎమ్మెల్యే స్థానం నుంచి 8 మంది ఎమ్మెల్యేలకు, ఒక ఎమ్మెల్సీ స్థానం నుంచి 3 ఎమ్మెల్సీ స్థానాలకు బలపడింది. కానీ బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని కోల్పోయి, ఎంపీ ఎన్నికల్లో గుండుసున్నా తెచ్చుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేని స్థితికి దిగజారింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొంగల ముఠాలుగా మారాయి. కాళేశ్వరం స్కాం, లిక్కర్ స్కాం, ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా ఉన్న రాజకీయ నాయకులు కలిసి కుట్రలు చేస్తున్నారు. అయినా కేసీఆర్ ను దొంగనోట్ల నిందితుడు అని విమర్శించింది మేం కాదు.1997 మార్చి 17న సిద్దిపేట ఆర్డీవో కార్యాలయంలో జరిగిన ధర్నాలో, పీసీసీ మాజీ అధ్యక్షులు వి. హనుమంతరావు కేసీఆర్ను దొంగనోట్ల మంత్రిగా సాగనంపుదాం అంటూ ఆరోపించారు.

# ఎంఎంటీఎస్ బాధితురాలికి అండగా బీజేపీ

● యశోద ఆసుపత్రిలో బాధితురాలిని పరామర్శించిన బీజేపీ ఎమ్మెల్యేలు ● ప్రభుత్వ తీరుపై మండిపడ్డ పాయల శంకర్, పాల్వాయి హరీష్, రామారావుపటేల్ ● బాధితురాలికి భరోసా ఇవ్వడంతోపాటు నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎంఎంటీఎస్ రైలులో ప్రయాణిస్తున్న 22 ఏళ్ల యువతిపై దాడి చేసిన దుర్మార్గులను అరెస్ట్ చేయకపోవడం బాధాకరమని బీజేపీ ఎమ్మెల్యేలు పాయల శంకర్, పాల్వాయి హరీష్, రామారావు పటేల్ మండిపడ్డారు. బాధితురాలి విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును సైతం వారు ఖండించారు. ఈరోజు సాయంత్రం బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డితో కలిసి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి విచ్చేసిన ఆయా ఎమ్మెల్యేలు బాధితురాలని పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీయడంతోపాటు ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఇంత దుర్మార్గం జరిగినా నిందితులను అరెస్ట్ చేయలేదని, ఈ విషయంలో ప్రభుత్వం నుండి సరైన స్పందన కూడా లేకపోవడం శోచనీయమన్నారు. ఆడపిల్లపై అఘాయిత్యానికి ప్రయత్నించారని తెలిసిన వెంటనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని స్పందించిన తీరు అభినందనీయమన్నారు. బీజేపీ పక్షాన బాధితురాలికి అన్ని విధాలా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. బండి సంజయ్, శిల్పారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని మెరుగైన చికిత్స కోసం బాధితురాలిని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బాధితురాలిపై దాడి చేసిన ఆగంతకులను పట్టుకుని శిక్షించకపోవడం, కనీసం బాధితురాలికి తగిన వైద్య, ఆర్థిక సాయం కూడా చేయకపోవడం క్షమించలేనిదని మండిపడ్డారు. ఇకనైనా వెంటనే ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించిన తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ పక్షాన డిమాండ్ చేశారు.



# నిస్వార్థ రాజకీయ నేత జే. కృష్ణారావు

● మాజీ ఎమ్మెల్యే జయప్రకాష్ నారాయణ్ ● నిరంతర అధ్యయన వ్యక్తిత్వానికి ప్రతీక : కటారి శ్రీనివాసరావు ● ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన యోధుడు వివి రావు ● గొప్ప మానవతావాది కాంగ్రెస్ నేత పటోళ్ల నాగిరెడ్డి ● ప్రశ్నించే తత్వానికి ప్రతీక; సీనియర్ జర్నలిస్ట్ ఎం హేమ సుందర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నిస్వార్థంగా సేవలు అందించిన జే కృష్ణారావు చరిత్రలో నిలిచిపోయారని మాజీ ఎమ్మెల్యే, లోక్ సత్తా అధినేత డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ అన్నారు.లోక్ సత్తా నాయకులు జే. కృష్ణారావు సంతాప సభ కె.పి.హెచ్.బి. కాలనీలోని ఇతిహాస్ హోటల్లో జరిగింది. ఈ సందర్భంగా జే. కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేపీ మాట్లాడుతూ జే కృష్ణారావు అధ్యాపకునిగా, సామాజిక స్పృహ గల లోక్ సత్తా కార్యకర్తగా, సమాచార హక్కు చట్టంపై చేసిన పోరాటంలో కీలకంగా వ్యవహరిస్తూ కుటుంబ బాధ్యతలను విధిగా నిర్వర్తించి ఉత్తముని పేరు ప్రతిష్టలు సంపాదించారని కొనియాడారు. జే. కృష్ణారావు మార్గదర్శకుడిగా మాత్రమే కాకుండా, ఆశ యొక్క కాంతి నిజాయితీకి నిలువుటద్దం నిలిచారన్నారు. జీవితం యొక్క తాత్కాలికతను గుర్తు చేస్తూ, ప్రతి వ్యక్తికి మరణం ఖాయం. మన లక్ష్యాలను సాధించడానికి మనం జీవితం ఉండాలని,. మంచి మార్గాన్ని ఎంచుకుని, ప్రజల మనస్సుల్లో స్థిరమైన స్థానం పొందాలని అన్నారు, ప్రతి ఒక్కరి వద్ద పోరాట స్పూర్తితో పాటు నిజాయితీ రాజకీయాలు ఈ దేశానికి ఆరోగ్యకరమన్నారు. కృష్ణారావు ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు.ప్రముఖ రాజకీయ విశ్లేషకులు కటారి శ్రీనివాసరావు మాట్లాడుతూ లోక్ సత్తా పార్టీలో జే కృష్ణా రావు ఎనలేని సేవలు అందించాలని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతాన్ని కట్టుబడి పనిచేసిన జే కృష్ణారావు చరిత్రలో తనకంటూ ప్రత్యేకత ఉంటుందన్నారు. ఎన్నికల నిఘా సమితి అధ్యక్షులు వివి రావు మాట్లాడుతూ సామాజిక ఉద్యమాల్లో పనిచేసిన జే కృష్ణారావు ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. క్రమశిక్షణ గల అధ్యాపకులుగా నిజాయితీ రాజకీయాల్లో తనకంటూ ఓ ప్రత్యేకత సంతరించుకునే విధంగా కృష్ణారావు వ్యవహరించారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు పటోళ్ల నాగిరెడ్డి మాట్లాడుతూ జే కృష్ణారావు గొప్ప మానవతావాది అని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి పని చేసిన నేత అని ప్రశంసించారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తూ ముందుకు సాగాలన్నారు. ప్రశ్నించే గొంతుకగా ఉండే జే కృష్ణారావు ఎంతోమంది జర్నలిస్టులకు ఆదర్శనీయమన్నారు. మంచిని ఆస్వాదించే మంచితనం పరుల మేలుకోరే అజాత శత్రువు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జే కృష్ణారావు కుమారుడు శ్రీనివాసరావు, కుమార్తెలు, కళ్యాణి సురేందర్ రావు, మాలతి, మాజీ కార్పొరేటర్ జి వెంగళరావు, లోక్ సత్తా నాయకులు శ్రీనివాసన్, ఉపేంద్ర, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నాయకులు రమణారెడ్డి, యు వి కె రాజు, వుల్లారెడ్డి, శ్రీనివాస్, వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కృష్ణ భగవాన్, కట్టా నర్సింగరావు, సాంబయ్య, కోటేశ్వరరావు, జర్నలిస్టు సంఘం నాయకులు ఎం హేమసుందర్, ఆర్కే దయాసాగర్, నాగరాజు యాదవ్, బి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




suryaeditpage@gmail.com

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 5 లక్షల మంది ఇమ్మిగ్రెంట్స్ హెూదాను రద్దు చేయాలని ప్రకటించడం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ నిర్ణయం ముఖ్యంగా భారతదేశం, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలు, అమెరికా ఆర్థిక వ్యవస్థ, ప్రపంచ వలస విధానాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. అమెరికాలో ఉద్యోగాల కోసం, విద్య కోసం వెళ్ళిన భారతీయులు ఎక్కువగా ఉన్నారు. హెచ్ వన్ బి వీసా, గ్రీన్ కార్డు హెూల్డర్లను కలుపుకుని లక్షలాది మంది భారతీయులు అమెరికాలో పని చేస్తున్నారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయ ప్రభావాన్ని గమనిస్తే భారతీయుల పంపిణీ చేసే విదేశీ కరెన్సీ (రెమిటెన్స్ ) భారీగా తగ్గిపోతుంది. భారతీయ కుటుంబాల ఆదాయానికి ఇది పెద్ద దెబ్బ. అమెరికాలో ఉద్యోగం కోల్పోయిన వారు భారతదేశానికి తిరిగి రావాల్సి వస్తుంది. అయితే, భారత్లో వారికి తగినంత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయా? అనేది పెద్ద ప్రశ్న. అమెరికాలో పనిచేసే అధిక శాతం భారతీయులు ఐటీ రంగానికి చెందినవారే. వారికి అమెరికా కంపెనీలు ఇచ్చే అవకాశాలు తగ్గిపోతే, భారతీయ ఐటీ కంపెనీలపై కూడా దీని ప్రభావం పడుతుంది. అమెరికాలో చదువుకునే భారతీయ విద్యార్థులు విద్యానంతరం ఉద్యోగ అవకాశాల కోసం ఆశపడతారు. కానీ ఇలాంటి ఇమ్మిగ్రేషన్ నియంత్రణ వల్ల, వారు ఇతర దేశాలకు మారిపోవడం లేదా తిరిగి భారత్ రావడం తప్పనిసరిగా మారుతుంది.

## ట్రంప్ వలసల నిరోధనతో మేధో వలసలు తగ్గిపోతాయా?

బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు కూడా ఇదే పరిస్థితి ఏర్పడుదతుంది ఎందుకంటే అమెరికాలో వారి ప్రాతినిధ్యం గణనీయంగా ఉంది. ఎక్కువ మంది మెక్సికన్ వలసదారులు అమెరికాలో ఉన్నారు. వారిపై గట్టి ఆంక్షలు వస్తే, అమెరికాలో వ్యవసాయ, నిర్మాణ రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయి. అమెరికాలో పని చేసే చైనా ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు తమ పరిశోధనలను అర్థంతరంగా నిలిపేయాల్సి వస్తుంది. ఒకవేళ ట్రంప్ మార్గాన్ని ఇతర దేశాలు అనుసరిస్తే,ప్రపంచం మీద దీని ప్రభావం అనేక కోణాల్లో ఉంటుంది. అమెరికా, కెనడా, యూరోపియన్ దేశాలు భారతదేశం, చైనా, మెక్సికో వంటి దేశాల నుండి నైపుణ్యాలు పొందుతున్నాయి. వలసలు ఆగిపోతే, వారికి శాస్త్రీయ, వైద్య, సాంకేతిక రంగాల్లో నైపుణ్యం గల వారు దొరకడం కష్టమవుతుంది. చాలా దేశాలు వలసదారుల పైనే ఆధారపడి ఉంటాయి. నైపుణ్య సామర్థ్యాలు ఉన్నవారు వెళ్ళకపోతే, ఆ దేశాల పరిశ్రమలు నెమ్మదిస్తాయి. దేశాల మధ్య వాణిజ్యం, సహకారం తగ్గిపోతుంది.

కాకపోతే దీని వల్ల బ్రెయిన్ డ్రెయిన్ సమస్యకు ఒక పరిష్కారం లభిస్తుంది. అధిక విద్యావంతులైన, నైపుణ్యం ఉన్న వ్యక్తులు ఒక దేశం నుండి మరొక దేశానికి వలస వెళ్లి అక్కడ సేవలు అందించడమే బ్రెయిన్ డ్రెయిన్ (మేధో వలస). మెరికా, యూరోప్ వంటి దేశాలకు వెళ్లే తెలివైన వ్యక్తులు తమ స్వదేశంలోనే ఉండిపోతే, దేశ అభివృద్ధికి దోహదం చేస్తారు. వలస వెళ్ళే యువత స్వదేశంలోనే స్టార్టప్లను ప్రారంభించే అవకాశాలు పెరుగుతాయి. నైపుణ్యాలు కలిగిన వ్యక్తులు దేశంలోనే మిగిలి ఉంటే, పరిశోధన, అభివృద్ధి రంగాలు అభివృద్ధి చెందుతాయి. ట్రంప్ తీసుకున్న ఇమ్మిగ్రేషన్ నియంత్రణ చర్యలు ప్రపంచవ్యాప్తంగా కల్లోలానికి దారితీసే అవకాశం ఉంది. అన్ని దేశాలు ఇలాంటి విధానాలను అనుసరిస్తే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుంది, అంతర్జాతీయ సంబంధాలు దెబ్బతింటాయి. అయితే, అదే సమయంలో, బ్రెయిన్ డ్రెయిన్ తగ్గి, అభివృద్ధి చెందుతున్న దేశాల మేధస్సును అక్కడే నిలిపేందుకు ఉపయోగపడే అవకాశమూ ఉంది.

ఇక ఈ నిర్ణయం ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే తీరును గమనిస్తే, వలసదారులు ఎక్కువగా పనిచేసే దేశాల్లో వారి రాక తగ్గిపోతే, ఆ దేశాల ఆర్థిక వృద్ధి మందగిస్తుంది. ప్రపంచ మార్కెట్లు వలసదారులపై ఆధారపడి ఉంటాయి. వాళ్ల రాక తగ్గిపోతే, ఉత్పత్తి తగ్గిపోతుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో కార్మిక లోటు ఏర్పడి, ఉత్పత్తి ఖర్చులు పెరుగుతాయి. అమెరికాలో వలసదారులు ముఖ్యమైన రంగాల్లో పని చేస్తున్నారుబీ ఆరోగ్య సంరక్షణ, ఐటీ, వ్యవసాయం, నిర్మాణం ఆ రంగాల్లో కొన్ని. వలసలు తగ్గిపోతే, ఈ రంగాల్లో కార్మికుల కొరత ఏర్పడి, వ్యయాలు పెరుగుతాయి. అమెరికా స్టార్టప్లు, టెక్ కంపెనీలు ఎక్కువగా విదేశీ నైపుణ్యాలను ఆశ్రయిస్తాయి. నైపుణ్య లోటుతో, ఆ రంగాల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. ఇక ఈ నిర్ణయ ప్రభావాన్ని అంతర్జాతీయ రాజకీయ,సామాజిక సంబంధాల కోణాల్లో గమనిస్తేబీ అమెరికా ఇమ్మిగ్రేషన్ను ఇలా తగ్గించుకుంటూ పోతే, ఇతర దేశాలతో సంబంధాలు దెబ్బతింటాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ పౌరుల కోసం అమెరికాతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి దీని వల్ల కష్టం అవుతుంది. ఇతర దేశాలు కూడా అమెరికా పౌరులకు వీసా పరిమితులను పెంచే అవకాశముంది. అమెరికాలో వలసదారుల సంఖ్య తగ్గిపోతే, వివిధ జాతుల సమాహారం తగ్గి, సాంస్కృతిక వైవిధ్యం తగ్గిపోతుంది. శ్రమదారుల కొరత వల్ల, స్థానిక ప్రజలపై అధికంగా పని భారం పడుతుంది. వలసదారులపై ఉన్న ఆధారపడిన సంఘాలు, కమ్యూనిటీలు దెబ్బతింటాయి. ట్రంప్ తీసుకున్న ఇమ్మిగ్రేషన్ నియంత్రణ చర్యలు ప్రపంచవ్యాప్తంగా కల్లోలానికి దారితీసే అవకాశం ఉంది. అన్ని దేశాలు ఇలాంటి విధానాలను అనుసరిస్తే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుంది, అంతర్జాతీయ సంబంధాలు దెబ్బతింటాయి. అయితే, అదే సమయంలో, బ్రెయిన్ డ్రెయిన్ తగ్గించి, అభివృద్ధి చెందుతున్న దేశాల మేధస్సును అక్కడే నిలిపేందుకు ఉపయోగపడే అవకాశమూ ఉంది. సమతుల్య విధానమే ప్రపంచానికి అవసరం. ఇప్పటివరకు ప్రపంచాన్ని తన సంచలన నిర్ణయాలతో అతలాకుతలం చేస్తున్న ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల అమెరికా ఇక పూర్తిగా ఒంటరిదైపోయే ప్రమాదం కూడా పొంచి ఉంది. దీని వల్ల సూపర్ పవర్ గా ప్రపంచంలోనే ప్రత్యేక హెూదాను అనుభవిస్తున్న అమెరికా ప్రతిష్టకు కూడా ఇది ఒక ప్రమాదంగా మారవచ్చు. కాకపోతే ట్రంప్ అవకాశానికి,వ్యాపార ప్రయోజనాలకు తగ్గట్టు మారే నేత కనుక ఇలాగే ట్రంప్ ఉంటాడన్న కచ్చిత అభిప్రాయానికి వచ్చే అవకాశాలు కూడా లేవు. ఏదేమైనా ట్రంప్ వల్ల ప్రపంచ దేశాలన్నీ కూడా తమ పంథాను మార్చుకోవడం మాత్రం తప్పక జరిగేదే!

# వక్ఫ్ బోర్డుల ఆధిపత్యం తగ్గడం దేశానికి మేలేనా?

■ ముస్లిం సమాజానికి సేవ చేయడానికి ఈ బోర్డు ఏర్పాటు ■ రాను రాను ఇందులోకి ప్రవేశించిన రాజకీయాలు ■ అధికారాలను స్వలాభాలకు వాడుకున్న కొందరు నేతలు
■ నియంత్రణకు ప్రయత్నించినప్పుడ ల్లా ప్రభుత్వంపై నిరసనలు ■ వక్ఫ్ చట్టానికి 40 సవరణలను ప్రతిపాదించిన కమిటీ ■ ఇవి పార్లమెంటు సంయుక్త కమిటీ ముందుకు పంపే ఆస్కారం
■ ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలోనే సభ ముందుకు వచ్చే అవకాశః

తేజస్వి
హైదరాబాద్

'వక్ఫ్'అనేది ఇస్లామిక్ చారిటబుల్ ట్రస్ట్, ఇది ముస్లిం సమాజానికి సేవ చేయడానికి, ముఖ్యంగా మసీదులు, మదర్సాలు, సమాధులు, మరియు ఇతర సామాజిక సేవా సంస్థల నిర్వహణ కోసం స్థాపించబడింది. వక్ఫ్ ఆస్తులు సాధారణంగా విక్రయించబడవు, బహుమతిగా ఇవ్వబడవు లేదా వారసత్వంగా ఇవ్వబడవుబీ అవి శాశ్వతంగా సమాజ సేవ కోసం ఉద్దేశించబడతాయి. భారతదేశంలో వక్ఫ్ ఆస్తులను నియంత్రించడానికి పలు చట్టాలు అమల్లోకి వచ్చాయి. వక్ఫ్ చట్టం, 1954: ఇది వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు సంబంధించి మొదటి సమగ్ర చట్టం. వక్ఫ్ చట్టం, 1995: ఈ చట్టం ద్వారా వక్ఫ్ బోర్డులు స్థాపించబడ్డాయి, వాటి అధికారాలు, బాధ్యతలు నిర్వచించబడ్డాయి. వక్ఫ్ (సవరణ) చట్టం, 2013: ఈ సవరణ ద్వారా వక్ఫ్ ఆస్తుల రక్షణ, నిర్వహణ మరింత బలపడింది. 2025లో, కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టంలో సవరణలను ప్రతిపాదించింది. ఈ సవరణల ముఖ్య ఉద్దేశాలు:వక్ఫ్ ఆస్తుల గుర్తింపు, నమోదు ప్రక్రియలో పారదర్శకతను పెంపొందించడం,వక్ఫ్ బోర్డుల నిర్వహణలో ప్రొఫెషనలిజాన్ని తీసుకురావడం, వక్ఫ్ ఆస్తుల అక్రమ ఆక్రమణలను అడ్డుకోవడం.

కానీ, ఈ సవరణలు ముస్లిం సమాజంలో కొన్ని అనుమానాలు, భయాలను కలిగించాయి. వక్ఫ్ ఆస్తుల స్వతంత్రత, సమాజ హక్కులు, సవరణలపై అస్పష్టత విషయాలలో ముస్లిం వర్గాలు ఈ సవరణలను వ్యతిరేకిస్తున్నాయి. సవరణల ద్వారా ప్రభుత్వ నియంత్రణ పెరుగుతుందని, ఇది వక్ఫ్ ఆస్తుల స్వతంత్రతను తగ్గిస్తుందని భావిస్తున్నారు. వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజానికి చెందినవని, వాటిపై ప్రభుత్వ హస్తక్షేపం సమాజ హక్కులను హరించవచ్చని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సవరణలు స్పష్టంగా వివరించబడలేదని, ఇది భవిష్యత్లో సమస్యలకు దారి తీసే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న వక్ఫ్ చట్టానికి 40 సవరణలను ప్రతిపాదించారు. వీటిని సంయుక్త పార్లమెంటరీ సంఘానికి పంపించారు. కమిటీ చేసిన సిఫార్సులను కూడా అందులో చేర్చిన తరువాత బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశ పెడతారని భావిస్తున్నారు.

అయితే తమ సిఫార్సులను సమర్పించేందుకు మరింత సమయాన్ని కోరాలని కమిటీ భావిస్తోంది. ఈ ఆస్తుల నిర్వహణ చూస్తున్న మేనేజ్మెంట్ అవినీతికి పాల్పడకుండా అడ్డుకునేందుకు చట్టంలో మార్పులు తప్పని సరి అని నరేంద్ర మోదీ ప్రభుత్వం చెబుతోంది. ముస్లిం సమాజం కూడా సంస్కరణల కోసం డిమాండ్ చేస్తోందని అంటోంది. కానీ ఈ మార్పులు రాజకీయ ప్రేరేపితమని ప్రతిపక్షాలు, అనేక ముస్లిం సంఘాలు ఆంటున్నాయి. మైనార్టీల హక్కులను బలహీనపరిచే ప్రయత్నమని ఆరోపిస్తున్నాయి. ఈ బిల్లును మొదట ఆగస్టులో పార్లమెంట్లో ప్రవేశ పెట్టారు. తర్వాత దాన్ని సంయుక్త పార్లమెంటరీ సంఘానికి పంపించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న వక్ఫ్ చట్టానికి 40 సవరణలను ప్రతిపాదించారు. వీటిని సంయుక్త పార్లమెంటరీ సంఘానికి పంపించారు. కమిటీ చేసిన సిఫార్సులను కూడా అందులో చేర్చిన తరువాత బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశ పెడతారని భావిస్తున్నారు.

అయితే తమ సిఫార్సులను సమర్పించేందుకు మరింత సమయాన్ని కోరాలని కమిటీ భావిస్తోంది. ఈ ఆస్తుల నిర్వహణ చూస్తున్న మేనేజ్మెంట్ అవినీతికి పాల్పడకుండా అడ్డుకునేందుకు చట్టంలో మార్పులు తప్పని సరి అని నరేంద్ర మోదీ ప్రభుత్వం చెబుతోంది. ముస్లిం సమాజం కూడా సంస్కరణల కోసం డిమాండ్ చేస్తోందని అంటోంది. కానీ ఈ మార్పులు రాజకీయ ప్రేరేపితమని ప్రతిపక్షాలు, అనేక ముస్లిం సంఘాలు ఆంటున్నాయి. మైనార్టీల హక్కులను బలహీనపరిచే ప్రయత్నమని ఆరోపిస్తున్నాయి. ఈ బిల్లును మొదట ఆగస్టులో పార్లమెంట్లో ప్రవేశ పెట్టారు. తర్వాత దాన్ని సంయుక్త పార్లమెంటరీ సంఘానికి పంపించారు.

భారతదేశంలో వక్ఫ్ సంప్రదాయం 12వ శతాబ్దంలో మధ్య ఆసియా నుంచి వచ్చిన ముస్లిం పాలకులైన ఢిల్లీ సుల్తానుల పాలనతో మొదలైంది. ఈ ఆస్తులన్నింటినీ 1995 వక్ఫ్ చట్టం ప్రకారం రాష్ట్ర స్థాయి వక్ఫ్ బోర్డులు నిర్వహించాలి. ఈ బోర్డులో ప్రభుత్వం నియమించే వ్యక్తులతో పాటు ముస్లిం ప్రజా ప్రతినిధులు, స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యులు, ఇస్లామిక్ స్కాలర్లు, వక్ఫ్ ప్రాపర్టీస్ మేనేజర్లు ఉంటారు. సవరణల ముందు వక్ఫ్ వక్ఫ్ బోర్డులు స్వతంత్రంగా పనిచేసేవి, ప్రభుత్వ హస్తక్షేపం తక్కువగా ఉండేది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో కొన్ని సమస్యలు, అక్రమ ఆక్రమణలు ఉన్నప్పటికీ, సమాజం వాటిని పరిష్కరించుకునేది.

వివాదాస్పద అంశం వక్ఫ్ ఆస్తుల యాజమాన్యంపై సవరణల ప్రభావమే. ముస్లిం సమాజం నియంత్రణలో ఉన్న చారిత్రక మసీదులు, దర్గాలు, శ్మశాన వాటికలు తదితర ఆస్తుల భవిష్యత్తు గురించి ఆందోళన వ్యక్తమవుతోంది. వక్ఫ్ ఆస్తులు గతంలోనే ముస్లిం సమాజం చేతిలోకి వచ్చాయి, తరతరాలుగా వాటిని వారు స్వయంగా నిర్వహించుకుంటున్నారు. అయితే, చాలా మంది తమ ఆస్తులను వక్ఫ్గా ఇచ్చినప్పటికీ, వాటికి సంబంధించిన అధికారిక ధృవపత్రాలు లభ్యంకాలేని పరిస్థితి ఉంది. కొన్నిటికి సంబంధించి వ్రాతపూర్వక రికార్డులు లేకుండా, నోటిమాట పైనే దానం చేయబడింది.




1954 వక్ఫ్ చట్టం ప్రకారం, ఇటువంటి పత్రాలు లేని ఆస్తులను "వక్ఫ్ బై యూజర్" కేటగిరీలోకి చేర్చారు. కానీ తాజా సవరణ బిల్లులో ఈ నిబంధనను తొలగించడంతో, వాటి భవిష్యత్తు అనిశ్చితంగా మారింది. ఈ ఆస్తుల యాజమాన్యం ఏమవుతుందో స్పష్టత లేకుండా పోయింది, తద్వారా ముస్లిం సమాజంలో అనేక అనుమానాలు, ఆందోళనలు పెరిగాయి.

వక్ఫ్ ఆస్తులు దేశవ్యాప్తంగా లక్షల కోట్ల రూపాయల విలువ గల భూములను కలిగి ఉన్నాయి. అయితే, ఈ ఆస్తుల నిర్వహణపై వివాదాలు, అక్రమ వినియోగం, ఆక్రమణల సమస్యలు గత కొన్నేళ్ళుగా ఉధృతంగా ఉన్నాయి. ఈ సవరణ ద్వారా:ఆస్తుల లెక్కింపు, గణాంకాలు స్పష్టంగా ఉంటాయి. వివాదాస్పద లేదా అక్రమంగా ఆక్రమించబడిన వక్ఫ్ భూముల వివరాలను ఓపెన్ డేటా రిజిస్ట్రీలో ఉంచే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ నియంత్రణ పెరగడంతో అక్రమ లావాదేవీలు తగ్గి, అసలు లబ్ధిదారులకు న్యాయం జరుగుతుంది. ఈ చర్యల వల్ల, దేశవ్యాప్తంగా భూఅధికార పరిపాలన మెరుగుపడి, సంసిద్ధత పెరుగుతుంది

భారతదేశంలో వక్ఫ్ ఆస్తులపై సాగుతున్న వివాదాల వల్ల వాటిని సక్రమంగా ఉపయోగించుకునే అవకాశం చాలా తక్కువ. ఈ బిల్లు ద్వారా ప్రభుత్వం వాటిని మరింత సమర్థవంతంగా నిర్వహించగలుగుతుందని ఆశిస్తోంది. ప్రభుత్వం అవసరమైనచోట ఆస్తులను మౌలిక వసతుల అభివృద్ధికి ఉపయోగించగలదు. అక్రమ లావాదేవీలను అడ్డుకోవడం వల్ల ప్రభుత్వ ఖజానాకు ఆదాయం పెరుగుతుంది. వక్ఫ్ భూములను పరిశ్రమల అభివృద్ధికి, స్మార్ట్ సిటీ ప్రాజెక్టుల కోసం సమర్థవంతంగా ఉపయోగించవచ్చు. ఇవి దేశ ఆర్థిక వ్యవస్థకు లబ్ధి చేకూర్చే చర్యలు కావచ్చు.

# భారీగా పెరుగుతున్న జనాభా దేనికి సంకేతం

■ ఉత్తరాదిన క్షణ క్షణం పెరుగుతున్న జనాభా ■ దక్షిణాదిన కుటుంబ నియంత్రణ పాటించడమే శాపమా?
■ నియోజకవర్గాల డీలిమిటేషన్ కోసం జనాభా లెక్కలే ప్రాతిపదిక
■ ప్రభుత్వ నిబంధనలు పాటించడం దక్షిణాదిరాష్ట్రాలకు శాపమైన వైనం
■ ఈ క్రమంలోనే డిలిమిటేషన్పై గళం విప్పుతున్న విపక్షాలు

తరిగోపుల నారాయణస్వామి
9490738499

1.38 బిలియన్లకు పైగా జనాభాతో భారతదేశం ప్రపంచంలో రెండవ అత్యధిక జనాభా కలిగిన దేశం. 2027 నాటికి దేశ జనాభా చైనాను అధిగమిస్తుందని అంచనా వేయబడింది. భారతదేశ జనాభా వృద్ధి రేటు సంవత్సరానికి 1.2%, ఇది ప్రపంచ సగటు కంటే ఎక్కువ. రాష్ట్రాల వారీగా జనాభా దృశ్యం

1. ఉత్తరప్రదేశ్‌లి: 230 మిలియన్లకు పైగా జనాభాతో, ఉత్తరప్రదేశ్ భారతదేశంలో అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం. 2030 నాటికి రాష్ట్ర జనాభా 300 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా.

2. మహారాష్ట్రలి: భారతదేశంలో 120 మిలియన్లకు పైగా జనాభాతో మహారాష్ట్ర రెండవ అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం. 2030 నాటికి రాష్ట్ర జనాభా 150 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా.

3. బీహార్‌లి: భారతదేశంలో 120 మిలియన్లకు పైగా జనాభాతో బీహార్ మూడవ అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం. 2030 నాటికి రాష్ట్ర జనాభా 150 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా.

4. పశ్చిమ బెంగాల్‌లి: పశ్చిమ బెంగాల్ భారతదేశంలో నాల్గవ-అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం, 90 మిలియన్లకు పైగా జనాభా ఉంది. 2030 నాటికి రాష్ట్ర జనాభా 120 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా.

5. ఆంధ్రప్రదేశ్‌లి: 50 మిలియన్లకు పైగా జనాభాతో భారతదేశంలో ఐదవ-అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. 2030 నాటికి రాష్ట్ర జనాభా 70 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా.

డీలిమిటేషన్ ప్రభావం

జనాభా ప్రాతిపదికన పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను పునర్నిర్మించే ప్రక్రియను డీలిమిటేషన్ అంటారు. చివరి డీలిమిటేషన్ కసరత్తు 2008లో జరిగింది, తదుపరి కసరత్తు 2026లో జరగనుంది. 1. ఉత్తరప్రదేశ్‌లి: ఉత్తరప్రదేశ్లో డీలిమిటేషన్ కసరత్తు ఫలితంగా కొత్త నియోజకవర్గాల ఏర్పాటుకు, ముఖ్యంగా రాష్ట్రంలోని పశ్చిమ ప్రాంతంలో ఏర్పడుతుందని భావిస్తున్నారు. 2. బీహార్‌లి: బీహార్లో డీలిమిటేషన్ కసరత్తు ఫలితంగా కొత్త నియోజకవర్గాల ఏర్పాటుకు, ముఖ్యంగా రాష్ట్రంలోని ఉత్తర ప్రాంతంలో ఏర్పడుతుందని భావిస్తున్నారు. 3. పశ్చిమ బెంగాల్‌లి: పశ్చిమ బెంగాల్లో డీలిమిటేషన్ వ్యాయామం ముఖ్యంగా రాష్ట్రంలోని దక్షిణ ప్రాంతంలో కొత్త నియోజకవర్గాల ఏర్పాటుకు దారి తీస్తుందని భావిస్తున్నారు.

సవాళ్లు మరియు అవకాశాలు

1. లిజనాభా పెరుగుదలలి: భారతదేశ జనాభా పెరుగుతూనే ఉంటుందని అంచనా వేయబడింది, ఇది దేశంలోని వనరులు, మౌలిక సదుపాయాలు మరియు సేవలపై ఒత్తిడి తెస్తుంది. 2. పట్టణీకరణలి: భారతదేశ జనాభా మరింతగా పట్టణీకరణ చెందుతోంది, దీనికి పట్టణ ప్రాంతాల్లో కొత్త మౌలిక సదుపాయాలు, సేవలు మరియు సౌకర్యాల అభివృద్ధి అవసరం. 3. డెమోగ్రాఫిక్ డివిడెండ్‌లి: భారతదేశ జనాభా సాపేక్షంగా చిన్నది, జనాభాలో 65% కంటే ఎక్కువ మంది 35 ఏళ్లలోపు ఉన్నారు. ఈ డెమోగ్రాఫిక్ డివిడెండ్ భారతదేశానికి యువ మరియు ఉత్పాదక శ్రామిక శక్తి యొక్క ప్రయోజనాలను పొందే అవకాశాన్ని అందిస్తుంది. 4. విద్య మరియు నైపుణ్యాలులి: జనాభా డివిడెండ్ యొక్క ప్రయోజనాలను పొందేందుకు, భారతదేశం విద్య మరియు నైపుణ్యాల అభివృద్ధిలో పెట్టుబడి పెట్టాలి, దాని యువ జనాభా దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడేలా చేస్తుంది. దక్షిణ భారతదేశంలో, ముఖ్యంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో డీలిమిటేషన్ సమస్య నిజంగా మండుతున్న సమస్య. ప్రధాన ఆందోళన ఏమిటంటే, 2026లో ప్రారంభం కానున్న డీలిమిటేషన్ కసరత్తు ఈ రాష్ట్రాలకు కేటాయించిన లోక్సభ సీట్ల సంఖ్య తగ్గడానికి దారితీయవచ్చు ,ఎందుకంటే ప్రతి రాష్ట్ర జనాభా ఆధారంగా డీలిమిటేషన్ ప్రక్రియ జరుగుతుంది మరియు ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాలు తక్కువ జనాభా వృద్ధి రేటును కలిగి ఉన్నాయి. ఫలితంగా, ఉత్తరప్రదేశ్, బీహార్ మరియు మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఎక్కువ సీట్లు పొందవచ్చని అంచనా వేయబడింది, అయితే దక్షిణాది రాష్ట్రాలు సీట్లు కోల్పోవచ్చు. తమిళనాడు ముఖ్యమంత్రి %వీఖ% స్టాలిన్, డీలిమిటేషన్ కసరత్తుపై తన వ్యతిరేకత గురించి గళం విప్పారు, తమ జనాభా పెరుగుదల నియంత్రణను విజయవంతంగా నిర్వహించే రాష్ట్రాలకు జరిమానా విధించినట్లు అవుతుందని పేర్కొన్నారు. ఈ చర్యను సవాలు చేయడానికి దక్షిణాది రాష్ట్రాల మధ్య ఐక్య ఫ్రంట్కు కూడా ఆయన పిలుపునిచ్చారు.

ఈ అంశం లోక్సభలో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యంపై ఆందోళనకు దారితీసింది. ప్రస్తుతం, దక్షిణాది రాష్ట్రాల్లో లోక్సభలో 129 సీట్లు ఉన్నాయి, ఇది మొత్తం సీట్లలో 24%, అయితే, జనాభా ఆధారంగా డీలిమిటేషన్ కసరత్తు చేస్తే, దక్షిణాది రాష్ట్రాలు దాదాపు 26 సీట్లను కోల్పోవచ్చు, వాటి ప్రాతినిధ్యాన్ని దాదాపు 19% కి తగ్గించవచ్చు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు గారు కూడా జనాభా తగ్గుదల మీద ఆందోళన వ్యక్తం చేస్తూ, జనాభా పెరుగుదల ఆవశ్యకత గురించి ప్రజలకు తెలియజేస్తూ, జనాభాను పెంచాలని ప్రజలకు వివిధ రకాల సభలలో తెలియజేస్తున్నారు




, డీ లిమిటేషన్ ప్రక్రియ దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రభావం తగ్గడానికి దారితీస్తుందని పేర్కొంది. డీలిమిటేషన్ అంశం దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా నియంత్రణ విధానాలపై చర్చకు కూడా దారితీసింది. క్షీణిస్తున్న జనాభా పెరుగుదల రేటును ఎదుర్కోవడానికి ,రాష్ట్రాలు ఎక్కువ మంది పిల్లలను కనేలా కుటుంబాలను ప్రోత్సహించాలని ,కొందరు నాయకులు సూచించారు. జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు సాధించిన విజయానికి జరిమానా విధించకూడదని ,దక్షిణాదిన ఉన్న అన్ని రాజకీయ పార్టీలు, మేదో సంపత్తి గల వర్గాలు కూడా పేర్కొంటున్నాయి .మొత్తంమీద, దక్షిణ భారతదేశంలో డీలిమిటేషన్ సమస్య ఒక సంక్లిష్టమైన మరియు ప్రస్తుత చర్చనీయాంశమైన సమస్య, ఇది ప్రాతినిధ్యం, జనాభా నియంత్రణ మరియు రాజకీయ ప్రభావం గురించి ఆందోళనలకు దారితీసింది. భారతదేశ జనాభా పరిస్థితి సంక్లిష్టమైనది మరియు చైతన్యవంతమైనది, వివిధ రాష్ట్రాలు ప్రత్యేక సవాళ్లు మరియు అవకాశాలను ఎదుర్కొంటున్నాయి. డీలిమిటేషన్ కసరత్తు దేశం యొక్క ఎన్నికల దృశ్యంపై గణనీయమైన ప్రభావాలను కలిగి ఉంటుంది మరియు జాగ్రత్తగా ప్రణాళిక మరియు అమలు అవసరం. భారతదేశ జనాభా అందించిన సవాళ్లు మరియు అవకాశాలను పరిష్కరించడానికి, దేశం విద్య, నైపుణ్యాల అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టవలసి ఉంటుంది, అదే సమయంలో స్థిరమైన మరియు సమ్మిళిత ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# స్వరూపానందకు ఏమీ కర్మము

యాగాలకు మహిమలుంటే ఎన్నోయాగాలుచేసిన స్వరూపా నందకు ,ఈప్రభుత్వ ము తనుఆక్రమించిన భూములనుస్వాధీనం చేసుకుంటుందిఅని తెలియదా ??స్వరూపానంద దగ్గరే ఆపొద్దు. ఇంకాముందుకుపోండి. ప్రభుత్వభూములను ఎవరైతే ఆక్రమించారో వాటినన్నిటిని స్వాదీనం చేసుకోవాలి. సన్యాసులు అంటేనే సర్వసంగ పరిత్యాగులము అని చెప్పుకుంటారు. ఎందుకుపనికిరాని పొరంబోకులు ఈరోజు మేము సన్యాసులము , బాబాలము , పీఠాధిపతులము అనిచెప్పుకొని , ముఖాన బూడిద పూసుకుని , కాషాయగుడ్డలు వేసుకొని , ప్రభుత్వభూములు ఆక్రమించి అశ్రమాలపేరుతో ఏమి చేస్తున్నారో చూస్తున్నాము .ఒక దేరాబాబా , ఒక రాంపాల్ బాబా , ఒక ఆశారాం బాబా , ఒక నిత్యానంద ఇలాంటివారందరు జైల్లలో ఊచలు లెక్కబెడుతున్నారు. నిత్యానంద దేశం వదలిపారిపొయ్యాడు. నిజంగాసన్యాసులు అయితే బిక్షందేహి అని అడుక్కోవాలి. కటికనేలమీద పడుకోవాలి . కామక్రోధమాద మాత్సర్యాలను వదలాలి. యెంత దూరమైనా నడచివెళ్లాలి. అది నిజమయిన సన్యాసుల లక్షణము. మరి స్వరూపానంద నిజమయిన సన్యాసి అయితే కోట్లాది రూపాయలు ఎందుకు ? వందలఎకరాల భూములుఎందుకు ? వందిమాగధులు ఎందుకూ ? రాజకీయాలు ఎందుకూ ? ఏసీ కార్లుయేందుకు ? రాజభవనాలనుమరపించే ఆశ్రమాలెందుకు ? ఎప్పటినుండో రాజశ్యామల యాగం అంటు చేస్తున్నాడు కదా !! వాటివలన ఫలితము ఎమిటి ?

ఇన్ని యాగాలు చెసాడు గదా ! అయన ఆక్రమించిన భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీనము చేసుకుంటుందని ఏయాగము చెప్పలేదా ? గ్రహించలేకపోయాడా !! జగన్ మరలంగెలుస్తాడని చెప్పాడు .ఓడిపోయాడు . అక్కడ కెసిఆర్ గెలుస్తాడని చెప్పాడు .ఓడిపోయాడు .

ప్రస్తుతప్రభుత్వం అయన ఆక్రమణలను స్వాదీనం చేసుకుంటుంది . సంతొాషం. మరి రాష్ట్రంలో ఇంకా చాలమంది బాబాలు ప్రభుత్వభూములు ఆక్రమించి ఆశ్రమలు నిర్మించి మోసంచేస్తూన్నారు . అధికారులు , అశ్రమాలవారు ఒకటై కోట్లాదిరూపాయల ప్రభుత్వభూములను దొంగస్వాములకు దారాదత్తం చేస్తున్నారు .అలాంటివారిలో ముఖ్యంగా తిరుపతిజిల్లా బిఎన్ కండ్రిక మండలం కల్లి వెట్టు గ్రామము దగ్గర సర్వేనంబరు 295 లొని కోట్లాదిరూపాయలవిలువగలిగిన అంజుర్ అటవీభూములను 21 ఎకరాలు భూమిని కల్కి ట్రష్టు వారు ఆక్రమించి ఆశ్రమం పేరుతొ మోసంచేస్తున్నడు. అక్కడ పెద్దపెద్ద కట్టడాలు నిర్మించారు. అధ్వనులకు అక్కడి నెమళ్లు , జింకలూ ప్రక్కగ్రామలకు వస్తుంటే వాటిని కుక్కలు చంపుతున్నాయి. పక్కనె ఎర్రచందనం భూములున్నాయి . వాటికీ రక్షణలేదు .

అటవీశాఖ వారు పట్టుంచుకోలేదు .అది రెవిన్యూ భూమి అని అటవీవారు , కాదు అటవి భూమియని రెవిన్యూ వారు ఒకరిమీద ఒకరు చెప్పి తప్పించుకోచూస్తున్నారు. ఆపక్కనే వరదయ్యపాలెం మండలంలో దళితులభూములు కల్కి ఆక్రమించి అశ్రమంపేరుతో 20 సంవత్సరాలనుండి మొసం చేస్తున్నాడు . నెల్లూరుజిల్లా గుడ్లూరుమండలం చేవూరు దగ్గర రామదూత అనిఒక దొంగస్వామి చెరువుపొరంబోకు భూమిని , అటవీభూముని ఆక్రమించి ఆశ్రమము పేరుతొ మోసంచేస్తూన్నాడు .ఈభూమికి సంబంధించి ప్రిన్సిపల్ సెక్రటరి ఉషారాణి గారు 2021 ఎప్రిల్ నెలలో అక్రమణభూమిని స్వాదీనం చేసుకొవాలని అదేశించింది. ఇంతవరకు అతీగతి లేదు . వీటిపైగూడ ప్రభుత్వం దృష్టిపెట్టి ఆశ్రమాల గుట్టు రట్టు చెయ్యాలి. తరువాత జగన్ ప్రభుత్వ సమయంలొ అమరావతి కరకట్ట మీద అంతకుముందు ప్రభుత్వము నిర్మించిన వేదికను కూల్చింది.

ఆపక్కనే కరకట్టమీద నిభందనలకు విరుద్దంగా నిర్మించిన ఇస్కాన్ మందిరము , శివక్షేత్రము , గణపతి సచ్చితానంద ఆశ్రమము , మంతెన సత్యనారయణ అశ్రమము వీటిజోలికి పోలేదు ? ఎందుకని ? చట్టం అందరికీ ఒకటేకదా ?కనుక ఇప్పటిప్రభుత్వం ఈరకమైన అక్రమనిర్మాణాలను కూల్చివేసి , ఆక్రమణ భూములను స్వాధీనము చేసుకోవాలి .

నార్నెవెంకటసుబ్బయ్య
9290617819

# చక్కెర లేకుండా నెస్లే ఇండియా కొత్త సెరెగ్రో




నెస్లే ఇండియా శుద్ధి చేసిన చక్కెర లేకుండా కొత్త సెరెగ్రోను ప్రారంభించినట్లు ప్రకటించింది. అర్థవంతమైన ఆవిష్కరణల ద్వారా తన వినియోగదారులకు పోషకమైన ఎంపికలను అందించాలనే దాని నిబద్ధతను బలపరుస్తుంది. 2 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పసిపిల్లల కోసం రూపొందించబడింది, సెరెగ్రో మల్టీగ్రెయిన్ తృణధాన్యాలు గోధుమలు, బియ్యం, ఓట్స్, పాలు మరియు పండ్ల యొక్క మంచితనం.అదనంగా, సెరెగ్రోఅనేది పిల్లలలో సాధారణ ఎముక (కాల్షియం %c%) విటమిన్ %a%) మరియు కండరాల పెరుగుదలకు (ప్రోటీన్) తోడ్పడే పోషకాలతో సహా 19 కీలక పోషకాలకు మూలం. సెరెగ్రో ప్రతి గిన్నె ప్రోటీన్, కాల్షియం, ఐరన్, జింక్, విటమిన్ A మరి యు విటమిన్ C వంటి 30% ఆర్డిఏ కు పైగా అవసరమైన పోషకాలను అందిస్తుంది. కొత్త సూత్రీకరణలో సాధారణ మెదడు అభివృద్ధికి సహాయపడటానికి ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్ (ఒమేగా-3) కూడా ఉంది. నెస్లే న్యూట్రిషన్, ఇండియా హెడ్ మిస్టర్ వినీత్ సింగ్ మాట్లాడుతూ, "నెస్లే ఇండియాలో, మా పరిశోధన మరియు అభివృద్ధి యొక్క శక్తిని నిరంతరం ఉపయోగించుకోవడానికి మేము కట్టుబడి ఉన్నాము మరియు నమ్మదగిన నాణ్యమైన ఉత్పత్తులను రూపొందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. కొత్త పరిచయం ఈ నిబద్ధతకు మరో ముందడుగు.నెస్లే ఇండియా నాణ్యమైన పోషకాహారాన్ని అందిస్తున్నదని, ప్రతి ప్యాక్ వినియోగానికి సురక్షితంగా ఉందని నిర్ధారించుకోవడానికి వినియోగదారులకు చేరుకోవడానికి ముందు బహుళ నాణ్యత తనిఖీలకు లోనవుతుందని నిర్ధారిస్తుంది.

## డిజిటల్ ముందడుగే దంతవైద్య భవిష్యత్తు

### అపోలో డెంటల్ క్లినిక్ వైద్యుల వెల్లడి
### ప్రోస్థోడాంటిక్స్లో అత్యాధునిక విధానాలు



హైదరాబాద్ : డిజిటల్ ముందడుగు, బయో-ఇన్స్పైర్డ్ మెటీరియల్ విధానాల చేరికతో ఆధునిక దంతవైద్యం గణనీయంగా దూసుకెళ్తోందని అపోలో డెంటల్ క్లినిక్ వైద్యులు పేర్కొన్నారు. క్యాడ్/క్యామ్ టెక్నాలజీ, ఇంట్రాఓరల్ స్కానర్లు, 3 డి ప్రింటింగ్ ఫలితంగా ప్రోస్థోడాంటిస్టులు దీర్ఘకాలిక ఫలితాలతో అత్యంత ఖచ్చితమైన, సమర్థవంతమైన చికిత్సలను అందిస్తున్నారు."ఆధునిక డిజిటల్ ముందడుగు, బయో-ఇన్స్పైర్డ్ మెటీరియల్ విధానాల చేరికతో ప్రోస్థోడాంటిస్టులు ఇప్పుడు అద్భుతమైన దీర్ఘకాలిక ఫలితాలతో అత్యంత వ్యక్తిగత చికిత్సలను చేయవచ్చు. ప్రపంచవ్యాప్తంగా చికిత్స విధానాల్లో ఈ సాంకేతికత వినియోగంలోనే దంతవైద్యం భవిష్యత్తు ఉంది" అని అపోలో డెంటల్ క్లినిక్ సీనియర్ కన్సల్టెంట్, ప్రోస్థోడాంటిస్ట్, ఇంప్లాంటాలజిస్ట్ డాక్టర్ షఫత్ అహ్మద్ అన్నారు.

డాక్టర్ అహ్మద్ మాట్లాడుతూ, "సాంప్రదాయ ఇంప్రెషన్ తయారీని స్థానంలో డిజిటల్ ఇంట్రా-ఓరల్ స్కానర్లు వచ్చాయి. దీంతో ఖచ్చితత్వం పెరిగింది. క్యాడ్/క్యామ్ వల్ల ఫిట్, ఫంక్షన్ లేదా ముఖసౌందర్యంలో రాజీపడకుండా కృత్రిమ పళ్లను వేగంగా తయారు చేయగలుగుతున్నాం. త్రీడీ ప్రింటింగ్ వల్ల ఈ రంగం మరింత ఉన్నతంగా మారింది. తక్కువ వ్యర్థాలతో కస్టమైజ్ క్రౌన్లు, బ్రిడ్జిలు, దంతాలు, సర్జికల్ గైడ్లను వేగంగా సృష్టించగలుగుతున్నాం. బయో-ఇన్స్పైర్డ్, బయోమిమెటిక్ పదార్థాలు కూడా వస్తున్నాయి. ఇవి అచ్చం సహజ దంతాల నిర్మాణం, ప్రవర్తనలాగే ఉంటాయి. ఎక్కువకాలం, బాగా పనిచేయడానికి ఇవి నోటి పరిస్థితులతో సంకర్షణ చెందుతాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సంప్రదాయ, డిజిటల్ దంతవైద్యం, డయాగ్నస్టిక్స్, ట్రీట్మెంట్ ప్లానింగ్ మధ్య అంతరాన్ని మరింత తగ్గిస్తోంది. "డిజిటల్ దంతవైద్యానికి మారడం వల్ల ఖర్చు పెరుగుతోంది, నేర్చుకోవడం కొంత కష్టం అయినా.. దానివల్ల ప్రయోజనాలు చాలానే ఉంటాయి. సమర్థత, విజయాన్ని పెంచడానికి స్కానర్లు, క్యాడ్ సాఫ్ట్ వేర్, తయారీ పద్ధతులను అర్థం చేసుకోవడం అవసరం. సరైన పరిజ్ఞానం, మద్దతుతో ప్రోస్థోడాంటిక్స్ భవిష్యత్తు గతంలో కంటే ప్రకాశవంతంగా కనిపిస్తుంది" అని డాక్టర్ అహ్మద్ ముగించారు.

## యూకే &కోతో చేతులు కలిపిన రీపోస్ మ్యాట్రెస్



మిడ్-టు-ప్రీమియం మ్యాట్రెస్ పరిశ్రమలో ప్రాచుర్యం పొందిన రీపోస్ మ్యాట్రెస్, తన వ్యాపారాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్ళేందుకు ప్రముఖ కుటుంబ వ్యాపార సలహా సంస్థ యూకే %c% తో వారితో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. మ్యాట్రెస్ పరిశ్రమలో దశాబ్దాల అనుభవము మరియు పదిహేడు రాష్ట్రాలలో నిర్వహించబడే కార్యకలాపాలతో, రీపోస్ మ్యాట్రెస్ తన అభివృద్ధి మరియు విస్తరణ దశలోకి అడుగుపెట్టడానికి సిద్ధంగా ఉంది.

ఈ భాగస్వామ్యాన్ని యూకే %c% కో వ్యవస్థాపకుడు మరియు ప్రముఖ వ్యాపార సలహాదారు, . ఉల్లాస్ కామత్ గారు ముందుకు నడిపిస్తారు. ఈయన నాయకత్వములో, యూకే %c% కో. ఉత్పత్తి సాంకేతికత, అమ్మకాలు, మార్కెటింగ్, పంపిణీ మరియు ఆర్థిక ప్రణాళికలలో అనేక వ్యూహాత్మక ప్రయోజనాల ద్వారా చాలా వ్యాపారాలను కొత్త శిఖరాలకు చేరేందుకు సహాయపడింది. ఈ భాగస్వామ్యంతో, రీపోస్ మ్యాట్రెస్ తన కార్యకలాపాలు మరియు మార్కెట్ లో తన ఉనికిని గణనీయంగా పెంచుకొనుటకు యూకే కో యొక్క నైపుణ్యాన్ని అనుకూలపరచుకోవాలని లక్ష్యంగా చేసుకుంది.

భాగస్వామ్యము గురించి , . ఉల్లాస్ కామత్, యూకే కో వ్యవస్థాపకుడు మాట్లాడుతూ, "రీపోస్ మ్యాట్రెస్ భారతీయ మ్యాట్రెస్ మార్కెట్ లో అపారమైన సామర్థ్యాన్ని ప్రదర్శించింది. వాళ్ళు వేగవంతమైన అభివృద్ధిని సాధించుటలో సహాయపడుటకు వారి వ్యాపార వ్యూహాలను మెరుగుపరచి బలోపేతం చేయడం మా భాగస్వామ్యం లక్ష్యము. ఆవిష్కరణ, మార్కెట్ విస్తరణ మరియు కార్యకలాప సామర్థ్యము పై దృష్టి కేంద్రీకరించడం ద్వారా, మేము రీపోస్ 2.0 ను నిర్మించాలనుకుంటున్నాము -ఇది కొత్త పరిశ్రమ ప్రమాణాలను ఏర్పరచే ఒక కొత్త రూపము."

"యూకే %c% కో తో భాగస్వామ్యం కలుపుకోవడం మరియు . ఉల్లాస్ కామత్ గారి విలువైన సలహాలను పొందడంవలనతో సంతోషంగా ఉంది," అని బాలచందర్ ఎస్. మేనేజింగ్ డైరెక్టర్, రీపోస్ మ్యాట్రెస్ అన్నారు. "ఈ భాగస్వామ్యం మాకు మా ఉత్పత్తి పోర్ట్ఫోలియోను పెంచుకొనుటకు, మా కార్యకలాపాలను క్రమబద్ధీకరించుటకు మరియు మా ఉనికిని విస్తరించుటకు అవసరమైన వ్యూహాత్మక దిశానిర్దేశాన్ని అందిస్తుంది. మేము ప్రపంచ-స్థాయి స్లీప్ సొల్యూషన్స్ అందించడానికి కట్టుబడి ఉన్నాము మరియు ఈ భాగస్వామ్యము ఆ స్వప్నాన్ని సాకారం చేసుకునే దిశగా ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది." అన్నారు.

శ్రీ. రామనాథ్ భట్, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, రీపోస్ మ్యాట్రెస్ మాట్లాడుతూ"మ్యాట్రెస్ పరిశ్రమ ప్రీమియమైజేషన్ మరియు ఆధునిక స్లీప్ సాంకేతికతలవైపుకు మారుతున్న కీలక సమయములో ఈ భాగస్వామ్యం చేయబడింది. నిద్ర నాణ్యత గురించి వినియోగదారులలో పెరుగుతున్న అవగాహనతో, రీపోస్ మ్యాట్రెస్ కొత్త పోకడలపై పెట్టుబడి పెట్టుటకు మరియు తన మార్కెట్ నాయకత్వాన్ని మరింత దృఢంగా చేసుకొనుటకు మంచి-స్థానములో ఉంది". అన్నారు.

# నీటి భద్రతపై నడుంబిగించిన ఆనందనా, కోకా-కోలా



నీరు ప్రాణం. ఇది వ్యవసాయానికి ఆజ్యం పోస్తుంది, జీవనోపాధిని నిలబెడుతుంది మరియు సంఘాలను బలపరుస్తుంది. గ్రామీణ భారతదేశంలో ఆర్థిక వృద్ధిని పెంపొందించడానికి మరియు రోజువారీ జీవితాన్ని మెరుగుపరచడానికి స్థిరమైన నీటి ప్రాప్యతను నిర్ధారించడం కీలకం. ఆనందనా – కోకాకోలా ఇండియా ఫౌండేషన్ నీటి సంరక్షణ, స్వచ్ఛమైన తాగునీరు, వాటర్షెడ్ నిర్వహణ మరియు సాంప్రదాయ నీటి వనరులను పునరుద్ధరించడం వంటి ప్రాజెక్టులతో కమ్యూనిటీలకు మద్దతు ఇవ్వడం ద్వారా నీటి సంరక్షణకు కట్టుబడి ఉంది. ఈ కార్యక్రమాలు ఎలా వైవిధ్యాన్ని చూపుతున్నాయో ఇక్కడ ఉంది 1. అనంతపురంలో బంజరు భూములను అభివృద్ధి చెందుతున్న పొలాలుగా మార్చడం, భారతదేశంలోని అత్యంత పొడి జిల్లాలలో ఒకటైన అనంతపురం చాలా కాలంగా అస్థిరమైన వర్షపాతం మరియు భూగర్భజలాలు క్షీణించడం వల్ల రైతులు పంటలు పండించడానికి కష్టపడుతున్నారు (మూలం). ఈ సవాలును పరిష్కరించడానికి, ఆనందన, SM సెహగల్ ఫౌండేషన్తో కలిసి ప్రాజెక్ట్ జలధారను ప్రారంభించింది.

ఈ చొరవతో ఐదు చెక్డ్యామ్ల నిర్మాణం, భూగర్భ జలాలను నింపడంతోపాటు వ్యవసాయానికి పునరుజ్జీవం లభించింది. ఒకప్పుడు బంజరు పొలాలతో ఇబ్బందులు పడిన రైతులు ఇప్పుడు బహుళ పంటలను సాగు చేస్తూ ఆహార భద్రతతో పాటు మెరుగైన ఆదాయాన్ని పొందుతున్నారు. ఇంతకు ముందు మా భూములు ఎండిపోయి, వ్యవసాయం అసాధ్యంగా ఉండేది, ఇప్పుడు అందుబాటులో ఉన్న నీటి వల్ల ఏడాదికి మూడు నుంచి ఐదు పంటలు పండే అవకాశం ఉందని కోడూరు గ్రామ రైతు ఇ సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# కొత్త శాఖలు ప్రారంభించిన కరూర్ వైశ్య బ్యాంక్

విశాఖపట్నం: కరూర్ వైశ్య బ్యాంక్ (కేవీబీ) తమిళనాడు (కోయంబత్తూర్, పెతపంపట్టి తిరుచ్చి)లో బ్యాంక్ మరో 3 కొత్త శాఖలను ప్రారంభించింది. వీటితో పాటు విశాఖపట్నంలో ఎండాడ వైజాక్ స్పైలైన్ ఎదురుగా వర్మ ప్లాజా వద్ద తమ నూతన శాఖను ఏర్పాటు చేసింది. ఈ మేరకు సోమవారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో విశాఖలోని డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, చీఫ్ జనరల్ మేనేజర్, కెప్టెన్ దివాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కొత్త శాఖను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కేవీబీ సేవలు ఈ ప్రాంత వాసులకు



అందించడానికి అందుబాటులో బ్యాంకు శాఖను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

ఈ శాఖ పొదుపు, కరెంట్ ఖాతాలు సహ డిపాజిట్లు రుణాలు వంటి సమగ్రమైన బ్యాంకింగ్ సేవలను అందిస్తుందని బ్యాంకు ప్రతినిధులు చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, బ్యాంక్ 42 శాఖలను కొత్తగా ఏర్పాటు చేసిందని, ఈ నూతన శాఖ తో కలిపి మొత్తం శాఖల సంఖ్య 884కి పెరిగిందని చెప్పారు.కొత్త శాఖ అన్ని ప్రాథమిక బ్యాంకింగ్ లావాదేవీలను, రిటైల్, సంస్థాగత, వినియోగదారుల రుణాలను కవర్ చేసే బ్యాంకింగ్ ఉత్పత్తుల సేవలతో పాటు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యాలను అందిస్తుందని చెప్పారు.

# ఆరో రోజూ అదే జోరు.. ఇంట్రాడేలో సెన్సెక్స్ 78వేల పైకి!

**సెన్సెక్స్ 1078, నిఫ్టీ 307 పాయింట్లు లాభం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్ స్టాక్స్ సూచీలను ముందుండి నడిపించాయి. దీంతో వరుసగా ఆరో ట్రేడింగ్ సెషన్లోనూ సూచీలు భారీగా లాభపడ్డాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా లాభపడడంతో చాలా రోజుల తర్వాత మళ్లీ 78 వేల మార్కును అందుకుంది. నిఫ్టీ 23,700 స్థాయిని దాటింది. మదుపర్ల సంపద భావించే బీఎస్ఈలోని కంపెనీల మార్కెట్ విలువ దాదాపు రూ.5 లక్షల కోట్లు మేర పెరిగి రూ.418 లక్షల కోట్లకు చేరింది. నిఫ్టీ మిడ్క్యాప్, స్మాల్క్యాప్ సూచీలు సైతం ఒక శాతం మేర లాభపడ్డాయి.



సెన్సెక్స్ ఉదయం 77,456.27 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,905.51) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 78,107.23 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1078.87 పాయింట్ల లాభంతో 78వేలకు కాస్త దూరంలో 77,984.38 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 23,700 పాయింట్ల మార్కును దాటింది. చివరికి 307.95 పాయింట్ల లాభపడి 23,658.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 35 పైసలు బలపడి 85.64కు చేరింది.

సెన్సెక్స్ 30 సూచీలో ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టెక్ మహీంద్రా, పవర్గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. టైటాన్, ఇండస్ఇండ్ బ్యాంక్, జొమాటో, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్టెల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.54 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3030 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

**కారణాలు ఇవే..**

గత కొన్ని నెలలుగా విదేశీ సంస్థాగత మదుపర్లు అమ్మకాలకు దిగడంతో మార్కెట్లు తీవ్ర నష్టాలు ఎదుర్కొన్నాయి. గత మూడు నాలుగు సెషన్లుగా నెట్ బయ్యర్లుగా నిలుస్తుండడం పాజిటివ్ సెంటిమెంట్కు కారణమైంది. శుక్రవారం పోర్ట్ఫోలియో ఇన్వెస్టర్లు దాదాపు రూ.7,470 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు.

అమెరికాలో బాండ్ రాబడి తగ్గుముఖం పట్టడం కూడా మన మార్కెట్లకు పాజిటివ్గా మారింది. అమెరికాలో పదేళ్ల ట్రెజరీ రాబడులు ఫిబ్రవరితో పోలిస్తే 40 బేసిస్ పాయింట్లు క్షీణించి 4.28 శాతానికి చేరాయి. దీంతో భారత్ వంటి వర్ధమాన మార్కెట్లపైపు విదేశీ మదుపర్లు దృష్టి సారిస్తున్నారు. గతేడాది అక్టోబర్ నుంచి దేశీయ స్టాక్ మార్కెట్లు తగ్గుముఖం పడుతూ వస్తున్నాయి. ప్రధాన సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ గరిష్ఠాల నుంచి దాదాపు 14 శాతం మేర క్షీణించగా.. మిడ్క్యాప్, స్మాల్క్యాప్ షేర్లు 20 శాతం మేర పతనమయ్యాయి. ఇదీ కూడా కొనుగోళ్ల మద్దతుకు మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు.

# మీ ఆహారంలో రోగనిరోధక శక్తి ఆహారాలు

ఋతువులు మారుతున్న వేళ, మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి మరియు ఉత్తమ ఆకృతిలో ఉండటానికి ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారాన్ని తీసుకోవడం చాలా అవసరం. మీ రోజువారీ భోజనంలో బాదం, కాలానుగుణ పండ్లు మరియు కూరగాయలు వంటి సహజ ఆహారాలను చేర్చుకోవడం వల్ల మీ శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడే ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. సీజనల్ ఫ్లూ మరియు అనారోగ్యాల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడే నాలుగు శక్తివంతమైన రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలను గురించి చూస్తే...బాదం: బాదం కేవలం రుచికరమైనది మాత్రమే కాదు. అవి రోగనిరోధక పనితీరుకు కీలకమైన విటమిన్ %e%, జింక్, ఫోలేట్ మరియు ఇనుముతో సహా 15 ముఖ్యమైన పోషకాల సహజ మూలం. ప్రతిరోజూ కొన్ని బాదంలను తినడం లేదా వాటిని మీ అల్పాహారంలో చేర్చడం వల్ల పోషకాహార పరంగా శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి. సహజంగా కరకరలాడే , రుచికరమైన మరియు బహుముఖ ప్రజ్ఞ కలిగిన బాదం ఎప్పుడైనా ఆస్వాదించడానికి అనుకూలమైన చిరుతిండి. వాస్తవానికి, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్



అథారిటీ ఆఫ్ ఇండియా (%ఖీూూ%%) కూడా క్రమం తప్పకుండా బాదం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుందని పేర్కొంది. మీ ఆహారంలో బాదంను చేర్చుకోవడం ఆరోగ్యంగా ఉండటానికి సరళమైన కానీ ప్రభావవంతమైన మార్గం!

సిట్రస్ పండ్లు: నారింజ, నిమ్మ, బత్తాయి మరియు ద్రాక్షపండు వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది తెల్ల రక్త కణాల ఉత్పత్తికి అవసరమైన పోషకం - ఇన్ఫెక్షన్ నుండి శరీరం యొక్క రక్షణకు ఇవి తోడ్పడతాయి. ఈ పండ్లను మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల విటమిన్ సి తీసుకోవడం పెరుగుతుంది, మీ రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది.

వెల్లుల్లి: వెల్లుల్లికి ఔషధ వినియోగంలో సుదీర్ఘ చరిత్ర ఉంది, దీనిలో అల్లిసిన్ అనే సహజ సమ్మేళనం కారణంగా యాంటీ బాక్టీరియల్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. మీ భోజనంలో వెల్లుల్లిని చేర్చుకోవడం వల్ల రుచిని జోడించడమే కాకుండా సూక్ష్మజీవులతో పోరాడటానికి కూడా సహాయపడుతుంది. రుచి మరియు ఆరోగ్యం కోసం కూరలు, సూప్లు, వేపుళ్ళు మరియు సాస్లకు తాజా తరిగిన వెల్లుల్లిని జోడించండి.

ఆకుకూరలు: పాలకూర, మునగాకు ఆకులు, తోటకూర ఆకులు, పుదీనా మరియు ఇతర ఆకుకూరలు రోగనిరోధకతలో కీలక పాత్ర పోషిస్తున్న విటమిన్లు మరియు యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటాయి. ఈ ఆకుకూరలలో విటమిన్లు ఏ , సి మరియు ఫోలేట్ ఉంటాయి, ఇవి ఆరోగ్యకరమైన రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మీ ఆహారంలో పోషకమైన మరియు రుచికరమైన తోడ్పాటు కోసం కూరలు, గ్రేవీలు, పప్పులు, సలాడ్లకు జోడించడం ద్వారా వివిధ రకాల ఆకుకూరలను మీ భోజనంలో

## ఉషా ఇంటర్నేషనల్ నుంచి
# భారీ ఎర్గో టిల్టింగ్ వెట్ గ్రైండర్



పర్ఫెక్ట్ పిండి తయారీ ఎప్పుడూ సులభం లేదా మరింత సమర్థవంతంగా లేదు! ఉషా ఇంటర్నేషనల్ రూపొందించిన కోలోసల్ ఎర్గో టిల్టింగ్ వెట్ గ్రైండర్ వంటగదిలో సౌలభ్యాన్ని పునర్నిర్వచించటానికి రూపొందించబడింది. ఇడ్లీ, దోస, అప్పాలు, ఉత్తప్పంలు మరియు మరిన్నో తయారీకి సరైన పిండిని పొందడానికి రోజువారీ పరిష్కారాన్ని అందిస్తోంది.

కోలోసల్ ఎర్గో దాని ప్రత్యేక లక్షణాలతో నిలుస్తుంది. డ్యూయల్ ఫ్లో బ్రేకర్లు 100% రాగి మోటారు మన్నిక, విశ్వసనీయత మరియు శక్తి సామర్థ్యానికి హామీ ఇస్తుంది, అయితే అత్యుత్తమ గ్రౌండింగ్ పనితీరును అందించేటప్పుడు తక్కువ శక్తిని వినియోగిస్తుంది. 105 డిగ్రీల వరకు వంగి ఉండే సులభమైన టిల్టింగ్ మెకానిజం, పిండిని తొలగించడం మరియు శుభ్రపరచడం అప్రయత్నంగా చేస్తుంది. దాని ఉన్నతమైన-గ్రేడ్ సహజ గ్రౌండింగ్ రాయి ప్రామాణికమైన రుచి మరియు ఆకృతిని అందిస్తుంది మరియు 2%a% ఫుడ్-గ్రేడ్ స్టెయిన్లెస్ స్టీల్ డ్రమ్ పరిశుభ్రత మరియు మన్నికను నిర్ధారిస్తుంది. 10-సంవత్సరాల మోటారు వారంటీ మరియు ఉచిత గృహ సేవతో, మీరు మనశ్శాంతికి హామీ ఇవ్వబడతారు.

ఇతర ముఖ్యాంశాలలో వేగంగా మరియు మెరుగైన గ్రౌండింగ్ కోసం హెవీ-డ్యూటీ హై టార్క్ మోటార్ (3.7 కిలోలు), భారీ లోడ్ల కింద మోటారు భద్రత కోసం రీసెట్ చేయగల ఓవర్లోడ్ ప్రొటెక్టర్ మరియు గ్రౌండింగ్ ప్రక్రియను సులభంగా వీక్షించడానికి బ్రేక్-రెసిస్టెంట్ పారదర్శక %a% మూత ఉన్నాయి. స్టెయిన్లెస్-స్టీల్ స్టాండ్ దృఢమైనది, రస్ట్ ప్రూఫ్ మరియు తేమతో కూడిన వాతావరణాలకు అనువైనది, అయితే ఎర్గోగ్రిప్ తో కూడిన 3-పిన్ ప్లగ్ మరియు 5000 సైకిల్స్ కోసం పరీక్షించబడిన స్విచ్ వంటి మెరుగైన భద్రతా లక్షణాలు గరిష్ట విశ్వసనీయతను అందిస్తాయి. దీని కాంపాక్ట్ క్షితిజ సమాంతర డిజైన్ వినియోగాన్ని మెరుగుపరిచేటప్పుడు స్థలాన్ని ఆదా చేస్తుంది. బహుముఖ ప్రజ్ఞను జోడించడానికి, గ్రైండర్ రెండు అదనపు ఉపకరణాలతో వస్తుంది: అప్రయత్నంగా పిండిని తయారు చేయడానికి ఒక అటా క్నీడర్ మరియు కొబ్బరి ఆధారిత వంటకాలకు అదనపు రుచులను జోడించడానికి కొబ్బరి తురుము.

కోలోసల్ ఎర్గో టిల్టింగ్ వెట్ గ్రైండర్ సాటిలేని సౌలభ్యం, కాంపాక్ట్నెస్ మరియు పనితీరును అందించడం ద్వారా ఆధునిక వంటశాలల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది. ప్రతిసారీ అసాధారణమైన ఫలితాలను వాగ్దానం చేసే ఈ క్రియాత్మకంగా ఉన్నతమైన ఉపకరణంతో మీ పాక అనుభవాన్ని అప్గ్రేడ్ చేయండి!

## ఆరోగ్యకరమైన జుట్టు పొందాలనే
# డైసన్ నుండి నిపుణుల చిట్కాలు



ఆరోగ్యకరమైన మరియు చక్కని జుత్తు మొదల్ల నుంచి మొదలవుతుంది. స్టైల్ ముఖ్య పాత్ర పోషించినప్పటికీ కూడా అందమైన జుత్తు కావాలి అంటే సరైన నిర్వహణ మరియు మాడు సంరక్షణ అవసరం అవి సరైన పరికరాలు వాడుక వల్ల జరుగుతుంది. వేడిని ఎక్కువ గా జుత్తు బహిర్గతం అవ్వడం వల్ల, మెకానికల్ ఒత్తిడి వల్ల మరియు రోజువారీ అలవాట్ల వల్ల మీ జుత్తు బలంగా మరియు ఆరోగ్యంగా ఉంటుంది. సరైన టెక్నిక్ లను అవలంబించడం మరియు సరిగ్గా ఎంపికలు చేయడం ద్వారా, మీ జుట్టును లోపలి నుండి రక్షించవచ్చు మరియు పోషించవచ్చు. ఆరోగ్యకరమైన జుట్టు అలవాట్లపై దృష్టి సారించి, రాబ్ స్మిత్, ఇన్-హౌస్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ మరియు అతని బృందం వేడి నష్టం నుంచి మీ జుట్టును రక్షించడానికి మరియు పోషించడంలో సహాయపడటానికి ఐదు చిట్కాలను పంచుకున్నారు.

"జుట్టు పై మా పరిశోధన లో నాణ్యత మరియు ఆరోగ్యకరమైన జుట్టు మధ్య సంబంధం ఉందని మాకు తెలుసు. స్కాల్ప్ కణజాలం వివిధ పొరలను కలిగి ఉంటుంది, బయటి పొర బాహ్య ఒత్తిళ్లకు వ్యతిరేకంగా అవరోధంగా పనిచేస్తుంది. కానీ స్కాల్ప్ దెబ్బతిన్నప్పుడు, తేమ నష్టం సంభవించవచ్చు" అని డైసన్ రీసెర్చ్ హెడ్ షాన్ లిమ్ చెప్పారు.డైసన్ సూపర్ సోనిక్ న్యూరల్ హెయిర్ డ్రయ్యర్ మాడు ని సురక్షితమైన స్థానంలో ఉంచుతుంది మరియు అది వేడి ని మరియు గాలి సెట్టింగ్ లను సర్దుబాటు చేసి మాడుకి నిరంతరం 55 డిగ్రీ ఉష్ణోగ్రత మాత్రమే తగిలేలా చేస్తుంది. ఇది స్కాల్ప్ యొక్క అవరోధ పనితీరును నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది మాడు ని రక్షించడానికి మరియు తేమ స్థాయిలను నిర్వహించడానికి ముఖ్యంగా ఉపయోగపడుతుంది. ఫలితంగా స్కాల్ప్ ఆరోగ్యాన్ని ప్రోత్సహించే సౌకర్యవంతమైన, సున్నితమైన, ఎండబెట్టే అనుభవాన్ని అందిస్తుంది.

# విక్కీ కౌశల్‌తో టాటా మోటార్స్ భాగస్వామ్యం

ముంబై, : భారతదేశ ప్రముఖ వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్ తన ప్యాసింజర్, ఎలక్ట్రిక్ వాహనాల శ్రేణి కోసం బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్తో అనుబంధాన్ని ప్రకటించింది. బహుముఖ ప్రజ్ఞావంతమైన పాత్రలు, మూస ధోరణులను అధిగమించడానికి అంకితభావానికి పేరుగాంచిన విక్కీ ప్రయాణం టాటా మోటార్స్ వినూ త్నత, శ్రేష్ఠత, పురోగతి విలువలతో సంపూర్ణంగా సరిపోతుంది.

విక్కీ తారపథానికి ఎదగడానికి పట్టుదల, ప్రామాణికత,



సవాలుతో కూడిన పాత్రలను పోషించాలనే సంకల్పం కారణమ య్యాయి – ఈ లక్షణాలు టాటా మోటార్స్ భవిష్యత్తును రూపొందించే దార్శనికతకు కూడా సరిగ్గా సరిపోతాయి. టాటా మోటార్స్ అనేది వాహనాల డిజైన్, పనితీరు, సాంకేతిక సరిహద్దులను ముందుకు నెట్టడం కొనసాగిస్తున్న నేపథ్యంలో, విక్కీ భాగస్వామ్యం మూస ధోరణులను అధిగమించడం వారికి గల ఉమ్మడి నిబద్ధతను నొక్కి చెబుతుంది.

ఉత్తేజకరమైన ఈ కొత్త అనుబంధాన్ని ప్రకటించిన సందర్భంగా టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ శ్రీ వివేక్ శ్రీవత్స మాట్లాడుతూ, "టాటా మోటార్స్, మేం నిరంతరం పరిమితులను అధిగమిస్తుంటాం. కొత్త శ్రేష్ఠ ప్రమాణాలను నిర్దేశిస్తున్నాం. ప్యాసింజర్, ఎలక్ట్రిక్ వాహన శ్రేణులన్నింటా పరివర్తనకు మేం నాయకత్వం వహిస్తున్నందున, విక్కీ కౌశల్ను స్వాగతించడానికి మేం గర్విస్తున్నాం. అతని విలువలు మా విలువలతో %-% ప్రామాణికత, సాను కూల సంచలనాలతో – సమానంగా ఉంటాయి. విక్కీ మరియు టాటా మోటార్స్ రెండూ భారతదేశంలో తిరుగులేని గర్వకారణాలను పంచుకుంటాయి. దేశంలోని అతిపెద్ద వాహన తయారీ సంస్థలలో ఒకటిగా, టాటా మోటార్స్ 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి కట్టుబడి ఉంది. విక్కీ కౌశల్ ప్రపంచవ్యాప్తంగా భారతీయ సినిమా,సంస్కృతికి ప్రాతినిధ్యం వహించడంలో అపారమైన ప్రఖ్యాతిని పొందినట్లే, మా సంస్థ భారతీయ వినియోగదారుల కోసం రూపొందించిన, ఇంజనీరింగ్ చేయబడిన ప్రపంచ స్థాయి వాహనాలను సృష్టిస్తుంది. మా బ్రాండ్ కీలకమైన వినూత్నతతో 'టేక్ ది కర్వ్' ప్రచార కార్యక్రమం తమ స్వంత మార్గాన్ని రూపొందించడానికి ఎంచుకున్న వ్యక్తుల వేడుక చేసుకునేలా చేస్తుంది. ఈ రకమైన అనుబంధాన్ని మా కొనుగోలుదారులు, విక్కీ కౌశల్ అతని అభిమానులు ఒకే విధంగా ఇష్టపడతారని మేం విశ్వసిస్తున్నాం" అని అన్నారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
25 మార్చి 2025


# ట్రంప్ బెదిరింపులు.. ముందస్తు ఎన్నికలకు కెనడా ప్రధాని పిలుపు



కెనడా: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన వాణిజ్య యుద్ధం, విలీన బెదిరింపుల నేపథ్యంలో కెనడా ప్రధాని మార్క్ కార్నీ సంచలన నిర్ణయం తీసుకున్నారు. బలమైన ఆధిక్యాన్ని సంపాదించడం కోసం ముందస్తు ఎన్నికలకు మార్క్ కార్నీ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 28న ముందస్తు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారి లిబరల్ పార్టీ ఆఫ్ కెనడా%% ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కన్జర్వేటివ్ పార్టీ ఆఫ్ కెనడాతో తలపడనుంది.
కెనడా ప్రధానిగా జస్టిన్ ట్రూడో వైదొలిగిన తర్వాత.. ప్రధానమంత్రి బాధ్యతలను ఆర్థిక నిపుణుడైన మార్క్ కార్నీ (60) మార్చి 14న బాధ్యతలు చేపట్టారు. అక్టోబర్‌లో ఎన్నికలు జరగాల్సి ఉండగా.. ట్రంప్ విధానాన్ని ఎదుర్కొనేందుకు ముందుగా మార్క్ కార్నీ ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. దీంతో ఏప్రిల్ 28న ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం కెనడాలో లిబరల్ పార్టీకి మెజార్టీ ఉన్నా.. బలమైన ప్రభుత్వం ఏర్పాటు దిశగా కార్నీ ఈ నిర్ణయం తీసుకున్నారు. పొరుగున ఉన్న కెనడాను అమెరికాలో 51వ రాష్ట్రంగా మారుస్తానని ట్రంప్ పదే పదే హెచ్చరిస్తున్నారు. ఈ బెదిరింపులను దృష్టిలో పెట్టుకుని మార్క్ కార్నీ ఈ ముందస్తు ఎన్నికలకు వెళ్లారు.
పార్లమెంట్‌ను రద్దు చేసి ఏప్రిల్ 28న ఎన్నికలు నిర్వహించాలని గవర్నర్ జనరల్‌ను అభ్యర్థించినట్లు కార్నీ తెలిపారు. ట్రంప్ ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో జరగనివ్వమన్నారు. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవాలంటే.. బలమైన ప్రభుత్వం అవసరం అని కార్నీ పేర్కొన్నారు.

# విద్యార్థి వీసాలకు అమెరికా కత్తెర..

## ■ 41శాతం దరఖాస్తుల తిరస్కరణ




వాషింగ్టన్ : విదేశాల్లో పైచదువులు చదవాలన్నది చాలామంది కల. అందులోనూ అమెరికాలో ఉన్నతవిద్య అభ్యసించేందుకు మరింత ఎక్కువ ఇష్టపడుతుంటారు. అలా చాలా దేశాల నుంచి ఏటా ఎంతోమంది విద్యార్థులు అగ్రరాజ్యానికి వెళ్తుంటారు. అయితే, గత కొంతకాలంగా ఈ విద్యార్థి వీసాల సంఖ్యకు అమెరికా సర్కారు భారీగా కత్తెర వేస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41శాతం వీసా దరఖాస్తులను తిరస్కరించింది. దశాబ్దం క్రితంతో పోలిస్తే ఎఫ్-1 వీసాల తిరస్కరణ దాదాపు రెట్టింపు కావడం గమనార్హం.
అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎఫ్-1 వీసాల కోసం 6.79 లక్షల దరఖాస్తులు రాగా.. ఇందులో 2.79 లక్షల (దాదాపు 41శాతం) దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు.
అంతకుముందు 2022-23 ఆర్థిక సంవత్సరంలో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షల (36శాతం) అప్లికేషన్లకు అధికారులు ఆమోదం తెలపలేదు. 2013-14 ఆర్థిక సంవత్సరంలో 7.69 లక్షల మంది విద్యార్థి వీసాల కోసం దరఖాస్తు చేసుకోగా.. 1.73లక్షల (23శాతం) అప్లికేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. నాటితో పోలిస్తే గతేడాది సంఖ్య దాదాపు రెట్టింపుగా ఉంది.
అయితే, దేశాలవారీగా తిరస్కరణకు గురైన వారి సంఖ్యను అమెరికా వెల్లడించలేదు. కానీ, గతేడాది డిసెంబరు 9 నాటి వరకు ఉన్న గణాంకాల ప్రకారం.. 2024 సంవత్సరం తొలి 9 నెలల్లో భారతీయ విద్యార్థులకు ఎఫ్-1 వీసాలు 38శాతం తగ్గినట్లు తెలిసింది. కొవిడ్ తర్వాత భారతీయ విద్యార్థులకు వీసాలు ఈ స్థాయిలో తగ్గడం ఇదే తొలిసారి.
బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ నెలవారీ నివేదికల డేటా ప్రకారం.. 2024 జనవరి నుంచి సెప్టెంబరు మధ్య 64 వేల మంది భారతీయ విద్యార్థులకు ఎఫ్-1 వీసాలను జారీ చేశారు. అంతకుముందు 2023 ఇదే సమయంలో ఈ సంఖ్య 1.03 లక్షలుగా ఉండటం గమనార్హం.
హెచ్1బీ వీసా వ్యవస్థలో మార్పులు.. పాత రికార్డులన్నీ తొలగింపు
ఏంటీ ఎఫ్-1 వీసా?
ఎఫ్-1 వీసా అనేది నాన్-ఇమిగ్రెంట్ వీసా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అమెరికాలో ఫుల్ టైమ్ విద్యను అభ్యసించేందుకు ఈ వీసా అనుమతినిస్తుంది. అగ్రరాజ్యంలోని విద్యా సంస్థలు ఏటా రెండుసార్లు ప్రవేశాలను అనుమతిస్తాయి. ఆగస్టు- డిసెంబర్ సెమిస్టర్ సమయంలోనే మన విద్యార్థులు అధికంగా వెళ్తుంటారు.

# జపాన్లో రెండు కార్చిచ్చుల బీభత్సం



టోక్యో: జపాన్లో రెండు కార్చిచ్చులు బీభత్సం సృష్టిస్తున్నాయి. దావానలం కారణంగా పదుల సంఖ్యలో ఇళ్లు, వేల సంఖ్యలో చెట్లు కాలి బూడిదయ్యాయి. వందల మంది ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. ఇవాహరి నగరంలోని ఎహిమ్ ప్రిఫెక్చర్లోని కొండవాలుపై ఉన్న చెట్లు.. ఓ కార్చిచ్చు కారణంగా కాలిపోతున్నాయి. హెలికాప్టర్ల ద్వారా మంటలను అదుపులోకి తెచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా యత్నిస్తున్నారు. మరోవైపు ఒకాయమా నగరంలో ఆదివారం చెలరేగిన మంటలతో పలు ఇళ్లు కాలి బూడిదయ్యాయి. ప్రభావిత ప్రాంతాల్లోని నివాసితులను అధికారులు ఖాళీ చేయించారు.

# బంగ్లాదేశ్లో ఏం జరుగుతుంది..?

### ఢాకాలో భారీగా ఆర్మీ..
### కీలక ఆదేశాలు జారీ చేసిన బంగ్లా ఆర్మీ చీఫ్..
### మహ్మద్ యూనస్పై తిరుగుబాటు..?



ఢాకా: బంగ్లాదేశ్లో పరిస్థితులు వేగంగా మారుతున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల కాలంలో తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మద్ యూనస్, బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ వకార్ ఉజ్ జమాన్ మధ్య తీవ్ర విభేదాలు తలెత్తినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే, ప్రస్తుతం రాజధాని ఢాకాలో విస్తృతంగా సైన్యం మోహరించింది. ఇది తిరుగుబాటు ఊహాగానాలను లేవనెత్తుతోంది. ఢాకాలో ఎప్పుడూ లేని విధంగా సైన్యం మోహరించడం చూస్తే ఏదో జరగబోతుందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బంగ్లా సైన్యం, బంగ్లాదేశ్ బోర్డర్ గార్డ్స్, పారామిలిటరీ బలగాలు మోహరించబడ్డాయి. వీటికి అదనంగా రాజధాని ఢాకాలో భద్రతను పటిష్టం చేయడానికి సమీప జిల్లాల నుంచి పోలీసు సిబ్బందిని సమీకరించారు. అయితే, ఇలా ఈ బలగాల మోహరింపు హిజ్బుత్-తహ్రీర్, ఇతర ప్రతిపక్ష గ్రూపులు పిలుపునిచ్చిన నిరసనల్లో ఎలాంటి హింస జరగకుండా నిరోధించడానికి అని పైకి చెబుతున్నారు.
అయితే, బంగ్లా దేశ్ ఆర్మీ చీఫ్ వకార్ ఇచ్చిన ఉత్తర్వు మాత్రం సందేహాలను మరింగతగా పెంచుతోంది. వకార్ రెండు కీలకమైన సైనిక కంటోన్మెంట్ల నుంచి దళాల కదలికలను ఆదేశించారు. రాబోయే కొద్ది రోజుల్లో సాయుధ వాహనాలు, సైనికులు ఢాకా చేరుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఘటైల్ కంటోన్మెంట్ పూర్తి హై అలర్ట్లో ఉంచారు. ఇది చూస్తే, సైన్యం నిరసనల నియంత్రణ కన్నా పెద్ద చర్యకు సిద్ధమవుతుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. భారత్తో సన్నిహిత సంబంధాలు, షేక్ హసీనాతో బంధుత్వం ఉన్న ఆర్మీ చీఫ్ వకార్ ఉజ్ జమాన్కి మహ్మద్ యూనస్తో పడటం లేదని తెలుస్తోంది. యూనస్ ఇస్లామిక్ శక్తులకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు పాకిస్తాన్తో చెలిమి చేయడం ఆర్మీ చీఫ్కి నచ్చడం లేదు. పాక్ ఐఎస్ఐ మద్దతు ఉన్న ఒక సైనిక జనరల్ సైన్యంలో తిరుగుబాటు తెచ్చి వకార్ని దించాలనే ప్రయత్నం చేయడం వంటి అంశాలు కూడా వకార్ని అలర్ట్ చేశాయి. షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్పై అణచివేత చర్యల్ని ఆయన వ్యతిరేకించారు. మహ్మద్ యూనస్కి బలమైన సందేశం ఇవ్వడానికి సైన్యాన్ని కదిలించినట్లు తెలుస్తోంది.

# తెలుగు రాష్ట్రాలలో వర్ష సూచన



గత కొద్దిరోజుల నుంచి వాతావరణంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వారం రోజుల ముందు వరకు ఎండలు దంచి కొట్టాయి. 40 డిగ్రీలకు పైనే ఎండలు పెట్టాయి. కానీ, ఇప్పుడు మాత్రం ఎండలు బాగా తగ్గాయి. అప్పుడప్పుడు వర్షాలు కూడా పడుతున్నాయి. అకాల వర్షాల కారణంగా రైతులు అల్లాడిపోతున్నారు. పంటనష్టం సంభవిస్తోంది. ఈ నేపథ్యంలోనే భారత వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే మూడు రోజులు తెలుగు రాష్ట్రాల్లో పలు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. అంతేకాదు.. తెలంగాణ వ్యాప్తంగా ఈ రోజు వర్షం పడే అవకాశం ఉందని వెల్లడించింది. అసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, వరంగల్, జనగామ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్తో పాటు మిగిలిన జిల్లాలకు కూడా ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాలు తగ్గిన తర్వాత మళ్లీ ఎండలు దంచికొడతాయని, 2-3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని అంది. ఉత్తర కోస్తా , యానాంలలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని తెలిపింది. రేపు, ఎల్లుండి పొడి వాతావరణం ఉంటుందని వెల్లడించింది. తర్వాతినుంచి ఎండలు మరింత పెరుగుతాయని పేర్కొంది. దక్షిణ కోస్తా, ఆంధ్రప్రదేశ్లలో ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. ఒకటి రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. తర్వాతినుంచి ఎండలు పెరుగుతాయి. ఇక, రాయలసీమలోనూ ఈ రోజు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. ఈదురుగాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది. రేపటి నుంచి ఎండలు రెండు, మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది. కాగా, అకాల వర్షాలు, వడగండ్ల వాన కారణంగా వివిధ జిల్లాల్లో జరిగిన పంటనష్టంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. వడగళ్ల వాన కారణంగా కడప, అనంతపురం, సత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోని 10 మండలాల్లో.. దాదాపు 40 గ్రామాల్లో పంటనష్టం జరిగిందని అధికారులు వివరించారు. తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలోని 13 గ్రామాల్లో 336 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు.

# నాగ్‌పూర్ అల్లర్ల నిందితుడి ఇళ్లు కూల్చివేత




నాగ్ పూర్ : నాగ్పుర్లో ఇటీవల చెలరేగిన హింసకు కారణమైన కీలక నిందితుడు ఫహీమ్ ఖాన్ కు చెందిన అక్రమ నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వం బుల్డోజర్ ఆపరేషన్ చేపట్టింది. సోమవారం ఉదయం అతడి రెండతస్థుల నివాసంతో పాటు మరికొన్ని అక్రమ నిర్మాణాలను నాగ్పుర్ మున్సిపల్శాఖ అధికారులు కూల్చివేశారు.
ఈ అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే నోటీసులు జారీ చేశామని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించినందు వల్ల వాటిని కూల్చివేశామన్నారు.
యశోధరనగర్ సంజయ్ బాగ్ కాలనీలో ఉన్న ఫహీమ్ ఇల్లు ఆయన తల్లి పేరున రిజిస్టరైనట్టు అధికారులు తెలిపారు. భవనానికి ఎటువంటి మంజూరు ప్రణాళిక లేదని, మొత్తం నిర్మాణం అనధికారికంగా జరిగిందని పేర్కొన్నారు. ఎంఆర్టీపీ చట్టం కింద కూల్చివేసినట్టు తెలిపారు. ఇక కూల్చివేత జరిగిన ప్రాంతంలో భారీగా పోలీసులు మోహరించారు. డ్రోన్లతో ఆ ప్రాంతంపై నిఘా పెట్టారు. బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ఎవరూ లోనికి రాకుండా చర్యలు తీసుకున్నారు.
మార్చి 17న నాగ్పుర్లో కొందరు మతపరమైన వ్యాఖ్యలు చేయడం వల్ల ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. మతపరమైన వస్తువులు దహనం చేసినట్లు కొంతమంది సామాజిక మాధ్యమాల వేదికగా తప్పుడు సమాచారాన్ని, వదంతులను వ్యాప్తి చేయడం వల్ల ఈ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఫహీమా న్ సహా ఆరుగురిపై దేశద్రోహం కేసును నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటి వరకు 200 మంది నిందితులను గుర్తించామని, మరో వెయ్యి మందిని సీసీటీవీ కెమెరాల ద్వారా గుర్తించే పనిలో ఉన్నామని ఓ సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. మరోవైపు, మహారాష్ట్రలోని శంభాజీనగర్ జిల్లా ఖుల్దాబాద్లో ఉన్న మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని ఇంతకుముందు పలు సంఘాలు ఆందోళన నిర్వహించాయి. దీంతో ఔరంగజేబు సమాధి వద్ద అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఔరంగజేబు స్మారకానికి ఇరువైపుల ఇనుప రేకులను, కంచెను ఏర్పాటు చేశారు.

# తమిళనాడులోకి జనసేన ఎంట్రీ ?



చెన్నై : దక్షిణాది రాష్ట్రాల్లో ఏ రాష్ట్ర నేతలతో లేని విధంగా తమిళ నేతలతో పవన్ ఆగ్రహంగా వ్యవహరిస్తుండడం అనుమానాలకు తావిచ్చింది. అయితే పవన్ తమిళనాడులో జనసేన విస్తరించాలన్న ఆలోచనతో ఇదంతా చేసినట్లు ప్రచారం ప్రారంభమైంది. అందుకు తగ్గట్టుగానే పవన్ సైతం ఈ విషయంలో క్లారిటీ ఇచ్చారు.
పవన్ కళ్యాణ్గ త కొద్ది రోజులుగా తమిళనాడులో సైతం హల్చల్ చేస్తున్నారు. పవన్ సనాతన ధర్మ పరిరక్షణకు బలమైన వ్యవస్థ కావాలని పోరాట బాట పట్టినప్పుడు తమిళనాడు నుంచి ఎక్కువగా విమర్శలు వచ్చాయి. తమిళ నేతలంతా పవన్ పై వ్యక్తిగత కామెంట్లకు సైతం దిగారు. నటుడు ప్రకాష్ రాజ్ అయితే బిజెపి అజెండా అంటూ అనుమానాలు కూడా వ్యక్తం చేశారు. మొన్నటికి మొన్న హిందీ భాష పై జరిగిన వివాదంలో కూడా పవన్ తమిళ నేతల తీరును తప్పు పట్టారు. అయితే దక్షిణాది రాష్ట్రాల్లో ఏ రాష్ట్ర నేతలతో లేని విధంగా తమిళ నేతలతో పవన్ ఆగ్రహంగా వ్యవహరిస్తుండడం అనుమానాలకు తావిచ్చింది. అయితే పవన్ తమిళనాడులో జనసేన విస్తరించాలన్న ఆలోచనతో ఇదంతా చేసినట్లు ప్రచారం ప్రారంభమైంది. అందుకు తగ్గట్టుగానే పవన్ సైతం ఈ విషయంలో క్లారిటీ ఇచ్చారు.

**తమిళ మీడియాకు ఇంటర్వ్యూ..**

ఇటీవల వరుసగా తమిళ నేతలతో జరుగుతున్న వివాదాల నేపథ్యంలో.. ఓ తమిళ టీవీ పవన్ కళ్యాణ్ ను ఇంటర్వ్యూ చేసింది. ఈ క్రమంలో తన జనసేన తమిళనాడులో విస్తరిస్తానని తేల్చి చెప్పారు పవన్ కళ్యాణ్. ఇటీవల పిఠాపురం జనసేన ఆవిర్భావ సభలో పవన్ హిందీ విషయంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే హిందీ భాషను తమపై బలవంతంగా రుద్దుతున్నారని తమిళనాడులో ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ తరుణంలో పవన్ చేసిన వ్యాఖ్యలు మిస్ ఫైర్ అయ్యాయి. ఈ క్రమంలో ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. హిందీ నిర్బంధంగా నేర్పించాలనే విధానానికి తాను కూడా వ్యతిరేకమని స్పష్టం చేశారు. తాను స్వచ్ఛందంగానే తమిళంతో పాటు హిందీని నేర్చుకున్నట్లు తెలిపారు.

**ఇంగ్లీష్ మాదిరిగానే హిందీ**

మరోవైపు పవన్ హిందీ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిటిష్ వారు తీసుకొచ్చిన ఇంగ్లీష్ భాష నేర్చుకోవడానికి లేని భయం.. దేశంలోని హిందీ భాష నేర్చుకునేందుకు ఎందుకని పవన్ ప్రశ్నించారు. నేతలు హిందీలో ప్రసంగాలు చేస్తుంటారు. కానీ హిందీని మాత్రం విమర్శిస్తుంటారని తప్పు పట్టారు పవన్. మరోవైపు తమిళనాడులో బిజెపి తప్పకుండా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు పవన్. రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చునని చెప్పారు. భవిష్యత్తులో తన జనసేన సైతం తమిళనాడులో విస్తరించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

**తమిళనాడులో పెరుగుతున్న అభిమానులు**

ఇటీవల జరుగుతున్న పరిణామాలతో తమిళనాడులో జనసేనను అభిమానించేవారు పెరుగుతున్నారు. తమిళనాడు రాజకీయాల్లో భిన్న పరిస్థితుల నేపథ్యంలో పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని సైతం జై కొట్టిన వారు ఉన్నారు. అందుకే పవన్ తాజాగా ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. జనసేన పార్టీకి తమిళనాడులో కూడా విపరీతమైన అభిమానులు ఉన్నారు. పవన్ కళ్యాణ్ ప్రసంగాలను తమిళనాడు వాసులు ఎక్కువగా వాచ్ చేస్తుంటారు. డబ్బులు అవసరం ఉన్నన్ని రోజులు నటిస్తానని కూడా చెప్పుకున్నారు పవన్ కళ్యాణ్. రాజకీయాలతో పాటు సమానంగా సినీ కెరీర్ కొనసాగుతుందని.. అదే సమయంలో వివిధ రాష్ట్రాల్లో జనసేన విస్తరించనునట్లు కూడా చెప్పారు పవన్.

# ఎంపీలకు భారీగా జీతాలు, అలవెన్స్‌ల పెంపు



న్యూఢిల్లీ : పార్లమెంట్ సభ్యుల(లోక్ సభ, రాజ్యసభ) జీతభత్యాలను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. ఈ గెజిట్ ఇప్పుడు విడుదలైనా.. 2023 ఏప్రిల్ 1 నాటి నుంచే వారి జీతాల పెంపు అమలులోకి వస్తుందని ప్రకటించింది. అంటే జీతాల పెంపుతోపాటు.. దాదాపు రెండేళ్ల అరియర్స్ ని కూడా ఎంపీలు అదనంగా అందుకోబోతున్నారనమాట.
ఇది కేవలం జీతంలో పెరుగుతల మాత్రమే ఇక రోజువారీ ఇచ్చే అలవెన్స్ 2వేల రూపాయలనుంచి 2500 రూపాయలకు పెంచారు. అంటే పెరిగిన జీతంతోపాటు అలవెన్స్ ని కూడా కలుపుకుంటే భారీగానే ఈ పెరుగుదల వర్తించబోతోంది.

**పెన్షన్లు కూడా..**

మాజీ ఎంపీలకు ఇస్తున్న పెన్షన్ ని కూడా కేంద్రం సవరించింది. ఇప్పటి వరకు మాజీ ఎంపీలకు నెలకు రూ.25వేలు ఇస్తుండగా ఇప్పుడు దాన్ని రూ.31వేలకు పెంచారు. మాజీ ఎంపీలలో కొందరికి పెన్షన్ భారీగా పెరగబోతోంది. ఒక దఫా పార్లమెంట్ సభ్యుడిగా పనిచేస్తే నెలకు రూ.31వేలు పెన్షన్ ఇస్తారు. అంతకు మించి ఆయన పని చేసిన ప్రతి సంవత్సరానికి అదనంగా రూ.2500 ఇస్తారు. గతంలో అదనపు సంవత్సరానికి లభించే మొత్తం రూ.2వేలుగా ఉండేది. ఇప్పుడు దాన్ని 2500 రూపాయలకు పెంచారు.

**అదనపు ప్రయోజనాలు..:**

ఇక పార్లమెంట్ సభ్యులకు జీత, భత్యాలతోపాటు మరికొన్ని అదనపు ప్రయోజనాలు కూడా ఉంటాయి. పార్లమెంట్ నియోజకవర్గ ఖర్చులకోసం నెలకు రూ.70వేలను అదనపు అలవెన్స్ గా ప్రభుత్వం మంజూరు చేస్తుంది. ఈ అలవెన్స్ తోపాటు ఎంపీ ఆఫీస్ నిర్వహణ కోసం కూడా భారీగానే నిధులిస్తుంది. ఆఫీస్ మెయింటెనెన్స్ ఇతరత్రా ఖర్చులకోసం నెలకు 60వేల రూపాయలు కేంద్రం ఇస్తుంది. అద్దె భత్యం గరిష్టంగా రూ.2 లక్షలుగా ఉంది. రవాణా భత్యం కూడా ఎంపీలకు ఇస్తారు. రోడ్డుపై ప్రయాణం చేస్తే కిలోమీటర్ కు 16 రూపాయల చొప్పున బిల్లులు పెట్టుకునే అవకాశం ఉంది. రైలులో ప్రయాణం చేయాలంటే ఫస్ట్ క్లాస్ ఏసీ కోచ్ లో ఉచిత ప్రయాణం ఎంపీలకు అందుబాటులో ఉంటుంది. ఏడాదిలో 34సార్లు ప్రభుత్వ ఖర్చుతో విమాన ప్రయాణం చేసే అవకాశం ఎంపీలకు ఉంది. ఇవి కాకుండా మెడికల్ అలవెన్స్ లు, ఉచిత విద్యుత్, ఉచిత తాగునీటి సౌకర్యం కూడా ఎంపీలకు ఉంటుంది. స్మార్ట్ ఫోన్లు వచ్చేసి కాల్స్, డేటా వ్యయం బాగా తగ్గినా కూడా ఎంపీలకు మాత్రం దానికి కూడా బిల్లులు పెట్టుకునే అవకాశం ఉంది. గతంలో ఇచ్చిన ఈ వెసులుబాటుని ఇంకా ప్రభుత్వం మార్చలేదు.

**చివరిగా 2018లో..**

ఎంపీలుగా తీసుకునే జీత భత్యాలతోపాటు కేబినెట్ మంత్రులు, సహాయ మంత్రులు, ప్రధానికి ఇతర ప్రత్యేక వెసులుబాట్లను కేంద్రం కల్పిస్తోంది. అదనపు అలవెన్స్ లు తీసుకునే అవకాశం వీరికి ఉంది. ఆదాయ పన్ను చట్టం 1961 ప్రకారం వ్యయ, ద్రవ్యోల్బణ సూచిక ఆధారంగా పార్లమెంట్ సభ్యుల జీతభత్యాలు పెంచారు. చివరిసారిగా ఎంపీల జీత భత్యాలను 2018లో పెంచారు. ఆ తర్వాత కరోనా ఇబ్బందులు, ఇతరత్రా వ్యవహారాలతో పెరుగుదలను వాయిదా వేసుకుంటూ వచ్చారు. చివరికి ఇప్పుడు ఎంపీల జీతాల పెంపుపై ప్రభుత్వం గెజిట్ విడుదల చేయడం విశేషం. అయితే ఈ పెంపుని 2023 ఏప్రిల్ నుంచి అమలు చేయడం మరో విశేషం.

# కేరళ బీజేపీ అధ్యక్షుడిగా రాజీవ్ చంద్రశేఖర్



తిరువనంతపురం: మాజీ కేంద్ర మంత్రి, టెక్నోక్రాట్ నుండి రాజకీయ నాయకుడిగా మారిన రాజీవ్ చంద్రశేఖర్ సోమవారం కేరళ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేరళలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు ఉద్దేశించి మాట్లాడుతూ.. కేరళలో బీజేపీ నేతృత్వంలోని కూటమిని విజయపథంలో నడిపించే బాధ్యత తనకు అప్పగించారని అన్నారు. ఈ లక్ష్యాన్ని సాధిస్తానని ఆయన ప్రతిజ్ఞ చేశారు. పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతూ.. ఈ బాధ్యతను స్వీకరించడం తనకు గర్వంగా ఉందని చెప్పారు. "నాకు ఈ బాధ్యతను అప్పగించినందుకు హైకమాండ్కు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా మరియు ఇతరులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని ఆయన పేర్కొన్నారు. పార్టీ కోసం ప్రాణాలను త్యాగం చేసిన మాజీ రాష్ట్ర అధ్యక్షులు, కార్యకర్తలకు కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు. వారి అంకితభావం తన భవిష్యత్ ప్రయాణంలో మార్గదర్శక శక్తిగా పనిచేస్తుందని రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు. కేరళలో బిజెపి ప్రభావం పెరుగుతున్న తరుణంలో ఇటీవలి లోక్సభ ఎన్నికలలో పార్టీ పనితీరుపై ప్రశంసలు కురిపించారు. "బిజెపి ఎల్లప్పుడూ కార్మికుల పార్టీ, భవిష్యత్తులో కూడా అలాగే ఉంటుంది" అని ఆయన అన్నారు. మరోవైపు.. కేరళలోని వామపక్ష ప్రభుత్వాన్ని విమర్శిస్తూ.. అప్పులపై ఆధారపడి రాష్ట్రం ఎంతకాలం మనుగడ సాగించగలదని ప్రశ్నించారు. "రాష్ట్రం రుణాలపై ఎక్కువగా ఆధారపడి ఉంది, విద్యార్థులు విదేశాలకు ఎందుకు వెళ్లాల్సి వస్తోంది, కొత్త చొరవలు ఎందుకు లేకపోవడం?" అనే అంశాలను ఆయన ప్రశ్నించారు. "కేరళ అభివృద్ధి స్తంభించిపోయింది. సవాళ్లు మిగిలి ఉన్నాయి, రాష్ట్రం స్థితిగతులు మార్చడమే బిజెపి లక్ష్యం. యువతకు అవకాశాలు లేకుండా ఉండటం అనేది పెద్ద సమస్య" అని రాజీవ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. కేరళలో పెట్టుబడులు ఆకర్షించడానికి, ఉపాధి అవకాశాలు సృష్టించడానికి బిజెపి కృషి చేస్తుందని ఆయన తెలిపారు. చంద్రశేఖర్ 60 ఏళ్ల వయస్సులో రెండు దశాబ్దాల రాజకీయ అనుభవంలో ఈ పదవి పొందారు. ఆయన ఎలక్ట్రానిక్స్, ఐటీ, నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత, జల్ శక్తి శాఖల కేంద్ర సహాయ మంత్రిగా పనిచేశారు. అలాగే.. ఆయన రాజ్యసభ సభ్యుడిగా కర్ణాటక నుండి మూడు పర్యాయాలు ఎన్నికయ్యారు. 2024 లోక్సభ ఎన్నికల్లో తిరువనంతపురం నుండి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేసిన చంద్రశేఖర్.. కాంగ్రెస్ నేత శశి థరూర్ చేతిలో 16,077 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

### జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం

# కొలీజియం కీలక నిర్ణయం



ఢిల్లీ: ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసం లో భారీఎత్తున నోట్ల కట్టలు బయటపడినట్లు వచ్చిన వార్తలు సంచలనం సృష్టించాయి. ఈ నేపథ్యంలో జస్టిస్ వర్మ వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన్ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫారసు చేసింది. దీనిపై కేంద్రం ఆమోదం లభించాక తుది ప్రకటన వెలువడనుంది. న్యాయమూర్తి అధికార నివాసంలో అగ్నిప్రమాదం జరగడంతో.. ఆర్పేందుకు వెళ్లిన సిబ్బందికి అనుకోకుండా అక్కడ భారీగా నోట్ల కట్టలు దర్శనమిచ్చినట్లు వార్తలు రావడంతో సుప్రీం కోర్టు కొలీజియం ఈ అంశంపై అత్యవసరంగా విచారణ ప్రారంభించింది. జస్టిస్ యశ్వంత్వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసే ప్రక్రియను ప్రారంభించినట్లు ఇదివరకే పేర్కొంది. అయితే ఆ నిర్ణయంపై కొలిజియం లోని కొందరు సభ్యుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. ఇదిలా ఉంటే.. ఈ రోజు ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ కీలక ప్రకటన చేసింది. ఆయనను న్యాయపర మైన విధులకు దూరంగా ఉంచుతూ నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు అది అమల్లో ఉంటుందని తెలిపింది. కానీ ఇంతలోనే కొలీజియం ఈ నిర్ణయం తీసుకుంది.

**అవి నోట్ల కట్టలే!** జస్టిస్ వర్మ మాత్రం తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. ఢిల్లీ హైకోర్టు సీజేకు ఇచ్చిన సమాధానంలో ఆయన ఈమేరకు స్పష్టం చేశారు. తాను గానీ, తన బంధువులు గానీ ఎటువంటి నోట్ల కట్టలను గదిలో ఉంచలేదని తెలిపారు. తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు జరిగిన కుట్రగా దీనిని పేర్కొన్నారు. తమ నగదు ఉపసంహరణలు బ్యాంకుల ద్వారానే జరుగుతాయని, తాము యూపీఐ యాప్లను వాడతామని, కార్డులతో లావాదేవీలు జరుపుతామని వివరించారు. తాము ఆ గదిని.. సాధారణంగా ఉపయోగంలో లేని ఫర్నిచర్, సీసాలు, క్రాకరీ, పరుపులు, కార్పెట్లు, పాత స్పీకర్లు, గార్డెన్ వస్తువులను ఉంచడానికి వాడతామని తెలిపారు. జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలను సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ మార్కండేయ కట్జు తోసిపుచ్చారు. మూడు తరాలుగా ఆయన కుటుంబం గురించి తనకు తెలుసని పేర్కొన్నారు.



# బలభద్రపురంలో 31న వైద్య బృందాలతో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

అమరావతి,24 మార్చి: తూర్పు గోదావరి జిల్లా బలభద్రపురం గ్రామంలో 31 వైద్య బృందాలతో సార్వత్రిక క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించడం జరుగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో అనపర్తి శాసన సభ్యులు బలభద్రపురంలో క్యాన్సర్ కేసులు అధికంగా నమోదు అవవడంతో పాటు మరణాలు కూడా సంభవిస్తున్నట్టు సభ దృష్టికి తెచ్చారని పేర్కొన్నారు. అందుకనుగుణంగా ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో సమగ్ర క్యాన్సర్ సర్వేను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈఅంశంపై సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆరోగ్య శాఖ ఇప్పటికే నవంబర్, 2024 నుండి నోటి, రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ చేసే సార్వత్రిక క్యాన్సర్ స్క్రీనింగ్‌ను నిర్వహిస్తోందని ఇప్పటికే 47% జనాభాను కవర్ చేయడం జరిగిందని తెలిపారు.బలభద్రపురం గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకై 31 వైద్య బృందాలను నియమించగా వారిలో బహుళ ప్రయోజన ఆరోగ్య కార్యకర్తలు (లు), సహాయక నర్సులు (లు), మరియు గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్తలు (లు) ఉన్నారు.వీరికి ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (లు) వైద్యులు మరియు కాకినాడ వైద్య కళాశాల,జిఎస్ఎల్ వైద్య కళాశాల నిపుణులు తగిన సహాయం అధిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం క్యాన్సర్ ఆందోళనకర స్థాయిలో లేదని కావున ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు.ఫింక్ రిబ్బన్ కార్యక్రమం ద్వారా క్యాన్సర్ పై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందని మంత్రి పేర్కన్నారు. బలభద్రపురం గ్రామంలో 3,500 గృహాలుండగా 10,800 మంది జనాభా ఉండగా వైద్య బృందాలు 2025 మార్చి 22 మరియు 23 తేదీలలో 8,830 మంది వ్యక్తులను కవర్ చేస్తూ 2,803 గృహాలను సర్వే చేయడం జరిగిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.ఈ సర్వే ద్వారా అనుమానిత క్యాన్సర్ కేసులను గుర్తించడం,గత మూడేళ్ళుగా క్యాన్సర్ వల్ల సంభవించిన మరణాలను నమోదు చేయడం వంటివి చేస్తున్నారన్నారు.

# రాష్ట్రంలో నీటి ఎద్దడి ఎదుర్కొందాం

● ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ అలెర్ట్స్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలి ● ముందస్తు జాగ్రత్తలతో వడదెబ్బ మరణాలు నివారించాలి ● పశువుల కోసం గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం ● పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలి...తాగునీరు అందుబాటులో ఉంచాలి ● వేసవి ప్రణాళికపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖలపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష



అమరావతి, మార్చి 24 : రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య కనిపించకుండా చూడాలని....అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేసవి ప్రణాళికపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై డిజాస్టర్ మేనేజ్మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం నిర్ధిష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

**పసుగ్రాసం కొరత లేకుండా చర్యలు**

ఎండల తీవ్రతపై ముందుగా వివిధ విభాగాల నుంచి సమాచారం తెప్పించి ప్రజలను అప్రమత్తం చేయాలని డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులకు సీఎం సూచించారు. ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ అలెర్ట్స్ ద్వారా ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియజేసి...వారు ఎండలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ముందస్తు జాగ్రత్తల ద్వారా వడదెబ్బ మరణాలు నివారించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. మార్కెట్లు, బస్‌స్టాండ్లు, కూలీ అడ్డాలు, ఇతర జన సమూహం ఉండే ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వ శాఖల పరంగా సహకారం అందించాలని సూచించారు. 2014-19 మధ్య కూడా ప్రజలకు ఉచితంగా ప్రభుత్వం తరుపున మజ్జిగ అందించామని....ఈసారి కూడా ఎండలు తీవ్రంగా ఉండే ప్రాంతాల్లో మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాయలసీమతో పాటు ప్రకాశం జిల్లాలో పశుగ్రాసం కొరతతో పాటు పశువులకు తాగునీరూ లభించని పరిస్థితి ఉంటుందని, ఇలాంటి ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పశువులకు నీరు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. కూటమి ప్రభుత్వం మనసున్న ప్రభుత్వం అనేది గుర్తెరిగి అధికారులు తమ ఆలోచనలను అమలు చేయాలని సీఎం అన్నారు. వేసవిలో పశువులు, పక్షుల దాహాన్ని తీర్చుకోడానికి ఇబ్బందులు పడకుండా సాధ్యమైనంత వరకు నీటి సదుపాయం కల్పించాలని అన్నారు.

**పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు**

పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని, తప్పనిసరిగా తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలు, కార్చిచ్చులపై అప్రమత్తంగా ఉండాలని, డ్రోన్లతో పర్యవేక్షించాలని సూచించారు. ఎవరైనా బాధ్యతా రాహిత్యంగా కార్చిచ్చుకు కారణం అయినట్లు తెలిస్తే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. అగ్నిప్రమాదాలు జరిగే అస్కారం ఉండేపరిశ్రమల్లో మరితం అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. మున్సిపాలిటీల్లో నీటి సమస్య పరిష్కారానికి అవసరమైన రూ.39 కోట్లు విడుదలకు కూడా సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నీటి లభ్యత పెంచేందుకు గ్రామాల్లో నరేగా ద్వారా ఫాం పాండ్స్ నిర్మాణం, చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు. అదే విధంగా వేసవిలో నరేగా కూలీలకు అదనపు పనిదినాలు మంజూరు చేయడంతో పాటు...వారికి పని ప్రాంతంలో నీళ్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల లోపు ఉపాధి హామీ కూలీలు పనులు ముగించుకుని ఇంటికి చేరుకునేలా చూడాలన్నారు. ప్రజలు, ఉపాధి కూలీలు, ప్రయాణికులు వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులకు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటలలోపు బయట ప్రాంతాల్లో పని అప్పగించకుండా చూడాలని సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో బెడ్లు, వైద్యులు, వడదెబ్బకు ట్రీట్మెంట్ అందించే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటి నుంచే దోమల నివారణ చర్యలు చేపట్టాలని...తద్వారా మారుమూల ప్రాంతాల ప్రజలు వ్యాధుల భారినపడకుండా చూడాలన్నారు. ఈ సమీక్షలో సీఎస్ విజయానంద్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు సబ్సిటీ రుణాలు అందిస్తున్న కూటమి ప్రభుత్వం



నూజివీడు,మార్చి:24 నూజివీడు మామిడికి మరింత ఇమేజ్ చేకూర్చి రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు నూజివీడు మార్కెట్ యార్డును 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయ నున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు మామిడికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, కానీ ఇటీవల కాలంలో నాణ్యమైన మామిడి దిగుబడి రాకపోవడంతో రైతులు ఆర్థికంగా ఎంతగానో నష్టపోతున్నారన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, రైతాంగ సంక్షేమానికి సబ్సిడీతో కూడిన పథకాలను అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం విస్మరించిన మామిడి పంటకు భీమా పథకాన్ని త్వరలో అమలు చేస్తామని మంత్రి చెప్పారు. నూజివీడు మామిడి ఇమేజ్ మరింత పెంచేందుకు నాణ్యమైన మామిడి పంట కు రైతులు కృషి చేయాలనీ మంత్రి పిలువునిచ్చారు. రాష్ట్ర మంత్రి లోకేష్ బాబు పాదయాత్రలో నూజివీడు ప్రాంతంలోని మామిడి రైతులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని, ఈ మేరకు మామిడి రైతుల సౌకర్యార్థం మార్కెట్ యార్డులో వివిధ మౌలిక సదుపాయాలను 30 కోట్ల రూపాయలతో ఏర్పాటుచేస్తున్నామని, వీటిని వినియోగించుకుని నాణ్యమైన మామిడి దిగుబడి అందించి నూజివీడు మామిడి ఇమేజ్ ను కాపాడుకోవలసిన బాధ్యత రైతులు, వ్యాపారులు, శాస్త్రవేత్తలపై ఉందన్నారు. నాణ్యమైన మామిడి దిగుబడికి తీసుకోవలసిన అవసరమైన చర్యలు, రైతులకు అవగాహన కలిగించేందుకు ఉద్యానవన, మార్కెటింగ్, మామిడి పరిశోధన శాస్త్రవేత్తలు, రైతులతో కలిసి కమిటీ నియమించి, మామిడి పంటకు అనుకూలమైన ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి నాణ్యమైన మామిడి దిగుబడికి భూసారం పెంచేలా తీసుకోవలసిన చర్యలు, నాణ్యమైన మామిడి ఉత్పత్తి విధానాలపై రైతులకు అవగాహన కలిగించి, నూజివీడు మామిడికి పూర్వవైభవం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. మామిడి పరిశోధన సంస్థ శాస్త్రజ్ఞులు రైతులకు ఉపయోగపడేలా మరిన్ని సూచనలు చేయవలసిన అవసరం ఉందన్నారు. మామిడి రైతుల ఆర్థికాభివృద్ధికి, పంటకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తానని, నాణ్యమైన మామిడిని విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవసరమైన ఎయిర్ కార్గో సేవలను కూడా రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు.

# ఉత్తరాంధ్రకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ!

● జార్జియా నేషనల్ యూనివర్సిటీ ఒప్పందం
● రూ.1,300 కోట్లు పెట్టుబడి పెట్టనున్న జిఎన్‌యూ
● మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంఓయూ




అమరావతి(24-3-2025): రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉత్తరాంధ్ర లో ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జార్జియా నేషనల్ యూనివర్సిటీ () ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ ()తో అవగాహన ఒప్పందం కుదిరింది. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో జిఎన్ యు, ఏపి ప్రభుత్వ ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం ఉత్తరాంధ్రలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ స్థాపించడానికి సుమారు రూ.1,300 కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఈ ఒప్పందంతో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందడంతోపాటు 500మందికి ఉపాధి లభిస్తుంది. అంతర్జాతీయ విశ్వవిద్యాలయ స్థాపనకు మద్దతుగా పెట్టుబడి, సాంకేతికత, ప్రణాళిక రూపకల్పన, ఎక్విప్ మెంట్ లలో బలాలను ఉపయోగించుకోవడం ఈ సహకారం లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... జార్జియన్ నేషనల్ యూనివర్సిటీతో ఈ ఒప్పందం మన విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతోపాటు ఏపీ విద్యారంగాన్ని ప్రపంచపటంలో నిలిపేందుకు దోహదపడుతుందని అన్నారు. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు అందుతాయని తెలిపారు. ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలన్న మా ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతకు ఈ ఒప్పందం నిదర్శనమని అన్నారు.రాష్ట్రంలో ఉన్నతవిద్య ప్రమాణాలను మెరుగుపర్చడం, గ్లోబల్ ఎక్స్‌పోజర్, పాఠ్యాంశాలను మెరుగుపర్చడం, అధునాతన విద్య, సాంకేతికలను అందించడం, పరిశోధన, నవీన ఆవిష్కరణలను ప్రోత్సహం చడం ఒప్పందం ప్రధాన లక్ష్యం. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ప్రోగ్రామ్ లలో ముఖ్యంగా టెక్నాలజీ, బిజినెస్, ఆరోగ్య హెల్త్ కేర్ లలో జిఎన్ యు నైపుణ్యాలను అందిస్తుంది. అధ్యాపకులు, విద్యార్థుల నడుమ నాలెడ్జి షేరింగ్ ను సులభతరం చేయడం, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు ప్రపంచ విద్యా వ్యవస్థల అభ్యసన విధానాలపై అవగాహన కల్పిస్తుంది. అంతర్జాతీయంగా ప్రస్తుత ట్రెండ్ కు అనుగుణంగా పాఠ్యాంశాలను ఆధునీకరించడం, మెరుగుపర్చడంతోపాటు ఏఐ వంటి రంగాల్లో ఉత్తమ పద్ధతులపై విద్యార్థులకు జిఎన్ యు శిక్షణ ఇస్తుంది. ఉమ్మడి పరిశోధన కార్యక్రమాలు, ఆవిష్కరణల ఆధారిత ప్రాజెక్టులకు అవకాశాలను కల్పిస్తుంది. రాష్ట్రంలో సాంకేతిక విద్య, పారిశ్రామిక పురోగతికి దోహదం పడుతుంది. వంటి ప్రపంచస్థాయి సంస్థలతో సంబంధాలు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పరిశ్రమ డిమాండ్లకు అనుగుణంగా నైపుణ్యాలు, అర్హతలతో కూడిన విద్యార్థులను సన్నద్ధం చేసి... జాతీయ, అంతర్జాతీయస్థాయి ఉపాధి అవకాశాలకు ఊతమిస్తుంది. 2002లో స్థాపించబడిన జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ జార్జియాలో అతిపెద్ద యూనివర్సిటీగా అవతరించడమేగాక, అంతర్జాతీయంగా పేరెన్నికగన్న డైనమిక్ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా ఉంది. 1,100 మందికి నైపుణ్యం కలిగిన అధ్యాపక సిబ్బందిని కలిగి ఉన్న ఈ యూనివర్సిటీలో విద్యనభ్యసించిన సుమారు 52,500 మంది పూర్వవిద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా వివిధరంగాల్లో స్థిరపడ్డారు. జిఎన్ యు ప్రపంచవ్యాప్తంగా పేరొందిన 4 ఇంటర్నేషనల్ అక్రిడిటేడెట్ ఫ్యాకల్టీ ప్రోగ్రామ్స్ తోపాటు పలు అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీల కొలాబరేషన్ కలిగి ఉంది. ఫండింగ్ తో కూడిన ఇంటర్నేషనల్ ఎక్స్చేంజి ప్రోగ్రామ్ లను కూడా నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో జిఎన్ యు వ్యవస్థాపకుడు, రెక్టార్ డాక్టర్ గియా కావ్టెలిష్విలి, విద్యావ్యవహారాల వైస్ రెక్టార్ ప్రొఫెసర్ జార్జ్ గవ్తాడ్జే, అడ్మినిస్ట్రేటివ్ ఎఫైర్స్ వైస్ రెక్టార్ డాక్టర్ గొడెర్జి బుచాష్విలి, ఫైనాన్స్ అండ్ రిసోర్సెస్ వైస్ రెక్టార్ లెవాన్ కలందరిష్విలి, ఇండియా ఆపరేషన్స్ అండ్ అడ్మిషన్స్ డైరక్టర్ జొన్నలగడ్డ వివేకానంద మూర్తి, ఆత్మీయ ఎడ్యుకేషన్ ఫౌండర్, చైర్మన్ ష్మిక్ వాఫేలా, సిఇఓ చిరాగ్ వాఫేలా, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీ కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్త, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులకు భరోసా కల్పిస్తాం

● విజయవాడలో కొత్త అదనపు వినియోగదారుల ఫోరం బెంచ్ ప్రారంభం ● విస్తృతంగా వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తాం ● రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్




అమరావతి, మార్చి 24 : వినియోగదారుల హక్కులకు రక్షణ, భరోసా కల్పించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ ల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ సిటీ సివిల్ కోర్టు సెంటర్ లో వినియోగదారుల కమిషన్ రెండో అదనపు బెంచ్ ను సోమవారం బెజవాడ బార్ అసోసియేషన్ భవనం రెండో అంతస్థులో మంత్రి నాదెండ్ల మనోహర్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్, ఫోరం చైర్మన్, బెజవాడ బార్ అసోషియేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాణ్యతలేని సరుకులు, కాలం చెల్లిన వస్తువులు అమ్ముతూ వినియోగదారులను మోసం చేసే వారిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడలో వినియోగదారుల హక్కులకు వేదికగా ఈ అదనపు బెంచ్ పనిచేస్తుందన్నారు. అంతేకాకుండా వినియోగదారులకు తగిన సమాచారం అందించడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పిస్తామన్నారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వినియోగదారుల ఫోరం కేసుల పరిష్కారం మరియు వినియోగదారులకు పరిహారం అందించడంలో చాలా ముందుందన్నారు.

రాష్ట్రంలో 1,33,736 కేసులు వినియోగదారుల ఫోరంలో నమోదు చేస్తే చాలా వరకు వాటిని పరష్కరించడం జరిగిందన్నారు. వినియోగదారుల జిల్లా ఫోరం లో రూ. 50 లక్షల విలువ వరకు, రాష్ట్ర ఫోరంలో రూ. 2 కోట్ల విలువ వరకు కేసులు నమోదు చేయవచ్చన్నారు. వినియోగదారుడే రాజు అని, ప్రజలు ఎవర్ని చూసి భయపడాల్సిన అవసరం లేదన్నారు. కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లాలన్నారు. దేశంలో మొదటిసారి రాష్ట్రంలో డిజిటల్ క్యాంపెయిన్ ను స్కూల్స్, కాలేజీల్లో ప్రచారం చేస్తామన్నారు. వినియోగదారుల హక్కులపై విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు. మచిలీపట్నం వెళ్లాలంటే వినియోగదారులకు గతంలో చాలా ఇబ్బందిగా ఉండేదన్నారు.

ఇప్పుడు విజయవాడలో వినియోగదారుల హక్కుల కోసం అదనపు బెంచ్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ వినియోగదారుల హక్కులను కాపాడటంలో ముందుంటుందన్నారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్, విజయవాడ వినియోగదారుల అదనపు బెంచ్ ఫోరం ఛైర్మన్ సిహెచ్. కిషోర్, సభ్యులు కె.శశికళ, బెజవాడ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అరిగల శివ రామ ప్రసాద్, అధ్యక్షులు కె. చంద్రమౌళి, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుల సీహెచ్. అజయ్ కుమార్, బెజవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సోము కృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రి అప్పన్న సన్నిధిలో మంత్రి కందుల దుర్గేష్

● ఏప్రిల్ 30న జరిగే స్వామి చందనోత్సవం నాటికి ప్రసాద్ స్కీం ద్వారా చేపట్టిన ఆలయ అభివృద్ధి పనులు పూర్తిచేయాలని ఆదేశాలు జారీ ● భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం



సింహాచలం: రాష్ట్రంలో ప్రసిద్ధి పొందిన నవనారసింహ క్షేత్రాల్లో ఒకటైన సింహాచల శ్రీ వరాహ స్వామి ఆధ్యాత్మిక క్షేత్రాన్ని కూటమి ప్రభుత్వం మరింత అభివృద్ధి చేస్తోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం విశాఖ పర్యటనలో భాగంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రసిద్ధ సింహాచలం క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం ద్వారా చేపడుతున్న ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏపీ పర్యాటకాభివృద్ధికి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నుండి మంచి సపోర్ట్ ఉందని తెలుపుతూ పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడవద్దని కాంట్రాక్టర్లకు, అధికారులకు సూచించారు.సకాలంలో ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశిం చారు.నాణ్యత విషయంలో పొరపాట్లు దొర్లితే సహించేది లేదని హెచ్చరి ంచారు. ఏప్రిల్ చివర్లో జరిగే చందనోత్సవం కార్యక్రమానికి క్యూ లైన్ పనులు, టాయి లెట్స్, బాత్ రూమ్స్ తదితర పనులు పూర్తి చేయగలిగితే భక్తుల తాకిడిని నియంత్రించ వచ్చన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. మే నాటికి పనులు పూర్తి చేసి భక్తులకు పూర్తిగా వినియోగంలోకి తీసుకురావాలని తెలి పారు. గతం లో సింహాచలం దర్శనానికి వచ్చే భక్తులు కేవలం దర్శనం మాత్రమే చూసుకొని వెనుదిరిగేవారన్నారు. చుట్టు ప్రక్కల ప్రాంతాలను చూసేందుకు అవసరమైన వసతులు ఉండేవి కావన్నారు. ప్రస్తుతం సింహాచలంకు వచ్చే భక్తులు దర్శనంతో పాటు నాలుగైదు రోజులు ఉండి చుట్టు ప్రక్కల ప్రదేశాలను చూసే విధంగా టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేసి హోటల్స్, ఇతర మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. విశాఖలో బీచ్, అడ్వెంచర్, ఎకో, క్రూయిజ్ టూరిజం ప్రక్రియలను పర్యాటకులు అనుభవించేలా చర్యలు తీసుకుం టు న్నామ న్నారు. లంబసి ంగిలో మంచి రిసార్ట్స లు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. బొర్రా గుహలను మరింత అభివృద్ధి చేస్తున్నామన్నారు. పదుల సంఖ్యలో థీమాటిక్ అప్రోచ్ లతో ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రస్తుతమున్న ప్రసాద్ స్కీంలో క్యూ కాంప్లెక్స్, ఫెసిలిటేషన్ సెంటర్ ద్వారా బట్టలు మార్చుకునే గదులు,స్నానాలు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. వసతి కల్పన ఇందులో పొందుపరచలేదన్నారు. భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు అవసరమైన కెఫ్టేరియా ఉందన్నారు. భవిష్యత్ లో వేరే స్కీం లో వసతి సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రసాద్ స్కీం నిధుల విషయంలో ప్రభుత్వాల మార్పుతో, పనుల ప్రదేశాల మార్పు వల్ల కొంత జాప్యం జరిగిందన్నారు. నిధుల రాక కోసం పనులు పూర్తి చేసినట్లుగా యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. నిధుల విడుదలకు ఏ ఇబ్బందిలేదన్నారు.


## తెలంగాణ ప్రభుత్వము

రెవిన్యు (భూసేకరణ) శాఖ
(తెలంగాణ సవరణ చట్టం 2016 లోని ఛాప్టర్ III లోని 10ఎ అనుసరించి)
(చట్టంలోని సెక్షన్ - 11 క్రింద దీనిలో 10ఎ మినహాయింపు కలదు)
(నిబంధన 6/12 చూడుము)
ఫారం-6
ప్రాథమిక ప్రకటన

గెజిట్ నెం. 4/2024 తేది: 21-03-2025
జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి ఫైలు నెం.
ఫైల్ నెం. జి/443/2025 తేది: 21-03-2025
ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే), యాదాద్రి
భువనగిరి ఫైల్ నెం. సి/424/2017 తేది: 30-01-2025

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మర్రిపడిగ గ్రామములో విస్తీర్ణం ఎ.4.16గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం JCRDLIS-Phase-III Package-VII of 14R of L2 of Main Canal of Distributory System of Nawabpeta Reservoir నిర్మాణములో దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.

ప్రభుత్వము ఉత్తర్వుల నెం.63 I&CAD (LA.R&R/A2) శాఖ తేది: 29-07-2017 ద్వారా JCRDLIS-Phase- III Package-VII of 14R of L2 of Main Canal of Distributory System of Nawabpeta Reservoir కొరకు భూసేకరణ నష్టపరిహారం మరియు పునరుపాది కల్పన (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం-2013 లోని ఛాప్టర్-II (సామాజిక ప్రభావ లెక్కింపు అధ్యయనం) మరియు ఛాప్టర్-III (ఆహార భద్రత పరిరక్షణ) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

కావున, పైన తెలిపిన ప్రయోజనార్థం ప్రయోజనార్థం JCRDLIS-Phase-III Package-VII of 14R of L2 of Main Canal of Distributory System of Nawabpeta Reservoir నిర్మాణ నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండలం మర్రిపడిగ గ్రామములో విస్తీర్ణం ఎ.4.16గుంటల భూమి యొక్క వివరములు ఈ దిగువ చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

షెడ్యూల్

గ్రామము : మర్రిపడిగ మండలము : గుండాల జిల్లా: యాదాద్రి భువనగిరి.

| సర్వే నెం. విస్తీర్ణం | భూమి రకం (ఖుష్కి/తరి) (పట్టా/ప్రభుత్వ ఇనాం) | పట్టాదారుని పేరు తండ్రి/భర్త పేరు | అనుభవదారుని తండ్రి/భర్త పేరు | భూసేకరణ చేయు విస్తీర్ణం | చెట్లు రకం/ నిర్మాణం రకం |
|---|---|---|---|---|---|
| 33/ 0.30 | ఖుష్కి పట్టా | బుక్క రాములు తండ్రి రాజయ్య | బుక్క రాములు తండ్రి రాజయ్య | 0.30 | - |
| 44/ 0.01 | ఖుష్కి పట్టా | రోడ్ | రోడ్ | 0.01 | - |
| 56/ 0.08 | ఖుష్కి పట్టా | కొండెబోయిన యాదయ్య తండ్రి రామయ్య | కొండెబోయిన యాదయ్య తండ్రి రామయ్య | 0.08 | - |
| 68/ 0.34 | ఖుష్కి అసైండ్ పట్టా | ఉడుత మల్లయ్య తండ్రి రామస్వామి | ఉడుత మల్లయ్య తండ్రి రామస్వామి | 0.04 | - |
| | | పొర్ల పద్మ పద్మ తండ్రి రాంచంద్రు | పొర్ల పద్మ పద్మ తండ్రి రాంచంద్రు | 0.11 | - |
| | | వల్లన నారాయణ తండ్రి సిద్దయ్య | వల్లన నారాయణ తండ్రి సిద్దయ్య | 0.14 1/2 | - |
| | | మాధడి వంశీ కృష్ణ రెడ్డి తండ్రి సంయుక్త రెడ్డి | మాధడి వంశీ కృష్ణ రెడ్డి తండ్రి సంయుక్త రెడ్డి | 0.04 1/2 | - |
| 70/ 0.09 | ఖుష్కి పట్టా | బొంగు యాదయ్య తండ్రి ఆయిలయ్య | బొంగు యాదయ్య తండ్రి ఆయిలయ్య | 0.09 | - |
| 72/ 0.02 | ఖుష్కి పట్టా | ఊసుత సోమలక్ష్మి భర్త యాదయ్య | ఊసుత సోమలక్ష్మి భర్త యాదయ్య | 0.02 | - |
| 185/ 0.23 | ఖుష్కి పట్టా | మాధడి వంశీ కృష్ణ రెడ్డి తండ్రి సంయుక్త రెడ్డి | మాధడి వంశీ కృష్ణ రెడ్డి తండ్రి సంయుక్త రెడ్డి | 0.23 | - |
| 186/ 1.21 | ఖుష్కి పట్టా | మాధడి వంశీ కృష్ణ రెడ్డి తండ్రి సంయుక్త రెడ్డి | మాధడి వంశీ కృష్ణ రెడ్డి తండ్రి సంయుక్త రెడ్డి | 0.21 | - |
| 191/ 0.08 | ఖుష్కి పట్టా | కొలిపాక సోమక్క భర్త మల్లయ్య | కొలిపాక సోమక్క భర్త మల్లయ్య | 0.08 | - |
| | | | మొత్తం: | 4.16 | |

భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11 (1) యొక్క నిబంధనలను అనుసరించి సంబధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకుగాను ఈ ప్రకటన జారీ చేయడమైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పని వేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసే), విభాగము-2, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి నోటిఫికేషనులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు / తాకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సదరు చట్టంలోని సెక్షన్ (15) అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏవైనా అభ్యంతరాలుగానీ, ఆక్షేపణలుగానీ ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా, పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితులయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి 60 (అరవై) దినములలోపు జిల్లా కలెక్టరు/అధీకృత అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/ ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే) ఆర్.అండ్ ఆర్, విభాగము - 2, ఇరిగేషన్ ప్రాజెక్టు, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/ జాయింట్ కలెక్టర్ యాదాద్రి భువనగిరి
సం/ జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR.Ro.No.822/LA-PP/ADVT/PUB/2024-25



## రక్షణ దళాల కాళ్ల క్రింద

# మావోల మందుపాతర

### 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని అంతం చేస్తామన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా

### 120 మంది మావోయిస్టులు ఎన్కౌంటర్లలో మృతి చెందినా తగ్గని నక్సల్స్

**దేశంలో 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని అంతం చెయ్యాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇచ్చిన లక్ష్యాన్ని నెరవేర్చేందుకు భద్రతా దళాలు ఆపరేషన్ లను ఉధృతం చేశాయి. గత మూడు నెలల వ్యవధి లోనే దాదాపు 120 మంది మావోయిస్టులు వేర్వేరు ఎన్కౌంటర్ లలో మృతి చెందారు. అయితే, యాంటీ నక్సల్స్ ఆపరేషన్ల వేళ రక్షణ దళాలకు మందుపాతరలు సవాల్ గా మారు తున్నాయి. ఇటీవల కాలంలో ఛత్తీస్గఢ్ లో ఐఈడీ పేలుళ్లు, స్వాధీనం ఘటనలు పెరిగాయి. మరోవైపు సిగ్నల్స్ ద్వారా దూరం నుంచి పేల్చగల రిమోట్ కంట్రోల్డ్ ఐఈడీలూ లభ్యమవుతుండటం కలవరం రేపుతోంది.**



వేసవి కాలంలో అటవీ ప్రాంతాల్లో మావోయిస్టులకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే అవకాశాలు ఉండటంతో ఇదే అదనుగా వారు ఉండే ప్రాంతాలకు దగ్గరగా క్యాంపులు ఏర్పాటు చేసుకుంటూ ఏరివేత చేపట్టాలని భద్రతా సిబ్బంది భావిస్తున్నారు. మావోయిస్టుల సంఖ్య చాలా వరకు తగ్గడంతో నేరుగా పోరాడకుండా మందుపాతరలతో వారు పోలీసులకు సవాలు విసు–రుతున్నారు. అధికారిక గణాంకాల ప్రకారం గతేడాది ఛత్తీస్గఢ్లో మందుపాతరలకు సంబంధించి 78 పేలుళ్లు, స్వాధీనం ఘటనలు నమోదయ్యాయి. ఈ ఏడాదిలో మార్చి మధ్య నాటికే ఈ సంఖ్య 100 దాటింది. 2020–22లో సెక్యూరిటీ క్యాంపులకు 3–7 కిలోమీటర్ల పరిధిలో ఐఈడీలు లభ్యమయ్యేవని, 2023–24 మధ్యకాలంలో అవి మూడు కిలోమీటర్లలోపే వెలుగుచూస్తున్నట్లు ఓ నివేదికలో వెల్లడైంది. 2020–21తో పోలిస్తే 2022–24లో ఈ తరహా ఘటనలు 25 శాతం పెరిగాయని తేలింది. గతేడాది కాలంలో ఛత్తీస్గఢ్, ఝార ండ్లలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 70కుపైగా కొత్త ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్ %ఖీూదీ%లు ఏర్పాటయ్యాయి. వీటి సంఖ్య పెరిగిన కొద్దీ ఐఈడీ ఘటనలూ పెరుగుతున్నట్లు ఓ అధికారి వెల్లడించారు.
ఇటీవల కాలంలో రిమోట్ కంట్రోల్డ్ ఐఈడీల ముప్పు ఆందోళనకరంగా మారింది. గతవారం ఛత్తీస్గఢ్లోని బీజాపుర్ జిల్లాలో సీఆర్పీఎఫ్ క్యాంప్ సమీపంలో 5 కిలోల పేలుడు పదార్థం వెలుగుచూడటం కలకలం రేపింది. బాంబు వద్ద రెండు ఖాళీ బీరు సీసాలతోపాటు దూరం నుంచి పేల్చేందుకు వీలుగా సమీపంలోని ఓ చెట్టు కింద వైర్తో అనుసంధానమై ఉన్న చిన్న యాంటెన్నా కూడా లభ్యమైంది. ఈ ఏడాది జనవరిలో బీజాపుర్ జిల్లాలోనే ఓ వంతెన కింద తొలిసారి ఈ తరహా ఐఈడీని సీఆర్పీఎఫ్ స్వాధీనం చేసుకుంది. అది 50 కిలోల మేర ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఆర్సీఐఈడీల వాడకం పెరిగే అవకాశం ఉందని అంచనా వేశారు. సాధారణ మందుపాతరలతో పోలిస్తే దూరం నుంచి వీటిని పేల్చే వీలుండటంతో మరింత ప్రమాదకరమని హెచ్చరించారు.

అధికారిక గణాంకాల ప్రకారం గతేడాది ఛత్తీస్గఢ్లో మందు–పాతరలకు సంబంధించి 78 పేలుళ్లు, స్వాధీనం ఘటనలు నమోదయ్యాయి. ఈ ఏడాదిలో మార్చి మధ్య నాటికే ఈ సంఖ్య 100 దాటింది. 2020–22లో సెక్యూరిటీ క్యాంపులకు 3–7 కిలోమీటర్ల పరిధిలో ఐఈడీలు లభ్యమయ్యేవని, 2023–24 మధ్యకాలంలో అవి మూడు కిలోమీటర్లలోపే వెలుగుచూస్తున్నట్లు ఓ నివేదికలో వెల్లడైంది. 2020–21తో పోలిస్తే 2022–24లో ఈ తరహా ఘటనలు 25 శాతం పెరిగాయని తేలింది. గత ఏడాది కాలంలో ఛత్తీస్గఢ్, ఝార ండ్లలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో 70కుపైగా కొత్త ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్ (ఎఫ్ఓబీ)లు ఏర్పాటయ్యాయి. వీటి సంఖ్య పెరిగిన కొద్దీ ఐఈడీ ఘటనలూ పెరుగుతున్నట్లు ఓ అధికారి వెల్లడించారు.

### ఆర్సీఐఈడీల ముప్పు..!

ఇటీవల కాలంలో 'ఆర్సీఐఈడీ'ల ముప్పు ఆందోళనకరంగా మారింది. గతవారం ఛత్తీస్గఢ్లోని బీజాపుర్ జిల్లాలో సీఆర్పీఎఫ్ క్యాంప్ సమీపంలో 5 కిలోల పేలుడు పదార్థం వెలుగుచూడటం కలకలం రేపింది. బాంబు వద్ద రెండు ఖాళీ గాజు సీసాలతోపాటు దూరం నుంచి పేల్చేందుకు వీలుగా సమీపంలోని ఓ చెట్టు కింద వైర్తో అనుసంధానమై ఉన్న చిన్న యాంటెన్నా కూడా లభ్యమైంది. ఈ ఏడాది జనవరిలో బీజాపుర్ జిల్లాలోనే ఓ వంతెన కింద తొలిసారి ఈ తరహా ఐఈడీని సీఆర్పీఎఫ్ స్వాధీనం చేసుకుంది. ఆర్సీఐఈడీల వాడకం పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. సాధారణ మందుపాతరలతో పోలిస్తే.. దూరం నుంచి వీటిని పేల్చే వీలుండటంతో మరింత ప్రమాదకరమని హెచ్చరించారు.

### రక్షణ దళాలకు "హై అలర్ట్"

మావోయిస్టుల టీసీవోసీ (టాక్టికల్ కౌంటర్ అఫెన్సివ్ క్యాంపెయిన్) సమీపిస్తున్న నేపథ్యంలో.. ఛత్తీస్గఢ్, ఝార ండ్లలో ఐఈడీ దాడుల విషయంలో రక్షణ దళాలకు "హై అలర్ట్" జారీ చేసినట్లు ఓ అధికారి తెలిపారు. వేసవిలో అడవి పరిస్థితులను అనుకూలంగా మలచుకుని భద్రతాదళాలపై దాడులు చేసేందుకు మావోయిస్టులు టీసీవోసీ చేపడతారు. "మావోయిస్టులను నిర్మూలించాలన్న టార్గెట్కు అనుగుణంగా బలగాలు పనిచేస్తున్నాయి. ముఖ్యంగా బస్తర్లోని మారుమూల ప్రాంతాలకూ చొచ్చుకెళ్తున్నాయి. కొత్త క్యాంపులు ఏర్పాటు చేస్తున్నాయి. మరోవైపు.. ఆయుధాల కొరతతో మావోయిస్టులు ప్రత్యక్ష దాడులకు వెనుకంజ వేస్తున్నారు. బలగాలకు భారీ నష్టం చేకూర్చే లక్ష్యంతో మందుపాతరల మార్గాన్ని ఎంచుకుంటున్నారు" అని ఓ అధికారి తెలిపారు.

### నిన్న కాక మొన్న

: చత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా భూపాలపట్నం నేషనల్ హైవేపై గొర్లనాల వద్ద పోలీసుల పికప్ వాహనాన్ని ఆదివారం సాయంత్రం మావోయిస్టులు మందుపాతరతో పేల్చారు. అయితే వాహనం ముందుకు వెళ్లిన తర్వాత మందుపాతర పేలడంతో పెను ప్రమాదం తప్పగా.. ఇద్దరు జవాన్లు స్వల్పంగా గాయపడ్డారు. మందుపాతర పేల్చిన అనంతరం నక్సల్స్ కాల్పులు జరపడంతో అలర్ట్ అయిన జవాన్లు సైతం ఎదురుకాల్పులు జరిపారు. దీంతో నక్సల్స్ అడవిలోకి పారిపోయారు. తర్వాత గాయపడిన జవాన్లను బీజాపూర్ హాస్పిటల్కు తరలించారు. విషయం తెలుసుకున్న వెంటనే బీజాపూర్ ఎస్పీ జితేంద్రయాదవ్ అదనపు బలగాలను సంఘటనా స్థలానికి తరలించారు. జవాన్లను సురక్షితంగా సమీప బేస్ క్యాంప్నకు తీసుకొచ్చారు.

### బీజాపూర్ జిల్లాలో పట్టివేత

భద్రత బలగాల వరుస దాడులతో తీవ్రంగా నష్టపోతున్న మావోయిస్టు పార్టీ ప్రతీకారం తీర్చుకునేందుకు భారీ స్కెచ్ వేసింది. భద్రత బలగాలను మట్టుబెట్టేందుకు భారీ మందుపాతరను ఏర్పాటు చేసింది. భద్రత బలగాలు దానిని గుర్తించి నిర్వీర్యం చేయడంతో మావోయిస్టుల స్కెచ్ బయట పడింది. ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో గల బాసగూడ నంచి ఆవపల్లికి మార్గంలో గల నేషనల్ హైవేపై గల కల్వర్టు కింద ఈ మందుపాతర లభ్యమైంది. దీనిని ముందే గుర్తించి నిర్వీర్యం చేయడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానిక పోలీసులతో పాటు భద్రత దళాలు ఊపిరి పీల్చుకున్నాయి.

## తొమ్మిది మంది జవాన్లు మృతి



ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు ఘాటుకానికి పాల్పడ్డారు. ఇందులో భాగంగా.. కుత్రు అటవీ ప్రాంతంలో 15 మంది భద్రతాబలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాత్ర పెట్టి పేల్చేశారు. ఈ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు మృతి చెందగా.. పలువురికి తీవ్ర గాయాలయ్యాయని అంటున్నారు. ఈ ఇంప్రొవైస్డ్ ఎక్స్ పోజివ్ డివైజెస్ (ఐఈడీ) పేలిన సమయంలో ఆ వాహనంలో 15 మంది ఉండగా.. తీవ్రంగా గాయపడినట్లు చెబుతున్న మిగిలిన ఆరుగురిని బీజాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. వారికి అక్కడ చికిత్స అందిస్తున్నారు. జవాన్లు ప్రయాణిస్తున్న వ్యాన్ కుత్రు అటవీ ప్రాంతంలోని ఓ మార్గం వద్దకు రాగానే.. భారీ మందుపాతరను మావోయిస్టులు పేల్చారు. దీంతో.. ఆ రోడ్డుపై భారీ గుంత ఏర్పడింది. ఇక భద్రతాబలగాలు ప్రయాణిస్తున్న వాహనం తుక్కుతుక్కైపోయింది. ఆపరేషన్ అనంతరం తిరిగి వెళ్తుండగా దారిలో కాపు కాసిన మావోలు ఈఐడీని పేల్చినట్లు చెబుతున్నారు. ఛత్తీస్ గఢ్ లోని నారాయణపూర్ – దంతేవాడ జిల్లా సరిహద్దులోని దక్షిణ అబుజ్ మర్ అటవీ ప్రాంతంలో యాంటీ నక్సల్ ఆపరేషన్ జరిగిందని అబిజీ తెలిపారు. నారాయణ పూర్, జగదల్ పూర్, కొండగావ్, దంతేవాడ జిల్లాలకు చెందిన డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్స్ (డీఆర్జీ) బృందాల సమన్వయంతో స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్.టీ.ఎఫ్.) దీన్ని నిర్వహించింది!





సూర్య
హైదరాబాద్
మంగళవారం
25 మార్చి 2025
సూర్య స్పోర్ట్స్

# ఐపీఎల్‌లో ఢిల్లీ తొలి బోణీ

- సిక్సర్లతో దద్దరిల్లిన విశాఖ స్టేడియం
- ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగిన పోరు
- ఒక వికెట్ తేడాతో విజయం సొంతం



ఐపీఎల్ లో తొలి మ్యాచ్ లోనే ఢిల్లీ బోణి కొట్టింది. లక్నో(%బూా+%)పై మూడు బాల్ మిగిలి ఉండగానే ఒక వికెట్ తేడాతో విజయం సొంతం చేసుకుంది. ఐపీఎల్ 18వ సీజన్లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్ - లక్నో సూపర్ జెయింట్స్ మధ్య మ్యాచ్ విశాఖపట్నం లోని విశాఖ క్రికెట్ స్టేడియం లో జరిగింది. ఐపీఎల్ 2025 లో భాగంగా దిల్లీ క్యాపిటల్స్, లఖ్నవూ సూపర్ జెయింట్స్ జట్లు తలపడ్డాయి. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్కు దిగిన లఖ్నవూ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లకు 209 పరుగులు చేసింది.

210 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ 19.3 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి విజయాన్ని ఖాతాలో వేసుకుంది. అశుతోష్ శర్మ (66లి) అర్ధశతకంతో చెలరేగాడు. నిగమ్ (39), స్టబ్స్ (34) కీలక ఇన్నింగ్స్ ఆడారు. లఖ్నవూ బౌలర్లలో శార్దూల్, సిద్ధార్థ్, దిగ్వేశ్, బిష్ణోయ్ తలో 2 వికెట్లు తీశారు.

అంతకుముందు లఖ్నవూ 8 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. మిచెల్ మార్ష్ (72బీ 36 బంతుల్లో 6ఐ4, 6ఐ6), పూరన్ (75బీ 30 బంతుల్లో 6ఐ4, 7ఐ6) అర్ధశతకాలతో చెలరేగారు. దిల్లీ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 3 వికెట్లు పడగొట్టగా.. కుల్దీప్ యాదవ్ 2, నిగమ్, ముకేశ్ కుమార్ చెరో వికెట్ తీశారు.నికోలస్ పూరన్ (75బీ 30 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్సు), మిచెల్ మార్ష్ (72బీ 36 బంతుల్లో 6 సిక్సు, 6 సిక్సు) దంచికొట్టారు. డేవిడ్ మిల్లర్ (27లిబీ 19 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సు) రాణించాడు. ఐపీఎల్ మెగా వేలంలో భారీ ధర దక్కించుకున్న కెప్టెన్ రిషభ్పంత్ (0బీ 6 బంతుల్లో) నిరాశపర్చాడు.







మిచెల్ స్టార్క్ వేసిన తొలి ఓవర్లో సిక్సో ఖాతా తెరిచిన మిచెల్ మార్ష్.. అదే జోరు కొనసాగిస్తూ 21 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదేశాడు. భారీ షాట్లు బాదుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. మార్ష్ దూకుడుకు ముకేశ్ కుమార్ చెక్ పెట్టాడు. మరోవైపు.. మార్క్రమ్ (15) ఔటైన అనంతరం క్రీజులోకి వచ్చిన పూరన్.. కళ్లు చెదిరే షాట్లతో విరుచుకుపడ్డాడు. సమీర్ రిజ్వీ క్యాచ్ మిస్ చేయడంతో బతికిపోయిన పూరన్ అనంతరం మరింత దూకుడు పెంచాడు.

ఇక, ఐదెన్ మార్క్రమ్ అవుటైన తర్వాత క్రీజులోకి వచ్చిన నికోలస్ పూరన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. వం- ూస సిక్సతో చెలరేగాడు. . కెప్టెన్ రిషభ్ పంత్ పరుగులేమీ చేయకుండా నే వెనుదిరిగాడు. డేవిడ్ మిల్లర్ (27 నాటౌట్) వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. చివరకు మిచెల్ స్టార్క్ బౌలింగ్లో అవుటై వెనుదిరిగాడు ఒక దశలో లఖ్నవూ సులభంగా 250 పరుగులు చేస్తుందనిపిం చింది.

అయితే ఢిల్లీ బౌలర్లు చివర్లో బాగా పుంజుకుని ఢిల్లీని కట్టడి చేశారు. స్టబ్స్ వేసిన 13 ఓవర్లో వరుసగా నాలుగు సిక్సు, ఓ ఫోర్ బాదేశాడు. ఒకదశలో స్కోరు సునాయసంగా 250 దాటేలా కనిపించింది. కానీ, ఎల్ఎస్జీని.. 14వ ఓవర్ నుంచి దిల్లీ బౌలర్లు కట్టడి చేశారు. వరుసగా వికెట్లు తీస్తూ ప్రత్యర్థి జట్టును నిలువరించారు. దిల్లీ బౌలర్లలో స్టార్క్ మూడు, కుల్దీప్ యాదవ్ రెండు, విప్రజ్, ముకేశ్ కుమార్ తలో వికెట్ తీశారు.

ఢిల్లీ బౌలర్లలో మిచెల్ స్టార్క్, విప్రజ్ నిగమ్, ముకేష్ కుమార్ భారీగా పరుగులు సమర్పించుకున్నారు. అయితే చివర్లో ఢిల్లీ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి లఖ్నవూను క ట్ట డి చేశారు. మిచెల్ స్టార్క్ మూడు వికెట్లు తీశాడు. కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీశాడు. విప్రజ్ నిగమ్, ముకేష్ కుమార్ ఒక్కో వికెట్ తీశారు. చివరకు లఖ్నవూ 8 వికెట్లు కోల్పోయి 209 పరుగులు చేసింది.



# మలప్పురం మణికట్టు మాంత్రికుడు విఘ్నేశ్

ఐపీఎల్.. యువ క్రికెటర్లకు అద్భుతమైన వేదిక అని మరోసారి రుజువైంది. టీమ్ఇండియాకు ఆడుతోన్న చాలామంది కుర్రాళ్లు ఈ లీగ్లోనే మెరిసి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించారు. ఈ జాబితాలోకి మరో యువ స్పిన్నర్ విఘ్నేశ్ పుతుర్ (%ఎఱస్త్రఅవంష్ట్ర ూబ్ష్ట్రబతీ%) చేరాడు. తొలిసారి ఐపీఎల్లో అడుగుపెట్టిన ఈ కుర్రాడు నాణ్యమైన ప్రదర్శనతో దిగ్గజం ఎంఎస్ ధోనీ నుంచి మెప్పు పొందడం విశేషం. ముంబయి తరఫున బరిలోకి దిగిన విఘ్నేశ్ నాలుగు ఓవర్ల కోటాలో 32 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. స్పిన్ బౌలింగ్ను దంచేసే దీపక్ హుడా, శివమ్ దూబెను ఔట్ చేశాడు. దూకుడుగా ఆడిన రుతురాజ్ను కూడా పెవిలియన్కు పంపాడు. రోహిత్కు బదులు ఇంపాక్టా వచ్చి సత్తా చాటాడు. మరి ఇలాంటి ప్రదర్శన చేసిన విఘ్నేశ్ చిన్నప్పటినుంచి ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఈ స్థాయికి చేరాడంటే అద్భుతమనే చెప్పాలి.

## తండ్రి ఆటో డ్రైవర్..

24 ఏళ్ల విఘ్నేశ్ కేరళ తరఫున సీనియర్ క్రికెట్ ఆడుతున్నాడు. అతడి తండ్రి సునీల్ కుమార్ ఓ ఆటో డ్రైవర్. విఘ్నేశ్ తల్లి బిందు.. గృహిణి. ఆర్థికంగా కష్టాలు ఉన్నా సరే అతడి ఇష్టాలను మాత్రం కాదనకుండా పెంచారు. క్రికెట్ ప్రయాణం కొనసాగించడంలో వీరి పాత్రే కీలకం. మలప్పురంలో పుట్టిన విఘ్నేశ్ క్రికెట్ పాఠాలను నేర్చుకొనేందుకు త్రిస్సూర్కు మారిపోయాడు. కళాశాల స్థాయిలో అతడు మీడియం పేసర్గా మొదలుపెట్టిన అతడు తర్వాత స్పిన్నర్గా మారాడు. మాస్టర్ ఆఫ్ లిటరేచర్ చేసిన సెయింట్ థామస్ కాలేజీ తరఫున అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించాడు. దీంతో కేరళ క్రికెట్ లీగ్ తొలి సీజన్లో అలెప్పీ రిపిల్స్ జట్టుకు ఆడే అవకాశం దక్కింది. ఆ తర్వాత తమిళనాడు ప్రీమియర్లీగ్లోనూ అడుగు పెట్టాడు. కేరళ తరఫున అండర్-23 క్రికెట్ ఆడాడు.

## మరో కుల్దీప్ అవుతాడా?

కేసీఎల్ సమయంలో ముంబయి ఇండియన్స్ అతడిలోని ప్రతిభను గుర్తించింది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ.30 లక్షలకు సొంతం చేసుకుంది. ఈ సీజన్ ప్రారంభానికి ముందు అతడిని %బూా%20 లీగ్కు పంపించింది. అక్కడ ముంబయి కెప్టాన్ జట్టు నెట్బౌలర్గా సేవలందించాడు. రషీదా న్ వంటి టాప్ స్పిన్నర్తో ట్రైనింగ్ అయ్యే అవకాశం విఘ్నేశ్కు దక్కింది. అతడిని చూస్తుంటే మరో కుల్దీప్ యాదవ్లా అవుతాడని ప్రముఖ కామెంటేటర్ హర్షాభోగ్లే వ్యాఖ్యానించాడు. చెన్నైతో మ్యాచ్లోనూ 70 కి.మీ. వేగంతో ఈ లెఫ్టార్మ్ స్పిన్నర్ సంధించే ఫ్లైటెడ్ డెలివరీలను ఆడటంలో బ్యాటర్లకు ఇబ్బంది తప్పలేదు. కుల్దీప్లా స్లో టర్న్ బంతులను వేయడంలో విఘ్నేశ్ కూడా నేర్పరే అనేది క్రికెట్ విశ్లేషకుల మాట. మణికట్టుతో అద్భుతాలు కుల్దీప్ను రిప్లేస్ చేయదగ్గ నైపుణ్యం విఘ్నేశ్లో ఉంది.

## ధోనీ నుంచి ప్రశంసలు..

ఒక దశలో ముంబయితో మ్యాచ్ను సులువుగా సీఎస్కే సొంతం చేసుకుంటుందని అంతా భావించారు. లక్ష్యం కూడా 160 లోపే కావడమే దీనికి కారణం. రచిన్ (65లి), రుతురాజ్ (53) హాఫ్ సెంచరీలు చేశారు. అంతా సాఫీగా సాగిపోతున్నవేళ.. విఘ్నేశ్ బౌలింగ్తో ముంబయి చివరివరకూ పోరాడేలా చేశాడు. దీంతో యువ క్రికెటర్ ప్రదర్శనను చూసిన ధోనీ మ్యాచ్ చివర్లో ప్రత్యేకంగా అభినందించాడు. అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టాలనుకొనే కుర్రాడికి ఇంతకుమించిన గొప్ప జ్ఞాపకం ఇంకేం ఉంటుంది. ఇలాగే కొనసాగితే తప్పకుండా జాతీయ జట్టులోకి వచ్చే అవకాశం లేకపోలేదు.



# 'ఆదిత్య 369' రీ రిలీజ్



నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన క్లాసిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369' మళ్లీ వెండితెరపై సందడి చేయడానికి సిద్ధంగా ఉంది. 1991లో విడుదలై సంచలన విజయాన్ని సాధించిన ఈ సినిమాను 4K డిజిటలైజేషన్, 5.1 సౌండ్‌తో మరింత అధునాతనంగా మళ్ళీ ప్రేక్షకులకు అందిస్తున్నారు. శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ – "నందమూరి బాలకృష్ణ శ్రీకృష్ణదేవరాయలుగా, కృష్ణ కుమార్‌గా రెండు విభిన్న పాత్రల్లో అద్భుతంగా నటించారు. దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు ఈ సినిమాను తెలుగు చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా తీర్చిదిద్దారు. ఇప్పటి టెక్నికల్ హంగులతో మరింత గొప్ప అనుభూతిని అందించేలా రీ రిలీజ్‌కి సిద్ధమైంది. చక్కని థియేటర్లు లభించడంతో, ముందుగా అనుకున్న ఏప్రిల్ 11న కాకుండా ఏప్రిల్ 4వ తేదీనే రీ రిలీజ్ చేయాలని నిర్ణయించాం" అన్నారు.

# 'మ్యాడ్'ని మించిన కామెడీ

బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్‌గా రూపొందుతోన్న 'మ్యాడ్ స్క్వేర్' కోసం సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. మార్చి 28న విడుదల కానున్న 'మ్యాడ్ స్క్వేర్'పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా తాజాగా మీడియాతో ముచ్చటించిన మ్యాడ్ గ్యాంగ్ నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

మీ ముగ్గురి కాంబినేషన్ బాగుంది. ఇతర సినిమాల్లో కూడా కలిసి నటిస్తారా?

రామ్ నితిన్: మ్యాడ్ అనేది మాకు ఎంతో స్పెషల్ మూవీ. మ్యాడ్ వరకే ఆ ప్రత్యేకత ఉంటే బాగుంటుంది అనిపిస్తుంది.



సంగీత్ శోభన్: ఇప్పటిదాకా అయితే దాని గురించి ఆలోచించలేదు.

ఈ చిత్రానికి మెయిన్ హీరో ఎవరంటే ఏం చెప్తారు?

వినోదమే ఈ సినిమాకి మెయిన్ హీరో. ఆ వినోదమే మ్యాడ్ స్క్వేర్‌ని నడిపిస్తుంది.

మ్యాడ్ స్క్వేర్ తో ఎంత మ్యాడ్ క్రియేట్ చేయబోతున్నారు?

రామ్ నితిన్: మ్యాడ్ తో పోలిస్తే మ్యాడ్ స్క్వేర్ లో కామెడీ ఎక్కువ ఉంటుంది. ఈసారి అశోక్(నార్నె నితిన్), మనోజ్(రామ్ నితిన్) పాత్రలు కూడా ఎక్కువ వినోదాన్ని పంచుతాయి. ప్రేక్షకులు ఈ కామెడీని బాగా రిసీవ్ చేసుకుంటారని నమ్ముతున్నాము.

మ్యాడ్ స్క్వేర్ కోసం ఎలాంటి కసరత్తులు చేశారు?

రామ్ నితిన్: మ్యాడ్ నా మొదటి సినిమా. ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారు అనే భయం కాస్త ఉండేది. మ్యాడ్ స్క్వేర్‌కి ఎలాంటి భయం లేదు. చాలా కాన్ఫిడెంట్ గా చేశాము. దాంతో పర్ఫామెన్స్ ఇంకా బెటర్ గా వచ్చింది.

నార్నె నితిన్: మ్యాడ్ లో ప్రతి పాత్రకు ఒక ట్రాక్ ఉంటుంది. నా పాత్ర మొదట కాస్త సీరియస్ గా ఉంటుంది. చివరికి వచ్చేసరికి మిగతా పాత్రల్లాగా కామెడీ చేస్తుంటాను. ఇప్పుడు మ్యాడ్ స్క్వేర్ లో పూర్తి కామెడీ పాత్రలో కనిపిస్తాను. అందుకు తగ్గట్టు నన్ను నేను మలుచుకున్నాను.

సంగీత్ శోభన్: మ్యాడ్ విజయం ఇచ్చిన కాన్ఫిడెన్స్ తో మ్యాడ్ స్క్వేర్ ను ఆడుతూపాడుతూ చేశాము. ఇంకా ఎక్కువ నవ్వించాలనే ఆలోచన తప్ప, ప్రత్యేక కసరత్తులు చేయలేదు.

సీక్వెల్ చేద్దామని చెప్పినప్పుడు ఎలా ఫీల్ అయ్యారు?

రామ్ నితిన్: చాలా హ్యాపీగా ఫీల్ అయ్యాము. మ్యాడ్ షూటింగ్ పూర్తవుతున్న సమయంలో మంచి టీంని మిస్ అవుతున్నాను అనే బాధ ఉండేది. కానీ, సినిమా విడుదలై పెద్ద హిట్ అవ్వడం, వెంటనే సీక్వెల్ అనడంతో.. చాలా ఆనందించాము.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం నిర్మించిన "అభినవ్ "

"ఆదిత్య", "విక్కీస్ డ్రీమ్", "డాక్టర్ గౌతమ్" వంటి సందేశాత్మక బాలల చిత్రాలతో పసి మనసుల్లో మంచి నాటే ప్రయత్నం చేసి ఎంతోమంది పిల్లల, తల్లిదండ్రుల ప్రశంసలతో పాటు జాతీయ అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు దర్శక నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్. ఆయన శ్రీలక్ష్మి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ సమర్పణలో సంతోష్ ఫిలిమ్స్ బ్యానర్ పై రూపొందిస్తున్న మరో బాలల చిత్రం 'అభినవ్'. ఈ చిత్రంలో సమ్మెట గాంధీ, సత్య ఎర్ర, మాస్టర్ గగన్, గీతా గోవింద్, అభినవ్, చరణ్, బేబీ అక్షర కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాను చిల్డ్రన్స్ డే సందర్భంగా నవంబర్ 14న రిలీజ్ చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దర్శక, నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ %-% మన సమాజానికి జాడ్యంలా పట్టుకున్న డ్రగ్స్ భూతం విద్యార్థులనూ వదలడం లేదు. డ్రగ్ మాఫియా విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని మన దేశాన్ని నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తోంది. ఇందులో అంతర్జాతీయ కుట్ర కోణం కూడా ఉండొచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి మాఫియా బాగా పెరిగింది. స్వాతంత్ర్య సమరయోధుడైన తన తాతయ్య నారాయణరావు స్ఫూర్తితో అభినవ్ అనే సాహస బాలుడు ఈ గంజాయి మాఫియా ఆట ఎలా కట్టించాడు అనేది ఈ చిత్రంలో చూడబోతున్నారు. తన స్నేహితులతో కలిసి అభినవ్ చేసిన సాహసాలు ఆకట్టుకుంటాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు డ్రగ్స్ రహిత సమాజం కోసం సినిమా వాళ్లు చిన్న వీడియో చేయాలని కోరారు. నేను డ్రగ్స్ రహిత సమాజం కోసం నా వంతుగా ఈ సినిమాను నిర్మించి దర్శకత్వం వహించాను. డ్రగ్ మాఫియా మన గ్రామీణ ప్రాంతాల్లోనూ బాగా విస్తరించింది. ఎన్ సీసీ, స్పోర్ట్స్, యోగ, ధ్యానం నేర్చుకోవడం ద్వారానే పిల్లలు ఇలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండగలరు. మన దేశం ఆర్థికంగా వెనకబాటుకు పిల్లల్లో అక్షరాస్యత లేకపోవడం కూడా కారణం. పిల్లలను బాగా చదివించడం ద్వారా మన దేశాన్ని అగ్రగామిగా నిలపవచ్చు. ఇలాంటి అంశాలన్నీ అభినవ్ చిత్రంలో చూపిస్తున్నాం అన్నారు.



# ఫుల్ ఫన్ ఎంటర్‌టైనర్ 'రాబిన్‌హుడ్'



హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్‌టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హైబడ్జెట్‌తో నిర్మించారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిధి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవు తోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకీ కుడుముల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**రాబిన్‌హుడ్ జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?**

భీష్మ సినిమా తర్వాత చిరంజీవి కోసం ఒక కథ అనుకున్నాను. ఆయనకి ఫస్ట్ ఐడియా చెప్తే చాలా ఎక్సైట్ అయ్యారు. నేను చిరంజీవికి ఫ్యాన్ బాయ్ ని. చాలా అద్భుతంగా ఉండాలని స్టోరీ, స్క్రీన్ ప్లే డెవలప్మెంట్ కి చాలా సమయం తీసుకుని చేశాను, అయితే ఎక్కడో ఓ దగ్గర చిరంజీవి గారిని సాటిస్ఫై చేయలేకపోయాను. మేము అనుకున్నలాగా అది అవ్వలేదు. మరో కథతో వస్తానని చెప్పాను. తర్వాత నితిన్ అన్నని కలిశాను. నేను హీరోని బట్టి కథ రాస్తాను. రాబిన్‌హుడ్ ఐడియా ముందే వుంది. నితిన్ అన్నతో ఫిక్స్ అయ్యాక ఆయనకి తగ్గట్టుగా కథని మలిచాను.

**భీష్మ తర్వాత నితిన్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

భీష్మ సినిమాతో మా మధ్య కంఫర్టబుల్ జర్నీ వచ్చింది. నేను అంతకు ముందే అ ఆ సినిమాకి అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేశాను. అప్పటినుంచి నితిన్ అన్నతో మంచి పరిచయం ఉంది. రాబిన్‌హుడ్ జర్నీ కూడా వండర్‌ఫుల్ గా జరిగింది.

**ఇందులో హీరో క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో హీరో మాన్యుపులేటర్. ఫిజికల్ స్ట్రెంత్ కంటే మెంటల్ స్ట్రెంత్ స్ట్రాంగ్ అని నమ్మే పర్సన్. సినిమాల్లో ఫస్ట్ 20 మినిట్స్ క్యారెక్టర్ ఇంట్రడక్షన్ చేయడానికి రకరకాల గెటప్స్ అలరిస్తాయి. 20 నిమిషాల తర్వాత కథ మారిపోతుంది. చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఈ సినిమానితిన్ గారి కెరీర్‌లో, నా కెరీర్‌లో బెస్ట్ మూవీ అవుతుందని నమ్మకం ఉంది. సినిమా అంతా రెగ్యులర్ ఇంట్రవెల్స్‌లో ఫన్ ఉంటుంది. ఫ్యామిలీ అంతా కలిసి చూడదగ్గ ఎంటర్టైనర్ ఇది.

డేవిడ్ వార్నర్ పాత్ర గురించి ?

ఇందులో ఒక క్యామియో రోల్ ఇంటర్నేషనల్ స్టార్ చేస్తే బాగుంటుందని అనుకున్నాను. నిర్మాతలు ఎవరని అడిగినప్పుడు డేవిడ్ వార్నర్ అని చెప్పాను. నాకు క్రికెట్ చాలా ఇష్టం. అలాగే డేవిడ్ వార్నర్ ఆట కూడా ఇష్టం. అయితే ఇది సాధ్యమవుతుందని అనుకోలేదు. నిర్మాత రవి గారు చాలా సీరియస్ గా ట్రై చేసి మీటింగ్ అరేంజ్ చేశారు. నేను చాలా సర్‌ప్రైజ్ అయ్యాను. వార్నర్ ని ఢిల్లీలో కలిసి ప్రజెంటేషన్ ఇచ్చాను. ఆయన కూడా చాలా ఎక్సైట్ అయ్యారు.

# 'పరదా' నుంచి అందాల సిరి సాంగ్

తన తొలి సినిమా 'సినిమా బండి' ప్రశంసలు అందుకున్న దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల ఇప్పుడు తన రెండవ చిత్రం 'పరదా'తో వస్తున్నారు. మోస్ట్ ట్యాలెంటెడ్ అనుపమ పరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్, సంగీత వంటి అద్భుతమైన తారాగణం ఈ చిత్రంలో నటిస్తున్నారు. ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ తో పాపులరైన రాజ్, డికె ఈ చిత్రానికి మద్దతు ఇస్తున్నారు. శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఆనంద మీడియా బ్యానర్‌పై ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదల ఫస్ట్ లుక్ పోస్టర్, కాన్సెప్ట్ వీడియో, సినిమా టీజర్ కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ మా అందాల సిరి సాంగ్ ని రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేశారు.



# 'ఓ భామ అయ్యో రామ' టీజర్

సినిమా సినిమాకు డిఫరెంట్ కథలను ఎంచుకుంటూ దూసుకెళ్తున్న కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'. మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. వేసవిలో ఎంటర్‌టైన్ చేయనున్న ఈ చిత్రం టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ సందర్భంగా నిర్మాత హరీష్ మాట్లాడుతూ " ఈ సినిమా చేసిన నా టెక్నిషియన్స్, ఆర్టిస్టులు ఎంతో సపోర్ట్ చేసి మంచి ప్రొడక్ట్‌ను తీసుకొచ్చారు. బెస్ట్ క్వాలిటీ సినిమా ఇవ్వబోతున్నాం. పూర్తి ఎంటర్‌టైనింగ్‌గా రాబోతున్న ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ మీ హృదయాలను దోచుకుంటుంది. తప్పకుండా నిర్మాతగా ఓ మంచి సినిమాను ఇవ్వబోతున్నాం అనే నమ్మకం ఉంది అన్నారు.



# హిట్: ది 3rd కేస్ రొమాంటిక్ బల్లాడ్



ఒకప్పుడు ఉగాది అంటే కొత్త సినిమాల ప్రారంభోత్సవాలతో ఇండస్ట్రీ కళకళలాడేది. ఒక్క రోజులోనే 30-40 సినిమాలైనా లాంచ్ అయ్యేవి. స్టార్ హీరోల చిత్రాలతో పాటు అన్ని రకాల చిత్రాలు లాంచింగ్ లు అయ్యేవి. ముఖ్యంగా చిన్న సినిమాలు ఎక్కువగా ఓపెనింగ్ లు జరిగేవి. అయితే ఇప్పుడా పరిస్థితి లేదు. చిన్న సినిమాలు పెద్దగా నిర్మాణం జరగలేదు. నిర్మాణ వ్యయం పెరిగిపోవడంతో సినిమా నిర్మించడానికి కొత్త నిర్మాతలు ఎవరూ ముందుకు రావడం లేదు. ఉన్న పాతవాళ్లే అలాగే కొనసాగుతున్నారు. కరోనా తర్వాత పరిస్థితి మరింత జఠిలంగానూ మారింది. ఇప్పుడిప్పుడే ఆ పరిస్థితుల నుంచి బయట పడు తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఉగాదికి సినిమా ఓపెనింగ్ లు కనీస స్థాయిలోనైనా ఉంటాయని ఇండస్ట్రీ భావిస్తుంది. అలాగే ఇదే రోజు చాలా సినిమాలకు సంబంధించి నిర్మాణ సంస్థలకు అధికారికంగా అప్ డేట్ ను అందిస్తుంటాయి. మంచి గడియలు చూసుకుని విషయాన్ని మీడియాకి లీక్ చేస్తుంటారు. ఈ నేపథ్యంలో కొన్ని క్రేజీ కాంబినేషన్స్ కు సంబంధించి విషయాలు తెలిసే అవకాశం ఉంది. ప్రభాస్ హీరోగా రాజాసాబ్, ఫౌజీ తెరకకెక్కుతున్నాయి. రెండు ఆన్ సెట్స్‌లో ఉన్నాయి. అలాగే స్పిరిట్‌కి సంబంధించి సందీప్ రెడ్డి వంగా రెడీగా ఉన్నాడు. కాబట్టి ఈ మూడు సినిమాలపై ఆయా నిర్మాణ సంస్థల నుంచి ఏదైనా క్రేజీ అప్ డేట్ రావొచ్చు. అలాగే పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తోన్న హరిహర వీరమల్లు, ఓజీ సినిమాల రిలీజ్ విషయంలోనూ క్లారిటీ రావొచ్చు. వీరమల్లు ఇప్పటికే మే 9న రిలీజ్‌గా ప్రకటించారు.ఓజీ కూడా రిలీజ్ తేదీ రివీల్ చేసే అవకాశం ఉంది. అలాగే అక్కినేని ఫ్యామిలీకి సంబంధించిన సినిమాలపై కూడా అప్ డేట్ ఇచ్చే ఛాన్స్ ఉంది. నాగచైతన్య హీరోగా కార్తీక్ దండు ఓ సినిమా చేస్తున్నాడు. అలాగే అఖిల్ లెనిన్ ప్రాజెక్ట్ ....నాగార్జున నటించబోయే సినిమా విషయాలు వెల్లడించే ఛాన్స్ ఉంది. అలాగే చిరంజీవి నటిస్తోన్న విశ్వంభర రిలీజ్ ఎప్పుడు? అన్నది క్లారిటీ లేదు. దీనిపైనా క్లారిటీ వస్తుందని మెగా అభిమానులు కాన్ఫిడెంట్‌గా ఉన్నారు.



# వరుణ్‌తేజ్, మేర్లపాకగాంధీ షూటింగ్ స్టార్ట్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ఇండో-కొరియన్ హారర్-కామెడీ చవరుణ్‌తేజ్15తో సర్ ప్రైజ్ చేయబోతున్నారు. వరుణ్ తేజ్ పుట్టినరోజున అనౌన్స్ చేసిన ఈ చిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఎక్సయిటింగ్ పోస్టర్ చాలా క్యురియాసిటీని పెంచింది, థ్రిల్లింగ్, హిలేరియస్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుందని హామీ ఇచ్చింది. యు.వి. క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్మెంట్ నిర్మాణంలో ఎస్. థమన్ సంగీతం అందిం చనున్న ఈ చిత్రం వరుణ్ తేజ్ కెరీర్‌లో ఒక ల్యాండ్‌మార్క్ ప్రాజెక్ట్‌గా కాబోతోంది. ఈ చిత్రం హైదరాబాద్‌లో జరిగిన పూజా కార్యక్రమంతో ఘనంగా ప్రారంభమైయింది. ఈ వేడుక అఫీషియల్‌గా ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌కు నాంది పలికింది. పూజా కార్యక్రమంలో ప్రాజెక్ట్‌లోని టీం సభ్యులు పాల్గొన్నారు. ఈ యూనిక్ సినిమాటిక్ అడ్వంచర్ ని ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారు.

# రాబిన్‌హుడ్‌లో నటించడం గౌరవంగా భావిస్తున్నాను - డేవిడ్ వార్నర్

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్ తో నిర్మించింది. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు



సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్, ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ చీఫ్ గెస్ట్ గా హాజరైన ఈ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. డేవిడ్ వార్నర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. గత 15 ఏళ్లుగా మీరందరూ చూపిస్తున్న ప్రేమకి, సపోర్ట్ కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మైత్రీ మూవీ మేకర్స్ కి, హీరో నితిన్ గారికి, డైరెక్టర్ వెంకీ, శ్రీలీల కి థాంక్యూ. రాబిన్‌హుడ్ తో తెలుగు ఇండస్ట్రీలో లోకి రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాల్లో నటించడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. తప్పకుండా ఈ సినిమా పెద్ద విజయం సాధిస్తుందని కోరుకుంటున్నాను. నన్ను మీ ఫ్యామిలీ లాగా యాక్సెప్ట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఈ క్రెడిట్ నటీనటులకు, టెక్నికల్ టీంకి, దర్శకుడు వెంకీకి, నిర్మాతలకు దక్కుతుంది. తప్పకుండా ఈ సినిమా మ్యాసివ్ సక్సెస్ కాబోతుంది. మీరందరూ కూడా సినిమాని కచ్చితంగా ప్రేమిస్తారు. అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్. అందరికీ థాంక్యూ సో మచ్'అన్నారు.

# 'కన్నప్ప' ప్రయాణంతో శివ భక్తుడిగా మారిపోయాను



డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' ప్రమోషన్స్ జోరందుకున్నాయి. అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై డా. మంచు మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఈ మూవీని ఏప్రిల్ 25న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా రెడ్ లారీ ఫిల్మ్ ఫెస్టివల్‌లో కన్నప్ప టీం పాల్గొంది. ఈ కార్యక్రమంలో విష్ణు మంచు మాట్లాడుతూ.. 'నేను మామూలుగా ఆంజనేయ స్వామి భక్తుడ్ని. కానీ కన్నప్పతో ప్రయాణం ప్రారంభం అవ్వడంతో శివ భక్తుడిగా మారిపోయాను. కన్నప్ప సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. ప్రభాస్ పాత్రను ఎంత ఊహించుకున్నా.. అంతకు మించి అనేలా ఉంటుంది. కన్నప్ప ప్రయాణంలో నేను ఎంతో నేర్చుకున్నాను. ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా కన్నప్ప భారీ ఎత్తున రిలీజ్ కాబోతోంది' అని అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044